సమావేశము - VII
వాల్యూము - I
నెం. 3

వెల : రూ. 23-00
15 మార్చి, 2017
బుధవారం,
(శక సం. 1938,
ఫాల్గుణం - 24)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ | ... | 18 |
| III. | గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరం. | ... | 31 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – మూడవ రోజు)

## బుధవారం, మార్చి 15, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్ః సభకు నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం. క్వశ్చన్‌నెం. 1998...

**వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు**

ప్రశ్న నెం.1998(1)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్, బలసాని లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీలు:– అటవీ మరియు బి.సి. సంక్షేమ శాఖల మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) 2017–18 విద్యా సంవత్సరం నుండి వెనుకబడిన తరగతుల విద్యార్థుల కొరకు రాష్ట్రంలో నూతన ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, ఆ వివరాలు ఏమి?

అటవీ మరియు బి.సి. సంక్షేమ శాఖల మంత్రి ( శ్రీ జోగు రామన్న):– అ) అవునండీ

ఆ) రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల కోసం 2017–18 విద్యా సంవత్సరం నుండి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 కొత్త నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు, ప్రభుత్వం 10.10.2016 తేదీ గల, వెనుకబడిన తరగతుల సంక్షేమ(బి) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం.24 ద్వారా పరిపాలక ఆమోదాన్నిచ్చింది. 15.2.2017 తేదీ గల వెనుకబడిన తరగతుల సంక్షేమ(బి) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.4 తోబాటు, 7.2.17 తేదీ గల, వెనుకబడిన తరగతుల సంక్షేమ(బి)శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.3 ద్వారా సదరు వెనుకబడిన తరగతుల నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రాంతాలను గుర్తించడమయింది. 2017–18 విద్యా సంవత్సరానికి V, VI, VII తరగతులలో ప్రవేశానికి ప్రక్రియను ప్రారంభించడమయింది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా, తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలుంటే 119 నియోజకవర్గాలకు కూడా వెనుకబడిన తరగతుల విద్యార్థుల కొరకు ఆశ్రమ పాఠశాలలను మంజూరు చేయడం చాలా సంతోషదాయకమైన విషయం. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ బి.సి. సంక్షేమ శాఖామాత్యులు జోగు రామన్న గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా బిసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను కూడా మంజూరు చేశారు. వాటికి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం కోసం స్థలాలు ఏమైనా గుర్తించారా? ఈ కళాశాలలను ఎప్పుడు ప్రారంభిస్తారు? ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకపోతే వీటిని అద్దె భవనాలలో ఏర్పాటు చేస్తారా? దయచేసి ఈ వివరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులు గురుకుల పాఠశాలలలో ఉండి చదువుకోవడానికి అవసరమైన 119 గురుకుల ఆశ్రమ పాఠశాలలను మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, అదే విధంగా మంత్రివర్యులు జోగు రామన్న గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వీటిని 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఎంత మంది సిబ్బందిని ఈ గురుకుల పాఠశాలలో నియమిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో బి.సి.లు సుమారుగా 54శాతం ఉన్నారు. 54శాతం బిసి జనాభా ఉన్న

తెలంగాణాలో గతంలో కేవలం 23 మాత్రమే గురుకుల ఆశ్రమ పాఠశాలలుండేవి. ఇప్పుడు 119 ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నదేమిటంటే – మండలానికి ఒకటి చొప్పున ఈ బి.సి. గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తే, 112 కులాలున్న బిసిలతోబాటు సంచార జాతుల వారికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి రాబోవు రోజుల్లో మండలానికి ఒకటి చొప్పున ఈ బి.సి.గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? 54శాతం ఉన్న బిసి జనాభాలో కటిక దారిద్ర్యం అనుభవిస్తున్న కులాల వాళ్లు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 64శాతం అక్షరాస్యతను 70 నుండి 80 శాతం వరకు పెంచాలంటే ఈ గురుకుల పాఠశాలలు చాలా ముఖ్యం. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలందరికీ కలిపి మొత్తం ఈ విద్యా సంవత్సరంలో 501 గురుకుల పాఠశాలలను ప్రారంభించి ముందుకు పోతున్న సందర్భంలో, బీసిలకు సంబంధించి మండలానికి ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి వాటిని విస్తరింపజేస్తారా? దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు – ఖమ్మం) : అధ్యక్షా, ప్రభుత్వం ఏదైతే ఎన్నికల ముందు కెజి టు పిజి ఉచిత విద్యను అందజేస్తామని హామీ ఇచ్చిందో దానికి అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నారు. ఈరోజు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాల పిల్లలు సామాజికంగా, ఆర్థికంగా పైకి రావాలంటే విద్య ప్రధానమైంది కాబట్టి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే కాకుండా బిసి విద్యార్థులకు కూడా తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించడానికి చర్యలు తీసుకొన్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, అలాగే సంబంధిత మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ విద్యా సంవత్సరం నుంచే వాటిని ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం–మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా బిసి విద్యార్థులకు 119 ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రిగారు సెలవిచ్చారు. మేము కోరుతున్నదేమంటే – ఈ 119 పాఠశాలల్లో ఎన్ని బాలికలకు కేటాయించారు, ఎన్ని బాలురకు కేటాయించారు, లేకపోతే మొత్తం పాఠశాలల్లో కోఎడ్యుకేషన్ నిర్వహిస్తారా? సముచితమైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రెండు – గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కాగానే డిగ్రీ కళాశాలలకు వెళ్లాలనే డిమాండ్ గతంలో ఉండేది. బిసిలకు చెందిన బాలికలు ఇంటర్మీడియట్ అయిన తర్వాత ప్రొఫెషనల్ కోర్సులకు పోకుండా పెళ్లిళ్లు చేసుకుంటున్నారనే మాట ఉండేది. మేము ఇంటికి పోతే పెళ్లి చేస్తారనే భయం, ఆందోళన ఆ బాలికలలో ఉండేది. కాబట్టి వారికి నేడు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం) : థ్యాంక్యూ అధ్యక్షా! 2017–18 విద్యా సంవత్సరంలో బిసి విద్యార్థులకు సంబంధించి 119 ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించి, ఐదు, ఆరు, ఏడు తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మేము కూడా హర్షాన్ని ప్రకటిస్తున్నాం. మంచిదే, కానీ దీంట్లో ఏమీ క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ పాఠశాలల్లో బోధించడానికి రిటైర్డ్ టీచర్స్‌ను నియమిస్తారా? లేక అవుట్‌సోర్సింగ్‌లో తీసుకుంటారా లేక పర్మనెంట్ టీచర్స్‌ని రిక్రూట్ చేస్తారా? గతంలో ఈ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసి ఒకవారంలోపల దాన్ని విత్‌డ్రా చేసుకున్నారు. జూన్ నుండి మొదలయ్యే విద్యా సంవత్సరంలో ప్రవేశాల కొరకు మార్చి 31 లోపల ఆన్‌లైనులో దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు. ఒకవైపు అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు కోరుతున్నారు బాగానే ఉంది కానీ ఆ స్కూల్స్ అన్ని వసతులతో సిద్ధంగా ఉన్నాయా? గవర్నమెంటు బిల్డింగులా లేక ప్రైవేటు బిల్డింగులా, 119 స్కూల్స్‌కి క్వాలిటీ బిల్డింగులు దొరకాలి. ప్రధానంగా బోధనా సిబ్బందిని ఏవిధంగా తీసుకొస్తారు? అంతమంది ఎక్కడ అవైలబుల్‌గా ఉన్నారు? 71మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి క్వాలిటీ టీచర్స్ లేరు, కొంతమంది రిటైర్ అయిన వాళ్లను తీసుకున్నారు. మరి కొంతమందిని అవుట్‌సోర్సింగులో తీసుకున్నారు. ఇంతకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. ఎప్పటిలోగా ఈ నోటిఫికేషన్‌ని మళ్లీ ఇవ్వబోతున్నారు? తక్షణమే టియస్‌పిఎస్‌సి ద్వారా రిక్రూట్ చేస్తామంటున్నారు, ఎప్పటి వరకు నోటిఫికేషన్ జారీ చేస్తారు, ఎప్పటిలోగా రిక్రూట్ చేస్తారో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు బోడకుంటి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ – రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల గురించి అడిగారు. ఆల్‌రెడీ గతంలో ఉన్న 23 హైస్కూల్స్‌లో 16 స్కూల్స్‌ని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అప్‌గ్రేడ్ చేసిన 16 స్కూళ్ళలో పోయిన సంవత్సరం 10 ప్రారంభించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన ఆరింటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసి ప్రారంభించడం జరుగుతుంది. వీటికి సంబంధించిన స్థల సేకరణకు

చర్యలు తీసుకున్నారా అని అడిగారు. పది నుంచి పదిహేను ఎకరాల వరకు స్థలం ఎక్కడ ఉన్నా ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్లకి చెప్పడం జరిగింది. ఎక్కడైనా ప్రభుత్వ భవనాలుంటే వాటిని వాడుకోమని చెప్పాం. ప్రభుత్వ భవనాలు లేకపోతే ప్రైవేటు భవనాలు తీసుకోవాలని కలెక్టర్లకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ రిపోర్టులు కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి.

గౌరవ సభ్యులు గంగాధర్ గౌడ్ గారు మాట్లాడుతూ – 119 నియోజకవర్గాలతోబాటు మండలానికి ఒక బిసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. ఆవిషయానికి సంబంధించి ప్రభుత్వానికి ఎటువంటి ఆలోచన లేదు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 119 బిసి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు బలసాని లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ – ఈ విద్యా సంవత్సరం నుంచే వాటిని ప్రారంభించాలని కోరారు. వారు కోరినట్లుగా ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నాం. ఈ పాఠశాలల్లో బాల, బాలికలకు ఎన్నెన్ని కేటాయించారని సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డిగారు అడిగారు. 119 పాఠశాలల్లో బాలికలకు 63, బాలురకు 56 కేటాయించాం. అలాగే 19 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశాం. బిసి లకు సంబంధించి రాష్ట్రంలో దగ్గర దగ్గర 142 స్కూల్స్ పని చేస్తున్నాయి.

అడ్మిషన్స్ ప్రారంభించారు కానీ ఏవిధంగా టీచర్స్ రిక్రూట్‌మెంట్ చేస్తారని యల్‌ఓపి గారు అడిగారు. ఆల్‌రెడీ 1553 పోస్టులకు సంబంధించి జీ.ఓ.యంయస్.నెం. 212 ద్వారా 5.12.16 నాడే టియస్‌పియస్సీకి భర్తీ చేయడానికి తగిన ప్రతిపాదనలు పంపడం జరిగింది. దీంతోబాటు జీ.ఓ.యంయస్ నెం.127, తేదీ 27.9.2016 ద్వారా 240 రెగ్యులర్ పోస్టులను, 192 అవుట్‌సోర్సింగ్ పోస్టులను స్థిరీకరించాలని చెప్పడం జరిగింది. జూనియర్ కళాశాలలకు సంబంధించి 113 రెగ్యులర్ పోస్టులను టియస్‌పియస్సీ ద్వారా భర్తీ చేయడానికి జీ.ఓ.యంయస్. నెం.90, తేదీ 20.10.2016 ద్వారా ప్రతిపాదనలు పంపడం జరిగింది. ప్రస్తుతం ఉన్న 23 గురుకుల కళాశాలలతోబాటు మహిళా డిగ్రీ కళాశాలకు సంబంధించి 307 పోస్టులను భర్తీ చేయడానికి జీ.ఓ.యంయస్.నెం. 46 ద్వారా ప్రతిపాదనలు పంపించడం జరిగింది. 213 టీచింగ్ పోస్టులను టియస్‌పియస్సీ ద్వారా అతి త్వరలో భర్తీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కోసం ఇంత పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను తీసుకున్నప్పుడు అన్ని విషయాలపై క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. నేను అడిగిన ప్రశ్నకి మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పలేదు. అదృష్టవశాత్తు డెప్యూటీ సియం గారు సభలోనే ఉన్నారు. బిసి మినిస్టర్ గారికి టీచర్స్ రిక్రూట్‌మెంటు సంబంధం లేకపోయినా, నోటిఫికేషన్ విషయం మాత్రం ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి సంబంధించింది. ఈ 119 బిసి గురుకుల పాఠశాలలకు సంబంధించిన స్టాఫ్‌ని ఏ పద్ధతిలో ఎప్పుడు రిక్రూట్ చేస్తారు? ఆవిషయంపై క్లారిటీ ఇస్తే బయటికి మంచి మెస్సేజ్ వెళుతుంది. ఎందుకంటే మీరు ఇంతకు ముందు నోటిఫికేషన్ ఇచ్చి క్యాన్సిల్ చేశారు. ఆ నోటిఫికేషన్‌ని మాడిఫై చేసి ఇస్తారా ఇవ్వరా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో 2016–17 విద్యా సంవత్సరంలో ఈ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం 103, ఎస్టీ విద్యార్థుల కోసం 51, మైనారిటీ విద్యార్థులకు 71, ఈ రకంగా 16–17లో ఆ గురుకుల పాఠశాలల్లో ఐదు, ఆరు, ఏడు తరగతులకు అడ్మిషన్స్ తీసుకున్నాం. ఇంతకు ముందు యల్‌ఓపి గారు మాట్లాడుతూ క్వాలిఫైడ్ టీచర్స్ లేరనే మాట అన్నారు. రెగ్యులర్ టీచర్స్ లేరు కానీ క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు, కొంత మంది రిటైర్డ్ టీచర్స్‌ను, కాంట్రాక్ట్ బేసిస్‌లో కొంత మందిని, అవుట్‌సోర్సింగ్‌లో కొంత మందిని తీసుకొని ఆ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని చాలా సక్సెస్‌ఫుల్‌గా నడిపించడం జరుగుతోంది. దాని continuation లోనే 2017–18 విద్యా సంవత్సరంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సంబంధించి ప్రత్యేకంగా 119 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే దాదాపు మూడు నెలల ముందు దానికి సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వడం, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం, పోస్టులు శాంక్షన్ చేయడం, దానికి సంబంధించిన బడ్జెటు కూడా రూపొందించడం జరిగింది.

వారు చెప్పినట్లుగా జూన్ లోపల రెగ్యులర్ టీచర్స్‌ని పొజిషన్ చేయాలనే ఆలోచనతో అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ కొరకు, ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీ, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ కొరకు, all put together 8వేల పై చిలుకు ఉపాధ్యాయుల నియామకం కొరకు మేము టియస్‌పియస్సి ని ఆథరైజ్ చేయడం, వారు నోటిఫికేషన్

ఇవ్వడం కూడా జరిగింది. అయితే అనేక మంది అభ్యర్థులు గౌరవ ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని సంప్రదించి .... మీరు ఏవైతే అర్హతలను మీ నోటిఫికేషన్‌లో పొందుపరచారో వాటిని కొంత సవరించవలసిన అవసరం ఉంది, అలా సవరిస్తే అందరికీ లాభం జరుగుతుందని విన్నవించారు. పెద్ద ఎత్తున విజ్ఞప్తులు, అభ్యర్థనలు రావడంతో గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ ప్రభుత్వం వాటిని సవరించడానికి ఒప్పుకోవడం జరిగింది. ఆ సవరణలను చేసి తిరిగి టియస్‌పియస్‌సి మళ్లీ రీనోటిఫై చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరానికి నోటిఫికేషన్ ఇచ్చి, written exam పూర్తయి, ఇదంతా ప్రాసెస్ అయ్యే వరకు మూడు, నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉంది కాబట్టి, ఈ జూన్‌లో బిసి రెసిడెన్షియల్‌స్కూల్స్ ప్రారంభం అవుతాయి కాబట్టి కాంట్రాక్ట్ బేసిస్‌లో గానీ, అవుట్‌సోర్సింగ్ బేసిస్‌లో గానీ టీచర్స్‌ని తీసుకొని ఐదు, ఆరు, ఏడు తరగతులు రన్ అయ్యేలా చర్యలు తీసుకుంటాం. యల్‌ఓపిగారు, ఇతర సభ్యులు సూచించినట్లుగా, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా క్వాలిఫైడ్ రెగ్యులర్ టీచర్స్‌ని రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో నియామకం చేసి మెరుగైన ప్రమాణాలతో కూడిన విద్యను తెలంగాణ విద్యార్థులకు అందజేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాల సరఫరా

ప్రశ్న నెం.1932(2)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, టి. సంతోష్ కుమార్, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (విద్య)గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2015-16, 2016-17 విద్యా సంవత్సరాలలో అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సకాలంలో పంపిణీ చేయని విషయం వాస్తవమేనా?

ఆ) ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు లభ్యంగా లేనందు వల్ల, పోర్షను పూర్తి కానందున, విద్యార్థులు అనేక కష్టాలు పడిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) వచ్చే విద్యా సంవత్సరానికి సకాలంలో సరఫరా చేసేట్లు చూడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) 2017-18 విద్యా సంవత్సరం కోసం 1.74కోట్ల ఉచిత పాఠ్య పుస్తకాలను ముద్రించేందుకు 42 మంది ప్రైవేటు ప్రింటర్లకు ఆర్డర్లు ఇవ్వడమైంది. పంపిణీని ఇప్పటికే ప్రారంభించడమైంది. 10.3.17 నాటికి (79.54శాతం) ఉచిత జాతీయ పాఠ్య పుస్తకాలను జిల్లా కేంద్రాలకు బట్వాడా చేయడమైంది. 2017, మార్చి 20 నాటికి పాఠశాల కేంద్రాలలో పుస్తకాలను లభ్యంగా ఉంచడమవుతుంది.

**10.20 ఉ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు చాలా అనుభవజ్ఞులు, విద్యాశాఖ చూస్తున్నారు. ప్రశ్న ఎ-కి, ప్రశ్న బి-కి లేదండి ప్రశ్న ఉత్పన్నం కాదండి అని చెప్పిన నేపథ్యం. మా దృష్టిలో ఉన్నటువంటి లోపాలని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఆలోచనతో గత రెండు అకాడమిక్ ఇయర్స్ గురించి మెన్షన్ చేయడం జరిగింది. పుస్తకాలు సరైన సమయంలో అందక, సిలబస్ పూర్తికాక విద్యార్థులు పడినటువంటి కష్టాలు, ప్రైవేట్ కార్పొరేషన్ విద్యాసంస్థలు చేస్తున్న లూట్ కార్యక్రమాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రశ్నను వేయడం జరిగింది.

అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం 21 మార్చి, 2017న మొదలవుతుందని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. ఇప్పటికే ఓపెన్ క్యాటగిరీలో పదవ తరగతిలో 135మంది ఎన్‌రోల్ చేసుకోవడం జరిగింది, ఇంటర్‌మీడియట్‌లో 5743మంది విద్యార్థులు ఎన్‌రోల్ చేసుకోవడం జరిగింది. కానీ, ఇంతవరకు Telangana Open School Society(TOSS) ద్వారా పాఠ్యపుస్తకాలు అందించలేకపోవడం జరిగింది. పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం ఏమి చర్యలు చేపడుతుంది? పాఠ్యపుస్తకాల ముద్రణలో వరుస సంఖ్య వేస్తున్నారా? లేదా. విక్రయ కేంద్రాలను జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. కానీ, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వానికి లేఖలు వ్రాయడం జరిగింది. ఈ విషయాలపై గౌరవ ఉప ముఖ్యమంత్రి దయచేసి సమాధానమివ్వాలి. విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల కాకముందే ప్రైవేట్ పాఠశాలలు అనధికారికంగా అడ్మిషన్స్ ప్రారంభించాయి. ఒకటవ తరగతి కంటే ముందే చదువుతున్నటువంటి ప్రీ-ఎడ్యుకేషన్ పాఠ్య పుస్తకాలకి రూ.1500/- నుండి రూ.2,000/- వసూలు చేస్తున్నారు. ఒకటవ తరగతి పాఠ్య పుస్తకాలకి రూ.3,000/-లు వసూలు చేస్తున్నారు. అదే ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి పాఠ్య పుస్తకాలకి కేవలం

రూ.200/- మాత్రమే అవుతుంది. దీనివల్ల సరాసరిగా ఒక విద్యా సంవత్సరానికి రూ.200కోట్ల లూట్ ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న నేపథ్యం.

ప్రభుత్వం యొక్క నియమ-నిబంధనలు, వారి ఆదేశాలు ఏమయ్యాయి? అడ్మిషన్స్‌తోపాటు ఈ పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం బలవంతంగా అంటగడుతున్నారు. వారు, వారి ఇష్టం వచ్చిన సిలబస్ పెడుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలు అందిస్తే అందులో ఎలాంటి సిలబస్ ఉండాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. సిలబస్ ఏది ఉండాలి, అర్థవంతమైన సిలబస్ ఏముండాలని విద్యారంగ నిపుణులతో ఆలోచించి వారితో తయారు చేయిస్తారు. కానీ, ప్రైవేటు విద్యా సంస్థలు ముద్రణ చేసిన దానివల్ల అనేకమైన పాఠ్యపుస్తకాల బరువు పెట్టి, విపరీతమైన డొనేషన్స్‌తోపాటు పాఠ్య పుస్తకాలల్లో వారి ఇష్టమైన సిలబస్‌ని పొందుపరచడం జరుగుతోంది. చివరకు అడ్మిషన్స్‌లో లూట్ జరుగుతుంది. ప్రభుత్వానికి పాఠ్య పుస్తకాల మీద కూడా నియంత్రణ లేనటువంటి పరిస్థితి. ప్రైవేటు విద్యా సంస్థలు వారి పాఠ్య పుస్తకాలని ముద్రించుటకొరకు ప్రైవేటు ముద్రణా సంస్థలకి ఇచ్చి వారి ఇష్టం వచ్చిన సిలబస్ పొందుపరచిన నేపథ్యంలో ప్రభుత్వ నియంత్రణ ఏమిటి? కొత్తగా ఏర్పడిన 31 జిల్లాల అంశం, సాంఘీక శాస్త్రం, జియోగ్రఫీ వంటి అనేక అంశాలపై ప్రభుత్వ నిపుణులతో సిలబస్ పొందుపరచినప్పుడు ప్రైవేటు విద్యా సంస్థలు వారి స్వంత సిలబస్‌ని వారు ఏర్పాటు చేసుకున్నప్పుడు విద్యా శాఖ ఏమి చేస్తుంది? తెరవెనుక ఏమి జరుగుతుంది? అనే విషయాలపై క్లారిటీ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వేసిన ప్రశ్న పాఠ్య పుస్తకాలకు సంబంధించినది. కానీ, వారు విద్యా శాఖ డిమాండ్స్ మీద అడిగినట్లుగా అనేక విషయాల మీద అడుగుతున్నారు. 2015-16కి సంబంధించి 1.72కోట్ల పుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేశాం. 2016-17కి సంబంధించి 1.75కోట్ల పుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేశాం. అయితే సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా పాఠ్య పుస్తకాల పంపిణీలో జాప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించి, ఆ అనుభవాలను పరిగణలోకి తీసుకొని 2017-18కి సంబంధించి ఈ అకాడమిక్ ఇయర్‌ని 21 మార్చి, 2017 నుండే ప్రారంభించబోతున్నాము. కాబట్టి, మార్చి 21 వరకు అన్ని పాఠశాలల్లో కూడా ఉచిత పుస్తకాలు అందుబాటులో ఉండేవిధంగా, మేము బడ్జెట్‌ని కూడా రీ-అప్రాప్రియేట్ చేసుకొని నిజంగానైతే మాకు బడ్జెట్ మార్చి 31కి వస్తుంది. అయితే ఈ సంవత్సరం అకౌంట్స్‌లోనే బడ్జెట్‌ని రీ-అప్రాప్రియేట్ చేసుకొని 1.74కోట్ల పుస్తకాలను ముద్రించడం జరిగింది. దానికి దాదాపు రూ.58.48కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. 20 మార్చి, 2017వరకు అన్ని పాఠశాలకు పుస్తకాలు పంపించే బాధ్యత విద్యా శాఖది. ఒకవేళ వారి, వారి నియోజకవర్గాల్లో ఏ ఒక్క పాఠశాలకు పుస్తకాలు రాకున్నా, పర్టికులర్ టైటిల్స్ రాకున్నా నాకు సమాచారం ఇవ్వాలని తెలియజేస్తున్నాను. నేను బాధ్యత తీసుకొని అన్ని పాఠశాలలకు పుస్తకాలు పంపించే చర్యలు తీసుకుంటానని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకి సంబంధించి కూడా ఫిబ్రవరిలోనే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 530 అవుట్‌లెట్స్‌లో 86లక్షల పుస్తకాలను ముద్రించి అందుబాటులో పెట్టాం. Books are available in the open market. కాబట్టి, వారికి కూడా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పి తమరిద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. ఓపెన్ స్కూల్స్‌కి కూడా దాదాపు 3.5లక్షల పుస్తకాలు ఇచ్చాం. ఎక్కడైనా ఇంకా తక్కువ పడ్డా కూడా ఆ సమాచారాన్ని తెప్పించుకొని చేస్తాం. దాదాపు 10 సంవత్సరాల నుండి ఈ సమస్యలున్నాయి. కానీ, నాకు ఈసారి నమ్మకం ఉంది. వందకు వంద శాతం 20 మార్చి, 2017లోపు అన్ని పాఠశాలలకు కూడా పుస్తకాలను పంపిస్తాము. ఎక్కడైనా రాకపోతే దయచేసి నాకు సమాచారాన్ని ఇవ్వండి. తప్పకుండా వెంటనే అక్కడికి పుస్తకాలు పంపించే ప్రయత్నం చేస్తాం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం ముద్రించే పాఠ్య పుస్తకాలను ప్రైవేటు విద్యా సంస్థలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం జూన్, 2015లో ఒక ఆదేశం ఇచ్చింది. కానీ, వారి స్వంత పెత్తనంతో చేస్తున్నారనేది ఇక్కడున్నటువంటి అంశం. ప్రైవేటు విద్యా సంస్థలు ఇప్పటికే విద్యార్థుల తల్లితండ్రుల వద్ద నుండి రూ.1500/-, రూ.2000/- వసూలు చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. అందుకే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. దానిమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని తెలియజేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, 20 మార్చి, 2017వరకు పుస్తకాలను సదరు పాఠశాలల్లో అందుబాటులో ఉంచుతామని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఒకవేళ ఎక్కడైనా పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేకపోతే నేరుగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి సమాచారమివ్వవచ్చు అని అంటున్నారు. కానీ, వారి సెంబర్

అందరికీ తెలియాలంటే కష్టం అవుతుంది. కాబట్టి, మన రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల్లోని జిల్లా విద్యాధికారి దగ్గర జిల్లాకి ఒక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి కో–ఆర్డినేట్ చేసుకునే విధంగా కలెక్టర్ గారికి ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. అప్పుడు ఎవరికి పుస్తకాలు అందకున్నా వారు ఆయా జిల్లా టోల్‌ఫ్రీ నెంబరుకి కాంప్లెంట్ చేస్తారు. అప్పుడు పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారు ఈమధ్యనే జిల్లా కలెక్టర్లతో మరియు జిల్లా విద్యా శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ చేయడం జరిగింది. ఆ వీడియో కాన్ఫరెన్స్‌లో పుస్తకాల పంపిణీపైన స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. మరొక్కసారి చెబుతున్నాను, మీరన్నట్లుగా టోల్‌ఫ్రీ నెంబర్ ఇవ్వడానికి కూడా ఇబ్బంది ఏమీ లేదు. కలెక్టర్లకు మరియు జిల్లా విద్యాధికారులకు బాధ్యత పెట్టాం. మా పనితీరు మెరుగుపరచుకోవాలనే ప్రయత్నంలోనే మేము ఉన్నాం. గతంలో వచ్చిన విమర్శలు రాకుండా ఉండాలనే పని చేస్తున్నాము. 20 మార్చి, 2017వరకు దాదాపుగా వంద శాతం అందరికీ పుస్తకాలు చేరే విధంగానే కాకుండా ప్రైవేటు విద్యా సంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన పుస్తకాలను కొనుగోలు చేయడం లేదని గౌరవ సభ్యులు ప్రత్యేకంగా ఒక ప్రశ్న అడిగారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో LKG to 5th Class వరకు గల పుస్తకాలను ఆయా సంస్థలనే ముద్రణ చేసుకోమని చెప్పడం జరిగింది. కానీ, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఎవరైతే విద్యార్థులున్నారో వారు మాత్రం ప్రభుత్వం ముద్రణ చేసిన పుస్తకాలనే వాడాలని చెప్పాం, అదే ప్రస్తుతం అమలులో ఉన్నదని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. అధ్యక్షా, క్షమించండి, టోల్‌ఫ్రీ నెంబర్ ఇప్పటికే అందుబాటులో పెట్టామని చెబుతున్నారు మా అధికారులు. టోల్‌ఫ్రీ నెంబర్ – 18004257462 పాఠశాల పరంగా గానీ, విద్యార్థులకు ఎవరికైనా గానీ ప్రభుత్వ పరంగా అందే పుస్తకాలు అందుబాటులోకి రాకపోతే ఈ నెంబరుకు గనుక ఫోన్ చేసినట్లయితే పుస్తకాలు పంపిణీ చేసే ఏర్పాటు చేస్తాం.

## గ్రామ పంచాయతీలకు బి.టి. రహదారులు

ప్రశ్న నెం.1829(3)

శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎం.ఎల్.సి.:–గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో మండల ప్రధాన కార్యస్థానం నుండి అన్ని గ్రామ పంచాయతీలకు బిటి రోడ్లనువేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఇప్పటివరకు బిటి రోడ్లు వేసిన మరియు వేయాలని ప్రతిపాదించిన గ్రామ పంచాయతీల సంఖ్య ఎంత?

ఇ) రంగారెడ్డి జిల్లా మద్గుల్, తలకొండపల్లి, కడ్తల్ మండలాలలో 17 పంచాయతీలకు బిటి రోడ్లు వేయని విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఎప్పటిలోగా ఆ రోడ్లను వేయడమవుతుంది?

గౌ. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):– అ) అవునండి.

ఆ) 8686 గ్రామ పంచాయతీలలో 8227 గ్రామ పంచాయతీలను బిటి రోడ్లతో అనుసంధానించడమయింది. త్వరలో మిగిలిన 459 గ్రామ పంచాయతీలను అనుసంధానించడం జరుగుతుంది.

ఇ) అవునండి.

ఈ) నిధుల లభ్యతను బట్టి పనులను చేపట్టడమవుతుంది.

శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు – మహబూబ్‌నగర్) : అధ్యక్షా, 8686 గ్రామ పంచాయతీలలో 8227 గ్రామ పంచాయతీలకు బి.టి. రోడ్లు అనుసంధానం చేయడం జరిగిందని అంటున్నారు గౌరవ మంత్రివర్యులు, చాలా గొప్ప విషయం. 459 గ్రామాలు మాత్రమే మిగిలిపోయాయి. మిగిలినటువంటి రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి, చాలా గుంతలు పడి ఉన్నాయి. గుంతలు పడి అసలు వాహనాలు నడిచే పరిస్థితి లేదు. వాటిని ప్రత్యేకంగా పరిగణించి ఈ ఆర్థిక సంవత్సరంలోనే చేపడితే ఆయా గ్రామాల్లోని ప్రజలు హైదరాబాద్ రావడానికి గానీ, మండల కేంద్రాలకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ రోడ్లు సరిగ్గా లేనందువల్ల ఆర్.టి.సి. బస్సులు కూడా తిరగలేనటువంటి పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా తలకొండపల్లి, కడ్తల్ ఇంకా మారుమూల గ్రామాల్లోకి ఆర్.టి.సి. బస్సులు వెళ్లడం లేదు. హైదరాబాద్‌కి కూరగాయలు తీసుకువెళ్లాలన్నా కూడా చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి వీటిపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. దామోదర్ రెడ్డి (స్థానిక సంస్థలు – మహబూబ్‌నగర్): అధ్యక్షా, తిమ్మాజీపేట మండలంలో ఆరోగ్య శాఖ మంత్రి గారి గ్రామం నుండి తిమ్మాజీపేట మండలానికి రోడ్డు లేదు. నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఫార్మేషన్‌కు అనుమతి ఇచ్చాను. కానీ, ఈరోజు వరకు కూడా దానిని చేపట్టలేదు. ఆ రోడ్డును వేయడం వల్ల దాదాపు

పది నుండి పదిహేను కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దయచేసి గౌరవ మంత్రివర్యులు దీనిపై శ్రద్ధ పెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని గ్రామాలకి రోడ్లు వేయాలి, ఉన్న రోడ్లను డబుల్ చేయాలనే ఆలోచనతో 323 గ్రామాలకి కొత్తగా రోడ్లు వేయడం జరిగింది. అట్లాగే గ్రామాలనుండి మండలాలకు రోడ్లు వేసే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. ఇందులో సుమారుగా రూ.4,800కోట్లను ఖర్చు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు విజ్ఞప్తి చేసినట్లుగా వారు అడిగినటువంటి పనులను వీలైనంత త్వరగా చేసేందుకు చర్యలు చేపడతామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## "గ్రామ జ్యోతి" కార్యక్రమం

ప్రశ్న నెం.1913(4)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, టి.సంతోష్‌కుమార్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎం.ఎల్..సి.లు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) "మన ఊరు మన ప్రణాళిక" లో భాగంగా ప్రారంభించిన గ్రామజ్యోతి కార్యక్రమం క్రింద గ్రామాల అభివృద్ధి కోసం అందిన, ఆమోదం పొందిన ప్రతిపాదనల సంఖ్య ఎంత?

ఆ) దీనిక్రింద ఇప్పటివరకూ చేపట్టిన పనులు, ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఏమిటి?

గౌ. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- అ) గ్రామ జ్యోతి కార్యక్రమం క్రింద 2015-16 నుండి 2016-17 వరకూ అందిన 86,431 ప్రతిపాదనలను, చేపట్టడమయింది.

ఆ) <u>2015-16</u>

పనులు : 43,674 - రూ.450.23 కోట్లు.

<u>2016-17</u>

పనులు : 42,757 - రూ.492.69 కోట్లు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, సహజంగా ఏ రాష్ట్రం గానీ, ఏ దేశం గానీ అభివృద్ధి చెందాలంటే ఆయా రాష్ట్రాల ప్రణాళికల మీదనే గానీ, దేశాల ప్రణాళికల మీదనే గానీ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే వారి, వారి గ్రామాల్లో గ్రామ ప్రజలే దాని అభివృద్ధి ప్రణాళిక వేసి పంపండని "మన ఊరు-మన ప్రణాళిక" అనే పేరుతో ప్రభుత్వం ప్రజలకు తెలియజేసింది. ఇది good concept, దానిని మేము కూడా స్వాగతించాం. కానీ, తరువాత ఏమి జరిగిందో దాని ప్రస్తావనే లేదు. ఒక సంవత్సరమైతే రాజకీయ నాయకుల బాజా భజంత్రీలతో ధూమ్ ధామ్ జరిగింది. గ్రామాల్లోని ప్రజలు వారికి తెలిసో, తెలియకో వారు వారి సమస్యలు తెలియజేస్తారు. గ్రామ అభివృద్ధికి రూ.450కోట్లు కేటాయిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. అది చాలా చిన్న బడ్జెట్. ఇప్పుడు ఆ కార్యక్రమం ఉన్నదా? లేదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లానుండి వచ్చిన విజ్ఞాపనలు చాలా ఉన్నాయి. వాటిని ప్రభుత్వానికి పంపించమంటే నేను పంపించడానికి సిద్ధంగా ఉన్నాను. వాటిని ప్రభుత్వం చేపడుతుందా? లేదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గ్రామ జ్యోతి అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమంపై జి.ఓ.నెం.63, తేది:14.08.2015న విడుదల చేయడం జరిగింది. దీనిని గౌరవ ముఖ్యమంత్రి గారు 17.08.2015న గంగదేవి పల్లి గ్రామంలో చేపట్టడం జరిగింది. గ్రామ-జ్యోతి కార్యక్రమం పేరులోనే అర్థం వస్తుంది. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావాలి. ప్రజలకు అవసరమైనటువంటి కనీస అవసరాలు కావచ్చు, మౌలిక వసతులు కావచ్చు, పారిశుధ్యం కావచ్చు ఇవన్నీ కూడా జరగాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం కూడా స్వయం సమృద్ధి సాధించాలి, గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం కావాలనేటువంటి మహాత్మాగాంధీ గారు కలలు కన్నటువంటి గ్రామ స్వరాజ్యం రావాలనే దృఢ సంకల్పంతో, ఒక గొప్ప మనస్సుతో పెద్ద ఆశతో చెప్పడం జరిగింది. ఏ విషయాన్ని ఏ కోణంలో చూస్తే ఆ కోణంలో కనబడుతుంది. అసలు గ్రామ-జ్యోతి లక్ష్యం ఏమిటంటే గ్రామాల్లోని civic aminities కి సంబంధించిన వంటి సమస్యలు పరిష్కారం కావాలి. అట్లాగే వికేంద్రీకరణ ద్వారా ఏ గ్రామానికి ఆ గ్రామం ప్రణాళిక రచించుకొని ఆయా గ్రామాలు వారి సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. అట్లాగే గ్రామాల్లోని ప్రజలందరినీ కూడా ఒక సంఘటిత శక్తిగా చేసి సమస్యలు పరిష్కరించుకోవాలనే ఒక ప్రధానమైన ఉద్దేశం.

**10.40 ఉ.** ఇందులో మహిళా సంఘాలు కావచ్చు, యువజన సంఘాలు కావొచ్చు, విద్యార్థులు కావొచ్చు, రైతాంగం కావచ్చు, ఎన్‌జిఓ లు కావచ్చు. యావత్ గ్రామీణ వాతావరణం మారాలంటే ఒక్కరితో అయ్యే పని కాదు కాబట్టి, అందరం కలిసి గ్రామాలను బాగుచేసుకోవాలనే ఉద్దేశంతో గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో ముఖ్యంగా 7 అంశాలున్నాయి. 1) పారిశుధ్యం 2) త్రాగునీరు 3) ఆరోగ్యం 4) విద్య 5) సామాజిక

భద్రత, పేదరికాన్ని తగ్గించేటటువంటి కార్యక్రమం 6) సహజ వనరులను కాపాడుకోవడం 7) వ్యవసాయం. వీటన్నింటిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ యొక్క జి.ఓ.ను ఇచ్చి గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది.

ఇంతకు ముందు గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, "మన ఊరు-మన ప్రణాళిక" అనే కార్యక్రమాన్ని మరిచిపోయారు, దాని ఊసే లేదు, గొప్పగా ప్రచారం చేయలేదని చెప్పడం జరిగింది. ఏం మరచిపోలేదు అధ్యక్షా. అది నిరాటంకంగా కొనసాగుతోంది. అలాగే, శానిటేషన్ అంశాన్ని తీసుకున్నట్లయితే, గ్రామాలలో పారిశుధ్యం కొరకు పెద్ద ఎత్తున మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేయడం జరుగుతోంది. అంతకుముందు పారిశుధ్యం గురించి మేము కేరళ పోయి వచ్చాము. కేరళ రాష్ట్రంలోని చాలా గ్రామాలలో డ్రైనేజి సిస్టం లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, వారు డైరెక్టుగా ప్రశ్నకు సమాధానం చెప్పడం లేదు.

(అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, నేరుగా ప్రశ్నకు సమాధానం చెప్పమని అంటున్నారు. గ్రామ జ్యోతి అనే కార్యక్రమం చిన్న అంశం కాదు. రామాయణం గురించి చెప్పమంటే, 'కట్టె, కొట్టె, తెచ్చె' అంటే అర్థమవుతుందా అధ్యక్షా? గ్రామ జ్యోతిలో ఇది కూడా ఒక ప్రధాన్యమైనటువంటి అంశం. ఈ మధ్యకాలంలో సి.సి. రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగింది. కేరళ రాష్ట్రంలో డ్రైనేజి లైన్లు ఉండవు. నేను ఆశ్చర్యపోయాను ఎందుకు లేవని. అక్కడ ప్రతి ఇంటి ఆవరణం నుండి బయటికి డ్రైనేజి, చెత్త, చెదారం రాకుండా ఉండడానికి ఇంకుడు గుంతలు, సోకింగ్ పిట్స్, మ్యాజిక్ పిట్స్, ఒడిఎఫ్ లాంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేస్తున్నారు. గ్రామ పంచాయితీ పైన భారం పడకుండా గ్రామ జ్యోతి ద్వారా గ్రామ పంచాయితీకి వచ్చే నిధులు గతంలో మంచినీటి కోసం బోర్లు వేయడం, పైపులు ఫిట్ చేయడం, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే రిపేర్ల కొరకు ఖర్చు పెట్టేది. ఈరోజు ప్రభుత్వం గ్రామాలలో పారిశుధ్యంతోపాటు, మంచినీటి సమస్యను తీర్చడానికి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతోంది.

రూ.30,000 కోట్లు ఖర్చు పెట్టి ప్రతి గ్రామంలోని ప్రతి బజారులో పైప్‌లైన్లు వేసి ప్రతి ఇంటికి నల్లా ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాము. అంటే అది గ్రామ జ్యోతి కాదా, సమస్యను పరిష్కారం చేసే కార్యక్రమం కాదా? ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి ప్రతి అంశాన్ని పరిష్కారం చేసే ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రాక్టికల్‌గా నేను కూడా గతంలో వారితో పాటు ఉన్నాను. మంచినీటికోసం బోర్లు ఉన్నా, నీళ్లు రాని పరిస్థితి ఆనాడు ఉండేది. ఇవ్వాళ వేల కోట్లు ఖర్చు పెట్టి కరెంటు లేకుండా చేయడం వల్ల మంచినీటి సమస్య తగ్గింది. ఆనాడు గ్రామాలలోని నీటి సమస్య గురించి ప్రతిరోజు కొన్ని వందల ఫోన్లు వచ్చేవి. ఈరోజు ఆ సమస్య 90 శాతం వరకు తగ్గింది.

(అంతరాయం)

అధ్యక్షా, గ్రామ జ్యోతి అంటే ఏమిటనేది డెఫినేషన్ చెప్పాను. మౌలిక సమస్యల పరిష్కారం కొరకు 7 అంశాలను చెప్పాను. వారికి వినడానికి ఓపిక లేకపోతే ఎట్లా అధ్యక్షా? ఖచ్చితంగా గ్రామ జ్యోతి కార్యక్రమంలో ఆరోగ్యం, విద్య, సామాజిక విభజన వంటి రకరకాల కార్యక్రమాలు చేస్తున్నాము. వారు అడిగితే అంశాల వారీగా, డిటేయిల్డ్‌గా, సంతృప్తి చెందేవిధంగా, వారికి నచ్చే విధంగా, ఓపిగ్గా చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. గత 60 సంవత్సరాలలో జరగనటువంటి కార్యక్రమాలను ఈ రెండు సంవత్సరాలలో పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా త్రాగునీరు, సాగునీరు, పారిశుధ్యం, హరిత హారం, నీటి సంరక్షణ వీటన్నింటిని కలగలిపే గ్రామ జ్యోతి కార్యక్రమమని అంటారు. గ్రామ జ్యోతి అంటే ఇంకొకటి కాదు. దయచేసి అర్థం చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మినిస్టర్ గారు చాలా డిటేల్డ్‌గా, డిబేట్‌గా సమాధానమిచ్చారు. మాకేమి అభ్యంతరం లేదు. మేము పది ప్రశ్నలకు హాజరు కావాలని తమరు చెప్పారు. మెంబర్ల ఆవేదనకు మేము చెప్పాము కాని, ఆన్సర్‌తో పూర్తవుతుందని కాదు. నేను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మన ఊరు, మన ప్రణాళిక అన్నప్పుడు గ్రామ పంచాయితీకి నిధులు ఉండాలి. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ట్యాక్స్ బిల్లులు, నల్లా బిల్లులు, ఎలక్ట్రిసిటి బిల్లులు కట్టే కార్యక్రమాలను ఆపి వేశారు. ఈరోజు పంచాయితీరాజ్ మినిస్టర్ శ్రీ కె. తారక రామారావు గారు సిరిసిల్ల నుంచి మళ్లీ కొన్ని ట్యాక్స్ బిల్లులు కట్టే కార్యక్రమాలను మొదలు పెట్టారు. కానీ మళ్లీ 13th Finance Commission, 14 Finance Commission నుంచి వచ్చిన డబ్బులను కరెంటు బిల్లులకు కట్టమంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : పంచాయితీరాజ్ మీద తమరు ఒక సెమినార్ పెట్టుకోండి. ఇది క్వశ్చన్ అవర్.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, NREGS నుండి వచ్చిన నిధులు రు.2,550 కోట్లు ప్రభుత్వం దగ్గర పెట్టుకొని గ్రామ పంచాయితీలకు ఆ నిధులు విడుదల చేయడం లేదు. అలాగే

ఇంకుడు గుంతలు తీసే కార్యక్రమానికి సంబంధించిన నిధులను ఆరు, ఏడు నెలల నుంచి విడుదల చేయడం లేదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ) : అధ్యక్షా, ఇంతకు ముందు ప్రశ్నకు అనుబంధ ప్రశ్న ఫెయిర్‌గా ఉండేది. గ్రామజ్యోతి కార్యక్రమాన్ని శ్రీ కె. తారకరామారావు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనంగా వచ్చే నిధులు ఎక్కడా లేవు. ఆల్‌రెడీ కేంద్రప్రభుత్వం యొక్క నిధులు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిధులు ఉన్న అభివృద్ధి పథకాలకే కొత్తగా గ్రామజ్యోతి అని పేరు పెట్టి ప్రచారం చేసి, హంగామా చేశారు. ఈరోజు వరకు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. అవి రొటీన్‌గా వచ్చే నిధులే గాని సపరేట్‌గా గ్రామజ్యోతి కార్యక్రమం క్రింద ప్రభుత్వం ఏదైన.........

మిస్టర్ ఛైర్మన్: రాజగోపాల్‌రెడ్డిగారు మీ ప్రశ్న ఏమిటో చెప్పండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, అసలు గ్రామజ్యోతి అనే కార్యక్రమాన్ని కేవలం కొందరు వ్యక్తులను ప్రమోట్ చేసేందుకు, కొన్ని వందల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నారు. ఈ కార్యక్రమం పేరు మీద ప్రజల సొమ్ముతో ఒక మంత్రి గారిని ప్రమోట్ చేసి......

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ ఎక్కడికో పోతున్నారు. మీకు ఇచ్చిన సమయాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఏ మంత్రిగారు, ఏ కార్యక్రమం చేసినా మీకు సంబంధం లేదు. మీ ప్రశ్న ఏంటో చెప్పండి?

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమం గ్రామజ్యోతి. దాని క్రింద నిధులు ఏమైనా వచ్చాయా? కొత్తగా ఒక పేరు పెట్టి పాత సీసాలో కొత్త సారా అనే విధంగా చేశారు. నాకు తెలిసి గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మొదలు పెట్టిన గ్రామజ్యోతి కార్యక్రమానికి ఒక రూపాయి కూడా అదనంగా రాలేదు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గ్రామజ్యోతి అంటేనే గ్రామంలో వెలుగు రావాలని, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలని.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఈ విషయాన్ని అర్థం చేసుకోకపోవడం బాధాకరం. గౌరవ సభ్యులు ఎల్‌పి గారు ఉపాధి హామీ కార్యక్రమానికి డబ్బులు ఇవ్వడం లేదని మాట్లాడారు. వంద శాతం ఒక్క రూపాయి బకాయి లేకుండా, జనవరి 15 వరకు మొత్తం కూడా పేమెంట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు రొటీన్‌గా వచ్చే నిధులేనని మాట్లాడారు. అధ్యక్షా, గ్రామ సర్పంచ్ అకౌంట్ ద్వారా ఖర్చు పెట్టింది మాత్రమే గ్రామజ్యోతి క్రిందకు వస్తుందని అనుకోవడమే మొదటి పొరపాటు. నేను ఇంతకు ముందే చెప్పాను. గ్రామ పంచాయతీ, సర్పంచ్, అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వం అందరూ ఒక సంఘటితంగా కలిసి గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలనేది ఒక లక్ష్యం, ఉద్దేశం. కానీ వారు రొటీన్‌గా వచ్చే నిధులని మాట్లాడడం జరిగింది. అధ్యక్షా, డబ్బులు ఖర్చు పెట్టకుండానే రొటీన్‌గా వచ్చిందా కరెంట్.

(అంతరాయం)

ఇప్పుడు లోతుగా ఆలోచన చేసినట్లయితే సమస్య అర్థమవుతుంది. ఆనాడు గ్రామాలల్లో బోర్లలో మంచి నీరు ఉండి, బావుల్లో నీరు ఉండి, కరెంటు లేని కారణంగా మంచి నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఈనాడు కరెంటు కోత లేకుండా ఇస్తున్నామంటే, కరెంటును కొనుగోలు చేయడం లేదా? దానికోసం వేల కోట్లు ఖర్చు పెట్టడం లేదా? దానివల్ల గ్రామాలలో సమస్యలు పరిష్కారం కావడం లేదా? రొటీన్‌గా వచ్చిందని అంటున్నారు, మరి గతంలో ఎందుకు రాలేదు?

It has got its impact. డబ్బులు పెడితేనే ఆ సమస్యలు పరిష్కారమైనవి. గ్రామజ్యోతిలో సామాజిక భద్రత అంటే, గతంలో పెన్షన్స్ రూపేణ రూ.800 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెడుతుంటే, ఇవ్వాళ రూ.4,000 కోట్లు గ్రామాలకు అదనంగా వస్తుంటే, సామాజిక భద్రతలో భాగంగా బలోపేతం చేయడం కాదా? డబ్బులు ఖర్చు పెట్టకుండానే రొటీన్‌గా వచ్చిందా? అంతకుముందు స్కూల్ డ్రాప్ అవుట్స్ ఉండేది. ఈరోజు ఆ స్కూళ్లకు అదనంగా ఖర్చు పెట్టి సన్నబియ్యం ఇస్తున్నాం, ఈరోజు విద్యార్థులు కూడా స్కూళ్లకు వచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆరోగ్యం విషయంలో చూసినట్లయితే పౌష్టికాహారం కావచ్చు, శానిటేషన్ కావచ్చు, త్రాగు నీరు కావచ్చు అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతల కొరకు కెసిఆర్ కిట్స్ వంటి ఎన్నో కార్యక్రమాలను చేయడం జరుగుతోంది. ఈ విధంగా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను గ్రామాలకు పంపుతున్న కారణంగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారమవుతున్నాయి. గ్రామజ్యోతి అంటే లాంతరు పట్టుకొని వెలుతురు చూపించే విధంగా కాదు. సమస్యను పరిష్కారం చేసే విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అర్థం చేసుకోకపోతే అది వారి తప్పు అవుతుంది కాని గ్రామజ్యోతి, ప్రభుత్వం తప్పు కాదు.

## తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు మరియు ఐ.టి. ప్రాజెక్టులు

ప్రశ్న నెం.1959(5)

డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎం.ఎల్‌.సి.:– గౌరవనీయులైన సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తెలంగాణ రాష్ట్రంలో అనేక కొత్త పారిశ్రామిక, ఐటి ప్రాజెక్టులు వస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ప్రభుత్వానికి అందిన ప్రాజెక్టుల ప్రతిపాదనల వివరాలు ఏమిటి? ఏర్పాటైన ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

ఇ) ఈ కొత్త ప్రాజెక్టులు కల్పించిన ఉపాధి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– అ) అవునండీ.

ఆ & ఇ) రాష్ట్రంలో 2014, జూన్ నుండి 25,611 మందికి ఉపాధిని కల్పిస్తూ 53 కొత్త ఐటి ప్రాజెక్టులు, 2,95,429 మందికి ఉపాధిని కల్పిస్తూ 16526 కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులను ఏర్పాటు చేయడమయింది. 16526 కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులలో, 130 యూనిట్లు భారీ, మెగా ప్రాజెక్టుల కేటగిరి క్రింద, 16495 యూనిట్లు ఎంఎస్ఎంఇ కేటగిరి క్రింద ఉన్నాయి.

ఏర్పాటైన పై ప్రాజెక్టులే కాకుండా ఐటి రంగంలో 31 ప్రతిపాదనలు, పారిశ్రామిక రంగంలో 175 ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, గత మూడు సంవత్సరాల కాలంలో ఐటి గాని, ఇండస్ట్రీస్ గాని మంచి అభివృద్ధిలో ఉన్నాయి. దీనికి అనుబంధంగా ఉన్న కొన్ని విషయాలను తమరి ద్వారా తెలుసుకోదలచుకున్నాను. ఐటి సర్వీసెస్ గాని, మేజర్ ఇండస్ట్రీస్ గాని, ఇండస్ట్రీయల్ పార్క్స్ గాని హైదరాబాద్, హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న సబర్బన్స్‌లోనే ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయని ఒక అనుమానం ఉన్నది. ఒకటి – ఇవ్వాళ Tier two Cities అయిన నల్గొండ, వరంగల్, ఖమ్మం లాంటి చోట్లలో ఉన్న నిరుద్యోగులకు అక్కడ ఒక ఇండస్ట్రీయల్ పార్క్స్ డెవలప్ చేయాలని ప్రభుత్వం దగ్గర ఒక ఆలోచన ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం దానిని ఆచరణ దశలో చేయాలని ఏమైనా ఆలోచన ఉన్నదా? Tier two Cities లో ఐటి గాని ఇతర ఇండస్ట్రీస్‌కు గాని ప్రణాళికల్లో ఏమైనా ముందడుగు వేయగలిగారా?

రెండవది – ఇప్పటికే కొన్ని కొత్త పరిశ్రమలు ప్రారంభమైనాయి. ప్రారంభమైన పరిశ్రమలు మంచిగా నడవడానికి మన రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏమైనా ప్రోత్సాహకాలు ఇస్తున్నారా? ఇస్తే, ఎటువంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నారు? మూడవది – ఇవ్వాళ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఐటి ప్రొడక్ట్స్, సర్వీసెస్‌లో ముందున్నదని అవార్డులు, అప్లికేషన్స్ వార్తా పత్రికల్లో పదే పదే వస్తున్నాయి. ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో మొత్తం అమౌంటు రూపంలో మన రాష్ట్రానికి ఎంత వస్తుంది? భారతదేశంలో మన రాష్ట్రం ఎన్నో స్థానంలో ఉన్నది? నాల్గవది – గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో ఏమైనా డెవలప్‌మెంట్ ఉన్నదా? అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

SRI M.S. PRABHAKAR RAO (Local Bodies - Hyderabad) : Sir, this ITIR is a very prestigious project which was approved by the Government for the State of Telangana and as a first step, the State Government has identified and acquired 50,000 acres of land in and around 200 kilometers radius of Hyderabad. The State Government has also prepared a Master Plan through HMDA for this project. Under this project, several crores of rupees of investment besides lakhs of employment opportunities are expecting. But, all of a sudden, the Government of India has informed the State Government that the said ITIR project is being reviewed and it would be revised with certain changes. Due to the sudden decision of the Government of India in respect of revision of this prestigious project, we are put to an immense loss of getting investments besides foregoing lakhs of employment opportunities to the eligible youth of our State. Under such circumstances, I would like to know from the State Government, whether there is any proposal or a plan with it to pursue with the Central Government in this connection to get back the said significant project to our State or whether we can forget that project.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఐటి రంగం ఏ స్థానంలో ఉంది, ఏ రకమైన పురోగమనం ఉంది, ఏ రకమైన ఎదుగుదల ఉందని అడిగారు. మనకు ప్రతి సంవత్సరం జూన్ నెలలో STPI (Software Technologies Park of India) ద్వారా ఈ డేటా వస్తుంది. కానీ పోయిన సంవత్సరం జూన్ నెలలో

చూసినట్లయితే, భారతదేశంలో హైదరాబాద్ నగరం, బెంగుళూరు తర్వాత రెండవ స్థానంలో రూ.75,000 కోట్ల ఎగుమతులు సాధించి ముందుకు వెళుతోంది. ఈ రూ.75,000 కోట్ల ఎగుమతులకు గాను ప్రత్యక్షంగా హైదరాబాద్‌లో ఐటి రంగంలో నాలుగు లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. దానికి రెండు నుంచి రెండున్నర రెట్లు పరోక్షంగా ఐటి రంగం ద్వారా మనకు డబ్బులు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జాతీయ సగటు కంటే దాదాపు 4 శాతం పైన, ఈరోజు 13.2 శాతం చొప్పున మనం వృద్ధిరేటును సాధిస్తున్నాం.

**11.00 ఉ.** అధ్యక్షా, ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ముఖ్యమంత్రిగారి సూచన మేరకు ద్వితీయ శ్రేణి నగరాలైన కరీంనగర్, వరంగల్ మరియు చిన్న పట్టణాలైన జనగాం, హుజూరాబాద్‌లో కొత్తగా జడ్చర్లలో కూడా ప్రారంభించబోతున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జాతీయ సగటు కంటే దాదాపు 4 శాతం వృద్ధిని అంటే 13.2 శాతం వృద్ధిని సాధించాము. అదేవిధంగా చిన్న సంస్థలను స్థాపించే దిశగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన రూరల్ టెక్నాలజీ పాలసీ దీనికి సహాయపడుతుంది. హైదరాబాద్ తరువాత వరంగల్ యొక్క ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు అక్కడ సయంట్ అనే సంస్థను నేను, శ్రీ కడియం శ్రీహరిగారు ప్రారంభించడం జరిగింది. దానిలో దాదాపు రెండు వందల మంది పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం చివరికల్లా దాదాపు వెయ్యి మందికి ఉపాధి దొరుకుతుందని తెలియజేస్తున్నాను. రూరల్ టెక్నాలజీ పాలసీ వల్ల హుజురాబాద్ లాంటి చిన్న పట్టణాలలో కూడా ఐటీ కంపెనీలు వస్తున్నాయంటే ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి చిన్న పట్టణాలలో ఐటీ పరిశ్రమలను స్థాపించడానికి అవకాశాలు ఉండవు కాబట్టి, ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్లను వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో తొందరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా పారిశ్రామిక విస్తరణలో భాగంగా 14 ప్రాముఖ్యత రంగాలను ఎంచుకోవడం జరిగింది. పద్దుల విషయానికి వచ్చినప్పుడు వీటి గురించి వివరిస్తాను. ఆ క్రమంలోనే కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్‌ను వరంగల్, సిరిసిల్లలో అపారల్ పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. అదే విధంగా ఆటో పార్కులను మిర్యాలగూడ, రామగుండంలో ఏర్పాటు చేయబోతున్నాం. ఆహారం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గంలో బుగ్గపాడు అనే గ్రామంలో ఒక ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలో రాజన్న సిరిసిల్ల, జనగాం మరియు రంగారెడ్డి జిల్లాలలో కూడా ఈ విధమైన ఫుడ్ పార్క్‌లు ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి జిల్లాలో వీటితోపాటు MSME ( Micro Small & Medium Enterprises) ప్రోత్సహించే విధంగా కొత్త కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తున్నాం. NIMZ(National Investment & Manufacturing Zone) ప్రస్తుతం జహీరాబాద్‌లో ఉంది. ఆ ప్రాంతంలో కూడా మరిన్ని పరిశ్రమలను స్థాపించడానికి విస్తృత ప్రచారం జరుగుతుంది. సిద్ధిపేట, ఖమ్మం జిల్లాలలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలకు ఊతమిచ్చే విధంగా కరీంనగర్‌లో కూడా గ్రానైట్ మరియు అనుబంధ పరిశ్రమను ప్రోత్సహించే విధంగా గ్రానైట్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము. నిజామాబాద్ జిల్లాలో ఒక స్పైస్ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతుంది.

గౌరవ సభ్యులు ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు ITIR గురించి అడిగారు. ITIR అనేది ఒక ప్రాజెక్టు కాదు. 2013వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వంలో ఉన్న యూపిఏ ప్రభుత్వం హైదరాబాద్‌ను information technology investment regionగా గుర్తించి ప్రైవేటు రంగం నుండి పెట్టుబడులను ఆహ్వానించినట్లైతే దాదాపు రూ.2,50,000కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టించే ఉద్దేశంతో, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చే ఉద్దేశంతో హైదరాబాద్ మరియు చుట్టుప్రక్కల ఉన్న హెచ్‌యండిఏ ప్రాంతాలను ITIRగా గుర్తించింది. కాకపోతే అప్పటి ప్రభుత్వం చివరి రోజుల్లో అనుమతి ఇచ్చింది. తదనంతరం వచ్చిన కేంద్ర ప్రభుత్వం యొక్క ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌గారిని 5సార్లు కలిసి ITIR విషయానికి సంబంధించి, మాస్టర్ ప్లాన్లను తయారుచేసుకొని, మౌలిక వసతుల కోసం నిధులను కూడా ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి ప్రోత్సాహకాలు ఇవ్వమని, మేము అన్ని రకాలుగా అడగడం జరిగింది. వారు కేంద్రప్రభుత్వ స్థాయిలో క్యాబినెట్ స్థాయిలో పునరాలోచిస్తామని, సమీక్షిస్తామని చెప్పారు. గౌరవసభ్యులకు తెలియజేసేది ఏమనగా ITIR వచ్చినా, రాకపోయినా ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ దూకుడు కొనసాగుతుందని మరియు భారతదేశంలో అగ్రస్థానానికి దీనిని తీసుకువెళతామని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఐటీ శాఖా మంత్రులు తెలంగాణ రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ రూ.75,000 కోట్లు. కర్ణాటక ఎగుమతుల విలువ రూ.2,02,000 కోట్లు. కర్ణాటక మొదటి

స్థానంలో ఉంది అన్నారు. వారి ఎగుమతులను మన ఎగుమతులను పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనపడుతుంది. మహారాష్ట్ర ఎగుమతులు రూ.1,00,000 కోట్లు, తమిళనాడు ఎగుమతులు రూ.95,000 కోట్లు, తెలంగాణ రాష్ట్రంలో ఎగుమతులు రూ.75,000 కోట్లు అంటే మన రాష్ట్రం 4వ స్థానంలో ఉంది. అదే విధంగా యాపిల్ ఐ-ఫోన్ కంపెనీ ఉత్పత్తి మొత్తం ఇక్కడే తయారవుతుంది అన్నారు. కానీ మాకు వచ్చిన సమాచారం ప్రకారం కర్ణాటకతో ఒప్పందం కుదుర్చుకున్నదని తెలిసింది. వీటి గురించి తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపిగారికి నేను తెలియజేసేది ఏమిటంటే, ప్రపంచంలోని టాప్ 5 టెక్నాలజీ కంపెనీలను తీసుకున్నట్లైతే అందులోని 4 సంస్థలు కూడా ఈ రోజు అమెరికాలోని యాపిల్ సంస్థ అమెరికాయేతర అతి పెద్ద ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌ను ఎంచుకున్న విషయాన్ని గౌరవ ఎల్‌ఓపిగారికి తెలియజేస్తున్నాను. ఇది హైదరాబాదు నగరానికి ఉండే ఒక విశిష్టతని తెలియజేస్తున్నాను. ప్రపంచంలోని టాప్ పొజిషన్‌లో ఉన్న ఐదు ఐటీ కంపెనీలలో మూడు కంపెనీలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే మన హైదరాబాదు నగరాన్నే ఎంచుకున్నారని తెలియజేస్తున్నాను. యాపిల్ కంపెనీ వారు ఈ రోజు వారి కేంద్ర కార్యాలయమైన క్యాలిఫోర్నియా తరువాత అంత పెద్ద కార్యాలయాన్ని, అంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఇక్కడే గచ్చిబౌలిలోని వేవ్‌రాక్ సెజ్‌లో యాపిల్ మ్యాప్ టెక్నాలజీ సేవలు హైదరాబాద్‌లోనే ప్రారంభించారని తెలియజేస్తున్నాను. అయితే మీరు ప్రస్తావించినది, పత్రికలలో రాసినది వేరు వేరు అంశాలు. దయచేసి పత్రికా రిపోర్టర్‌తో మిస్‌లీడ్ కావద్దని తమరి ద్వారా ఎల్‌ఓపిగారికి తెలియజేస్తున్నాను. పత్రికలలో రాసినది యాపిల్ ఫోన్ ఉత్పత్తి గురించి, నేను చెబుతున్నది వారి డెవలప్‌మెంట్ సెంటర్ గురించి. అది ఇప్పటికే పనిని ప్రారంభించింది. క్యాలిఫోర్నియా తరువాత అంత పెద్ద సెంటర్‌ను ఇక్కడ ప్రారంభించారు. పనిని కూడా ప్రారంభించారు. యాపిల్ ఫోన్ ఉత్పత్తికి సంబంధించి ఆపిల్ సంస్థతో మా ఐటీ సెక్రటరీ, నేను వారితో మాట్లాడాము. వారు ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మొదటి దశలో ప్రాథమికంగా అక్కడ ప్రతినెలా 5 — 10వేల ఐఫోన్లు తయారు చేయడానికి యాపిల్ సంస్థ మొబైల్ ఫోన్ల తయారీ కోసం బెంగుళూరు సమీపంలోని ఓ చిన్న కంపెనీని కొనుగోలు చేసింది. రెండవ దశకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వాన్ని వారు కొన్ని రాయితీలను అడిగారు. రాయితీలు వస్తే గనుక ఏ రాష్ట్రంలో స్థాపించాలనే నిర్ణయాలు తీసుకునేటప్పుడు మన దగ్గర ఉండే సరళీకృత విధానం ద్వారా మన రాష్ట్రానికి ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నాను. ఐటీ ఎగుమతుల విషయంలో బెంగుళూరు తరువాత రెండవ స్థానం హైదరాబాద్ అని చెప్పాను, ఆ మాట మీదనే ఉంటున్నాను. అయితే మీరు ప్రస్తావించినది... మహారాష్ట్ర, తమిళనాడు, NCR. NCR అంటే మూడు రాష్ట్రాల సమాహారం. అందులో హర్యానా, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ ఉన్నాయి. ఆ మూడింటిని కలిపి చూస్తే అక్కడ ఘజియాబాద్, నోయిడా, గుర్‌గావ్ ఉంది. అన్నీ కలిపి చూసినప్పుడు రాష్ట్రాల పరంగా తెలంగాణ నాలుగవ స్థానంలో ఉన్నప్పటికీ, నగరాల పరంగా బెంగుళూర్ తరువాత హైదరాబాద్ రెండవ స్థానంలో ఉందని గౌరవ ఎల్‌ఓపిగారికి తెలియజేస్తున్నాను.

## గిరిజన తండాలకు బి.టి. రహదారులు మరియు మురుగు నీటి పారుదల సౌకర్యాలు

ప్రశ్న నెం.1870(6)

శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో బి.టి. రోడ్లు కలిగి ఉన్న గిరిజన తండాల సంఖ్య ఎంత?

ఆ) డ్రైనేజీ సదుపాయం కల్పించిన తండాల సంఖ్య ఎంత?

ఇ) రాష్ట్రంలో గిరిజన తండాలన్నింటికి ఎప్పటిలోగా బి.టి.రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలను సమకూర్చడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- అ) రాష్ట్రంలో 8735 తండాలకు బి.టి. రోడ్లు ఉన్నాయి.

ఆ) 2016 తండాలకు డ్రైనేజీ సదుపాయాన్ని కల్పించడమయింది.

ఇ) నిధుల లభ్యతను బట్టి బి.టి. రోడ్లు మరియు డ్రైనేజీ సదుపాయాన్ని కల్పించడమవుతుంది.

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్) : అధ్యక్షా, రాష్ట్రంలో 8,735 తండాలకు బి.టి. రోడ్ల సదుపాయం, 2,016 తండాలకు డ్రైనేజీ సదుపాయం కల్పించామని మంత్రిగారు చెప్పారు. మిగిలిన తండాలకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల ప్రకారం సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. గిరిజన తండాలను, గిరిజన గూడేలను గ్రామ పంచాయితీ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఎస్టీ సబ్‌ప్లాన్‌లో నిధులు చాలా ఉన్నాయి. 1,756 తండాలు, గిరిజన గూడేలు గ్రామ

పంచాయితీ క్రిందకి వస్తాయి. దీనిని స్పెషల్ ప్రోగ్రామ్ క్రింద తీసుకొని, వచ్చే గ్రామపంచాయితీ ఎన్నికల సమయానికల్లా గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయితీ క్రిందకు తీసుకొస్తే త్రాగునీరు, బి.టి. రోడ్లు మొదలైన సదుపాయాలు ఏర్పడతాయని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, తండాలకు, పల్లెలకు బి.టి. రోడ్లను వేస్తున్నారు. అంతకు ముందు ఉన్న రోడ్లనే బి.టి. రోడ్లుగా మారుస్తున్నారు కానీ, ఎక్కడైతే టర్నింగులు తిరిగే చోట, గ్రామాలలో టూ-వీలర్స్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో పంచాయితీ రాజ్ రోడ్ల విషయంలో ఒక పాలసీని తీసుకురావాలని కోరుతున్నాను. రోడ్లను వెడల్పు చేయడంలో ఆర్ & బి మండల హెడ్ క్వార్టర్స్, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ మండలం నుంచి ఇంకొక మండలానికి వేసే రోడ్లన్ని కూడా మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ స్పెసిఫికేషన్స్ ప్రకారం పూర్తిగా ఎలక్ట్రానిక్ పేవర్‌తో మంచిగా చేస్తున్నారు. ఆ విషయంలో రోడ్ల వెడల్పు, డబుల్ రోడ్లు బాగా చేస్తున్నారు. పంచాయితీ రాజ్ రోడ్లు మాత్రం ఎక్కడైతే blind turnings ఉన్నాయో, ఆ రోడ్లను స్ట్రెయిట్ రోడ్లుగా చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మొదటి విడతలో 500ల జనాభా కలిగిన గిరిజన తండాలకు, గూడేలకు రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలంటే రూ.388 కోట్లు ఖర్చవుతుంది. దీనికి మొదట ప్రాధాన్యం ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాము. ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాను గానీ, పంచాయితీ రాజ్ ఫండ్స్ గానీ తండాలకు మొదట ప్రాధాన్యత ఇస్తూ వీటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా blind turnings ఎక్కడెక్కడ ఉన్నాయో సమాచారం తెలుసుకొని వాటి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి సరిచేయడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. డ్రైనేజీల అవసరం లేకుండా ఇతర పద్ధతులను కేరళ ఇతర రాష్ట్రాలవారు అనుసరిస్తున్నారు. ఆ పద్ధతులను సోకింగ్ పిట్స్, మ్యాజిక్ పిట్స్‌ను మనం కూడా అనుసరించాలనే ఆలోచనలో ఉన్నామని తెలియజేస్తున్నాము. తండాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, దాదాపు 500ల జనాభా కలిగిన గిరిజన తండాలకు, గూడేలకు రూ.388 కోట్లు ఖర్చు పెట్టి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్లు ఉన్నప్పుడు 500 జనాభా కలిగిన గిరిజన తండాలు, గూడేలు చాలా తక్కువగా ఉంటాయి. ఆ గిరిజనుల గూడేల సంఖ్య 300 వరకే వస్తున్నాయి. కనుక 250 జనాభా నిష్పత్తిగా తీసుకుంటే 1,750 తండాలు వచ్చే అవకాశాలున్నాయి. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే 500 జనాభా కాకుండా 250 జనాభా నిష్పత్తిగా తీసుకుంటే కొంచెం లాభం కలుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ విషయాన్ని పరిశీలన చేసి, ప్రాధాన్యం ఇస్తామని తెలియజేస్తున్నాను.

## పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణం

ప్రశ్న నెం. 1846(7)

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మరుగుదొడ్లు, వాష్‌రూమ్‌లు లేని ప్రభుత్వ పాఠశాలల సంఖ్య ఎంత?

ఆ) ప్రతి బాలికల ఉన్నత పాఠశాలలు వాష్‌రూమ్ సదుపాయాన్ని కలిగి ఉండాలని గౌరవ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఎప్పటిలోగా ఈ సదుపాయాల నిర్మాణాన్ని పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (విద్య)గారు (శ్రీ కడియం శ్రీహరి):- అ & ఇ) ప్రభుత్వ/ స్థానికసంస్థల పాఠశాలలో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా కనీసం ఒకమరుగుదొడ్డియూనిట్‌ను సమకూర్చేందుకు చర్యను చేపట్టడమయింది. అయితే కొన్ని పాఠశాలల్లో నిరంతర నీటి సదుపాయ కొరత వల్ల, మరుగుదొడ్లను పూర్తిగా వినియోగించడం లేదు.

ఆ) అవునండీ.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఈనాడు తెలంగాణ ప్రభుత్వం పిల్లల విద్య కోసం చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెడుతుంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి కూడా పాఠశాలల్లో టాయిలెట్లు లేవంటే బాధపడవలసిన విషయమని తెలియజేస్తున్నాను. విద్యార్థులలో, టీచర్లలో 50 శాతం స్త్రీలు ఉన్నారు. గ్రామ అభివృద్ధికి, ఇరిగేషన్

మొదలగు మౌలిక సదుపాయాల కోసం అనేక విధాలుగా ఖర్చు పెడుతున్నాం. దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రిగారితో మాట్లాడి రాబోయే సంవత్సరంలో ఖచ్చితంగా ప్రతి పాఠశాలలో బోరు, టాయిలెట్లు ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నాను. గ్రామాలలో ఇదివరకు ముళ్ల కంచెలు, పొదలు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అలాగే ఈ టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించి కొన్ని నిధులను కేటాయించాలని మన విద్యా శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సౌకర్యం లేకపోవడం వలన పిల్లలు, లేడీ టీచర్లు చాలా ఇబ్బందులకు, అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపితే టాయిలెట్ల సౌకర్యం లేదని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించే అవకాశాలున్నాయి. అంతేగాక ప్రభుత్వ పాఠశాలలో హాజరు తగ్గడానికి ఇది కూడా ఒక కారణమని తెలియజేస్తున్నాను. కాబట్టి రాబోయే సంవత్సరంలో ప్రతి పాఠశాలకు బోరు పంపు, సులబ్ టాయిలెట్ల లాగా విశాలమైన టాయిలెట్ల నిర్మాణాలు జరగాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, సరైన టాయిలెట్లు లేని పరిస్థితి ఉండటం చాలా దురదృష్టకరం. ఈ పరిస్థితి భారతదేశంలో మరియు తెలంగాణలో కూడా ఉంది. దీనిని మార్చవలసిన బాధ్యత మన మీద ఉంది. జూన్ నెలలో విద్యాశాఖ మంత్రిగారు ప్రతి జిల్లాలో ఎక్కడెక్కడ టాయిలెట్లు లేవు, వాటికి ఎటువంటి చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఎంఎల్ఏ, ఎంఎల్సీల మీటింగ్ పెట్టడం జరిగింది. వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు ఎన్ని పాఠశాలల్లో లేవు అంటే, వాటికి అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తతతో కూడిన సమాధానం ఇచ్చారు. అది అధికారులకు కరెక్ట్ కాదని భావిస్తున్నాను. వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు ఎన్ని పాఠశాలల్లో లేవు అని అడిగితే, వాటికి సంబంధించిన వివరాలు తెలుపలేదు. ఎప్పటి వరకు వాటిని పూర్తి చేయడం జరుగుతుందని అడిగితే, అవి పనిచేయడం లేదని చెప్పారు. కనీసం ప్రయత్నం చేస్తున్నామని కూడా చెప్పలేదు. అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏమిటో నాకు అర్థం కాలేదు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, అద్భుతమైన కృషి అనేది ఈ మధ్య కాలంలో జరిగింది. ఉన్న వాటిని బాగుచేసుకోవడం , కొత్త వాటిని నిర్మించుకోవడం కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ఎంఎల్ఏ, ఎంఎల్సీలు కూడా కొన్ని నిధులను ఇచ్చారు. గత సంవత్సరంలో ఎన్ని పాఠశాలలో టాయిలెట్లు నిర్మించడం జరిగింది, ఇంకా నిర్మించవలసినవి ఎన్ని ఉన్నాయి? ఒక సంవత్సరం లోపులో అన్నింటిని పూర్తి చేస్తామని ఉపముఖ్యమంత్రిగారు ప్రతి జిల్లా మీటింగ్‌లలో చెప్పడం జరిగింది. అవి ఎప్పటిలోగా పూర్తి అవుతాయని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**11.20 ఉ.** డా. ఆర్. భూపతిరెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్) : అధ్యక్షా, చాలా పాఠశాలల్లో మరుగు దొడ్ల సౌకర్యం లేదు. మరికొన్ని పాఠశాలల్లో అవి ఉన్నప్పటికీ, నీటి కొరత మూలంగా వాటి నిర్వహణ జరగడం లేదు. అందువల్ల అవి కూడా నిరుపయోగంగా ఉండిపోతున్నాయి. స్కావెంజర్లను కూడా నియమించ లేదు. పల్లెటూళ్లలో ఉండే పాఠశాలల్లో సిబ్బంది కొరతతో పాటు, ప్రహరీ గోడలు కూడా లేవు. ప్రభుత్వ పాఠశాలలను సరైన రీతిలో నిర్వహించాలంటే, వాటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలంటే, పిల్లలు తక్కువగా ఉండి, లేదా జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలలను ఇతర చోట్లకు మార్చినట్లయితే, వాటి నిర్వహణకు అవకాశం ఉంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై గౌరవ సభ్యులందరూ స్పందించడం చాలా సంతోషకరం. వారు క్షేత్రస్థాయికి వెళ్లి, అక్కడ పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించినట్లయితే మరింత బాగుంటుందని నా అభిప్రాయం. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు, మౌలిక వసతులు లేవు, ఫర్నీచర్ కొరత ఉంది అని చెప్పడం ఆనవాయితీగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రిగారు పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం జరిగింది. సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను మూసివేయడంగాని, మెర్జ్ చేయడం గాని చేయమని కొందరు గౌరవ సభ్యులు సూచించడం జరిగింది. ఆ రకంగా చేస్తే రాజకీయంగా కాని, ఇతరత్రాగాని గ్రామాల నుండి వ్యతిరేకత వస్తుంది. ఎన్‌రోల్‌మెంట్ తక్కువగా ఉన్న చోట రేషనలైజేషన్ గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ప్రధానంగా, గడిచిన రెండు సంవత్సరాలలో అన్ని పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణం జరిగింది. కాని దురదృష్టం ఏమిటంటే అక్కడ రన్నింగ్ వాటర్ లేకపోవడం వలన, స్కావెంజర్లుగాని, లేదా వాటిని మెయింటెయిన్ చేసేవారుగాని లేకపోవడం వలన వాటిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. అటువంటి స్కూళ్లకు సంబంధించిన సమాచారం మొత్తం సేకరించి, నేను గత సంవత్సరం SSA నుండి మరియు RMS నుండి ఫండ్స్‌ను మొబిలైజ్ చేసుకుని రూ.101 కోట్లను స్కూల్ గ్రాంట్ క్రింద, స్కూల్ మెయింటెనెన్స్ క్రింద ఇచ్చాము. హైస్కూళ్ళలో ఇద్దరు వర్కర్లను పెట్టుకోమని చెప్పాము, ప్రైమరీ మరియు అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో ఒక్క వర్కర్‌ను పెట్టుకోమని ఆదేశాలు ఇచ్చాము. ఆ వర్కర్ల ద్వారా టాయ్‌లెట్సు మెయిన్‌టెయిన్ చేయడము, పాఠశాలలను ఊడ్చడం, చెట్లు ఉంటే

వాటికి నీళ్లు పోయడము, రాత్రిపూట వాచ్‌మెన్ విధులు నిర్వర్తించడము వంటి విధులు చేయాలని మేము ఆదేశాలు కూడా జారీ చేశాము.

గౌరవ సభ్యులకు నా మనవి ఏమిటంటే మీరు మీ నియోజకవర్గంలో పాఠశాలల విజిట్‌కు వెళ్లినప్పుడు, మాకు హౌజ్‌లో మంత్రిగారు చెప్పారు– పాఠశాలకు గ్రాంట్లు రిలీజ్ చేశామని. మరి మీకు ఆ ఫండ్స్ వచ్చాయా, లేదా అని వారిని అడగండి. వస్తే వర్కర్లను పెట్టుకున్నారా, పెట్టుకోకపోతే ఎందుకు పెట్టుకోలేదని వారిని అడగండి. అక్కడ నేను చెప్పినట్లు జరగకపోతే ఆ విషయం నా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా తదుపరి చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా మరొక విషయాన్ని చాలా స్పష్టంగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. జూన్ 15, 2017 మేము డెడ్‌లైన్‌గా పెట్టుకున్నాము. గతంలో మాదిరిగా కాకుండా, ఆ తేదీనాటికి విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు, యూనిఫాం జూన్ 15నాటికి వారికి అందేవిధంగా చర్యలు తీసుకున్నాము. టెక్స్‌టైల్ మినిస్టర్ శ్రీ కె. రామారావుగారికి కూడా చాలా స్పష్టంగా చెప్పాము. బట్టల సప్లై ఏప్రిల్‌నాటికి మాకు అందాలి, మే చివరికి మొత్తం స్టిచింగ్ పూర్తి కావాలి, జూన్ 15వరకు మేము వాటిని పిల్లలకు అందజేయాలని ఒక షెడ్యూల్ తయారుచేశాము. అలాగే జూన్ 15నాటికి పాఠశాలల్లో 4,500 టాయ్‌లెట్లు రన్నింగ్‌వాటర్ లేకపోవడం వల్ల, నిరుపయోగంగా ఉన్నాయి. అటువంటి చోట్ల తొట్లు ఏర్పాటుచేసి, వాటిని ఉపయోగంలోకి వచ్చే విధంగా చర్యలు కూడా చేపట్టాము.

గౌరవసభ్యులందరికీ ఈ సందర్భంగా నేను హామీ ఇస్తున్నాను. జూన్ 15నాటికి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీతోపాటు, టాయ్‌లెట్లు ఫంక్షనింగ్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాము. దయచేసి నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే మీరు కొంత కొంత ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పాఠశాలలను విజిట్ చేయండి. మీరు చెప్పినట్లు చాలా పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ లేవు. ఫర్నీచర్ సమకూర్చడానికి కూడా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. మొన్న కలెక్టర్ల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పాఠశాలలకు అన్ని వసతులు కల్పించవలసిందిగా ఆదేశాలు జారీచేశారు. మొన్ననే కొత్తగా బడ్జెట్ కూడా కేటాయించారు. అది చూసుకుని, అన్ని వసతులు కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. పాఠశాలలకు మౌలిక వసతులు తప్పకుండా కల్పిస్తాము. ఈ ప్రయత్నంలో భాగంగానే గత సంవత్సరం నేను కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు, ఎంపిలకు ఒక లేఖ వ్రాశాను. మీరు మీ సిడిఎఫ్ నుండి ఒక కోటి రూపాయలు ఇవ్వండి, మేము ప్రభుత్వం నుండి మూడు కోట్ల రూపాయలు జత చేసి, మీరు ఐడెంటిఫై చేసిన పాఠశాలలకే మౌలిక వసతులు కల్పిస్తామని ప్రజాప్రతినిధులను కోరడం జరిగింది. కేవలం 25 మంది ప్రజాప్రతినిధులు మాత్రమే ఇందుకు స్పందించారు. మిగతావాళ్లెవరూ రెస్పాండ్ కాలేదు. ఈ సంవత్సరం కూడా ఆ స్కీంను కొనసాగించాలనుకుంటున్నాము. వచ్చే ఏప్రిల్ మొదటి వారంలో మీరు ఎంత కాంట్రిబ్యూట్ చేయాలి, ప్రభుత్వం ఎంత చేస్తుంది, పనులను ఏ రకంగా రేషనలైజ్ చేసుకోవాలి అనే అంశాల గురించి నేను మళ్లీ లేఖ రాయబోతున్నాను. కాబట్టి స్కూల్స్‌ను పటిష్టం చేయాలంటే మీ అందరి సహకారం చాలా అవసరం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాదు, పాఠశాలల గురించి వచ్చే విమర్శల గురించి సమర్థవంతంగా సమాధానం చెప్పే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, మంత్రిగారికి ఒక పాజిటివ్ సజెషన్ ఏమిటంటే గతంలో శాసనసభ్యులకు లేఖలు రాశానని ఉపముఖ్యమంత్రిగారు చెప్పినారు. పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం కూడా కొంత డబ్బుని ఇస్తుందని చెప్పారు. కాని అది కరెక్టుగా పబ్లిసిటీ కాలేదు. దయచేసి కలెక్టర్లకు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇవ్వండి. 20 శాతం శాసనసభ్యులు ఫండ్ ఇస్తే, మిగిలిన 80 శాతం నరేగా (NREGA) ఫండ్స్‌నుంచి శాంక్షన్ చేస్తామన్నారు. అదే రీతిలో 30 శాతం ప్రజాప్రతినిధులు కాంట్రిబ్యూట్ చేస్తే, మిగిలిన 70 శాతం ప్రభుత్వం భరిస్తుందని క్లియర్‌గా ఆర్డర్సు ఇవ్వండి. అప్పుడు జిల్లాలో ఉన్న అన్ని స్కూల్స్‌కు డబ్బు అందే అవకాశం ఉంటుంది.

రెండవ అంశం మా జిల్లాలో మాచారెడ్డి మండలంలో బాలికల కొరకు నా డబ్బుతో పింక్ కలర్ టైల్స్‌తో మంచి టాయ్‌లెట్ కట్టించాను. కాని అది నిర్వహణకు నోచుకోవడం లేదు. అదికాకుండా, ప్రజలకు టాయ్‌లెట్లు లేవంటే, నా ఫండ్స్‌తో మరొక నాలుగు టాయ్‌లెట్స్ కట్టించాను. కాని సమస్య ఏమిటంటే మాకు ఇసుక దొరకడం లేదు. నేను ఎం.డి.వో. కి ఈ విషయమై ఒక లెటర్ రాశాను. వారేమో జాయింట్ కలెక్టర్‌కి రాయమన్నారు. ఇసుక కోసం 20–25 రోజుల నుండి ఫైల్ కలెక్టరేట్‌లో ఆఫీసర్ల మధ్యనే తిరుగుతున్నది. కొనడానికి బహిరంగంగా కూడా ఇసుక దొరకడం లేదు. ఇరవై రోజుల నుండి పని జరగడం లేదు. మేస్త్రీ కూడా దొరకడం లేదు. ప్రభుత్వ పనుల విషయంలో ఇసుక కొంచెం లిబరల్‌గా దొరికే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా అవసరమైన

డబ్బుని కలెక్టర్ల ఆధీనంలో పెట్టినట్లయితే పనులు వేగంగా జరుగుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారికి నేను గత సంవత్సరం కూడా లేఖ పంపాను. దానికి వారు రెస్పాండ్ కాలేదు. ఈ సంవత్సరం అవుతామంటున్నారు. చాలా సంతోషం. 20 శాతం ఫండ్ ఎమ్మెల్యే సిడిఎఫ్, 20 శాతం కలెక్టర్ల వద్ద ఉండే crucial balance, మిగిలిన 60 శాతం ప్రభుత్వం కాంట్రిబ్యూట్ చేసే విధంగా 60:40 రేషియోలో ఉండే విధంగా అందరికీ లెటర్లు రాస్తాము. ఇప్పుడు ఉన్న పాఠశాలల్లో చాలా మటుకు 50, 60 ఏళ్ల క్రితం కట్టినవి ఉన్నాయి. పల్లెటూళ్లలో అనేక పాఠశాలలు పెంకుటిళ్లలో నిర్వహింపబడుతున్నాయి. వాటి కొరకు పక్కా బిల్డింగులు కట్టవలసిన అవసరం ఉంది. చాలా స్కూళ్లకు కాంపౌండ్ వాల్ లేదు. అవసరమైన ఫర్నీచర్ కూడా లేదు. ఇవన్నీ కొంచెం ఖర్చుతో కూడిన పనులు. ఒకే సంవత్సరంలో అన్నీ సమకూర్చాలంటే అది సాధ్యమయ్యే పనికాదు. ఇంతకుముందు చెప్పినట్లుగా ఏప్రిల్ మొదటి వారంలో నేను లేఖలు వ్రాయబోతున్నాను. ఏ రకంగా పనులు ప్రయారటైజ్ చేసుకోవాలి, వేటికి ప్రాధాన్యం ఇవ్వాలి, ఎస్టిమేట్స్ ఎంత మొత్తానికి ఇవ్వాలి అనే విషయాలు వివరంగా రాస్తాను. ఒక కోటి రూపాయలు గౌరవ సభ్యుల వద్దనుండి, ఒక కోటి రూపాయలు జిల్లా కలెక్టరు నుండి, మిగిలిన మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి, ఈ విధంగా మొత్తం ఐదు కోట్ల రూపాయలను ప్రతి నియోజకవర్గంలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించుకునే విధంగా నేను సభ్యులందరికి ఉత్తరాలు రాస్తాను. అందుకు సహకరించవలసిందిగా గౌరవ సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను.

### ఎస్సీ మరియు ఎస్టీ ఔత్సాహికులకు నిధులు

ప్రశ్న నెం 1869(8)

శ్రీ ఎన్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2013-2014 సంవత్సరం నుండి ఎస్సీ, ఎస్టీ మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంజూరైన నిధులను ఇంకా విడుదల చేయవలసి ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎప్పటిలోగా సదరు నిధులను విడుదల చేయడమవుతుంది?

గౌరవనీయులు సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.తారకరామారావు):- అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.154.15 కోట్లను, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.95.51 కోట్లను విడుదల చేసింది. ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.106.28 కోట్లు, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.131.68 కోట్ల డిమాండు మిగులు ఉంది.

ఆ) 2017-18 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెటు క్రింద బకాయిల కోసం మిగులు ప్రోత్సాహకాల విడుదల చేపట్టడమవుతుంది.

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా అనేక చర్యలను తీసుకుంటూ, స్టాండప్ అప్ అనే ఒక కార్యక్రమం కూడా ఇటీవల ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వల్ల ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పరిశ్రమల స్థాపన విషయంలో ఎంతమటుకు లాభం పొందుతున్నారనేది ఒకటి, రెండవ అంశం గత మూడు సంవత్సరాలుగా ఎస్సీలకు బకాయిలు రావడం లేదని ఒక కంప్లయింట్ ఉన్నది. దానిని ఎప్పుడు విడుదల చేస్తారు? మరొక అంశం దీనికి సంబంధించిన బడ్జెటు కేటాయింపులు పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

SRI M.S. PRABHAKAR RAO: Sir, I would like to congratulate the Hon'ble Minister for I.T. for having taken the steps to encourage the SC and ST Entrepreneurs by issuing a GO Ms.No.29 in the year 2014, by directly lending financial assistance. But unfornately budget provision has not been made and no proper guidelines are issued in this regard. As such I would like to know by what time you will take action in this connection and also I request the Government that since the SC,ST Entrepreneurs are facing severe financial problems, the period of allotment of Units should be extended from two years to five years.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 29, 2014 నాడు టిఎస్-ప్రైడ్ పేరిట ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటివరకు SCP క్రింద 4,355 యూనిట్లకు, టిఎస్పి క్రింద 3092 యూనిట్లకు అనుమతులను ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కొన్ని ఇబ్బందులు

ఎదురవుతున్నాయి. సాధ్యమైనంత త్వరలో బకాయిలను విడుదల చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ప్రభాకర్‌రావుగారు అడిగారు కాల వ్యవధిని రెండు నుంచి ఐదు సంవత్సరాలకు పొడిగించే ప్రతిపాదన ఏదైనా ఉందా అని. డిక్కీ లాంటి సంస్థతో పలుమార్లు చర్చలు జరిపి, ఈ విధానాన్ని రూపొందించుకున్నాము. అందులో ఇన్వెస్ట్‌మెంటు సబ్సిడీ, పవర్ సబ్సిడీ వంటి వివరాలు చాలా ఉన్నాయి. రిజిస్ట్రేషన్ మీద ఇచ్చే సబ్సిడీగాని, రీయింబర్స్‌మెంట్ ఆన్ వ్యాట్ అని రకరకాల సబ్సిడీలను రూపొందించాము. కాకపోతే ultimate challenge is timely release. Timely release కనుక ఉంటే, యూనిట్‌ను రెండు సంవత్సరాలలో పూర్తి చేయడం అంత సమస్య కాదు. ఇప్పటినుండి timely releases ఉండే విధంగా చూసుకుంటూ, ఇంకొకవైపు వారు చేసిన సూచనను కూడా పరిశీలిస్తామని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.1858 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది.

### "రవాణా మండలి" ఏర్పాటు

ప్రశ్న నెం. 1871(10)

శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంక్షేమం కోసం రవాణా బోర్డును ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి) :– అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, ఆటోలు, లారీలు, ట్యాక్సీలు నడిపించేవారిలో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందినవారు ఉంటారు. వారి సంక్షేమం కొరకు ఒక బోర్డును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే రోడ్డు ప్రమాదాలు జరిగి, ఆ డ్రైవర్లు చనిపోతే, వారి కుటుంబం వీధిన పడుతుంది. కనీసం చావు ఖర్చులు కూడా భరించలేనంత పేద స్థితిలో వారి కుటుంబాలు ఉంటాయి. ఈ రోజు భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా సరే గృహ నిర్మాణం కొరకు రూ.10 లక్షల పైన ఖర్చు పెడితే, అందులోంచి 1 శాతం cess చెల్లించవలసి ఉంది. దాని వల్ల భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఖాతాలో కొన్ని వేల కోట్ల రూపాయల నిధి ఏర్పడింది. అదే విధంగా డ్రైవర్ల కొరకు ఒక బోర్డుని ఏర్పాటు చేసినట్లయితే, వారి సంక్షేమం గురించి ఒక మంచి పథకం తీసుకువచ్చినట్లు అవుతుంది. ప్రభుత్వం మీద ఎటువంటి ఆర్థిక భారం కూడా పడదు. ప్రయాణీకుల దగ్గర నుండి వన్ పర్సెంట్ సెస్ వసూలు చేసినట్లయితే కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఆ నిధుల నుండి డ్రైవర్ల పిల్లలకు స్కాలర్‌షిప్‌ల వంటివి ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఈ విధమైన సదుపాయాలు కల్పిస్తున్నది. కార్మికుల పిల్లలు పదవ తరగతిలో ఫస్ట్ క్లాసులో పాసయితే రూ.5,000 ఇస్తుంటారు. డ్రైవర్లు కూడా అంతే కష్టపడుతుంటారు. వారు రోజుకి 12 గంటలు పనిచేస్తుంటారు. మహారాష్ట్రలో ఈ విధంగా ట్యాక్సీ డ్రైవర్ల బోర్డు ఉన్నది. కాబట్టి మానవతా దృక్పథంతో మన దగ్గర కూడా ఇటువంటి బోర్డు ఏర్పాటుచేసి, డ్రైవర్ల సంక్షేమం గురించి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**11.40 ఉ.** శ్రీ పి. మహేందర్ రెడ్డి : ఎస్సీ, ఎస్టీ ట్యాక్సీ డ్రైవర్లకు సంబంధిత యాజమాన్యాలు ఇన్సూరెన్స్ చెల్లిస్తాయి. గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిశీలన చేస్తాం. ఆటో యజమానులకు ప్రభుత్వం వర్తింపజేసిన సంక్షేమ పథకాలను కూడా గౌరవ సభ్యులకు చెప్పాలి. జీ.ఓ.నెం.10(టిఆర్ అండ్ బి), తేది 16.10.2016 ద్వారా నాలుగు, ఐదు, ఆరు, ఏడు సీట్ల మూడు చక్రాల వాహనాలకు మూడు వేల జివిడబ్ల్యు సామర్థ్యం గల కాంట్రాక్ట్ ఆటోలు, గూడ్స్ ఆటోలకు వాహన పన్ను మినహాయింపులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 3.50లక్షల మంది ఆటో యజమానులకు ఈరకంగా ప్రయోజనం చేకూరింది. వారికి రూ.31.40కోట్ల పన్ను మినహాయింపుతోబాటు రూ.22.73కోట్ల పాత బకాయిలను మాఫీ చేశాం. మొత్తం వారికి రూ.54.22కోట్ల మాఫీ వర్తించింది. గ్రేటర్‌లో 1800 ఆటోలను నడుపడానికి నిరుద్యోగులకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. గుడుంబా అమ్ముకొని బతికే యువకులు మంచి మార్గంలో పయనించడానికి వాళ్లకి మూడు వందల ఆటోలకు పర్మిషన్ ఇచ్చామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : సభ్యులు రాములు నాయక్ అడిగింది డ్రైవర్ల గురించి. కానీ మీరు యజమానుల గురించి, ట్యాక్స్ మాఫీ చేశామని ఎక్కువగా చెప్పారు. ఓలో, ఊబర్ సంస్థలకు సంబంధించి వేల కార్లు ఉన్నాయి. ఆ ట్యాక్సీలు నడిపే డ్రైవర్ల సమస్య గురించి ఐ.టి. మంత్రిగారికి కూడా తెలుసు. ఆండ్రాయిడ్ ఫోను

సహాయంతో కారును బుక్ చేసుకొని ఎక్కడికి రమ్మంటే అక్కడికి వచ్చి తీసుకుపోతున్నారు. మంచి సదుపాయాలున్నాయి. అలాంటి ట్యాక్సీలు నడుపుతున్న డ్రైవర్లకు యజమానులు డబ్బులు ఇవ్వడం లేదని, యాక్సిడెంట్లు జరిగితే వైద్య ఖర్చులు ఇవ్వడం లేదని,చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ ఎమౌంటు ఇవ్వడం లేదని ఆ డ్రైవర్లంతా పెద్ద ఎత్తున ధర్నాలు చేశారు. ఈ సమస్యల గురించి తమరితో కూడా చర్చించినట్లుగా మేము పేపర్లలో చదివాము. ఈ డ్రైవర్ వృత్తిలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారే ఎక్కువగా ఉంటారు. ఈరోజు వేల సంఖ్యలో ప్రైవేటు ట్యాక్సీలు వచ్చాయి. ఆ ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు మీరు ప్రభుత్వపరంగా ఏవిధమైన ప్రొటెక్షన్ కల్పిస్తారు? లేబర్ యాక్టు క్రింద లేకపోతే ట్రాన్స్‌పోర్టు యాక్టు క్రింద వారికి ప్రొటెక్షన్ కల్పిస్తారా? వాళ్లకి యాక్సిడెంట్లు జరిగినపుడు, లేదా చనిపోతే ఆదుకోవడానికి, వాళ్లకి అవసరమైన ప్రొటెక్షన్ కల్పించడానికి ప్రభుత్వం ఏదైనా చట్టం చేయబోతోందా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ : సార్, పని చేసే ప్రభుత్వం ఇది, పని చేసే మంత్రి, నేను కాదనడం లేదు. ఈ డ్రైవర్లంతా అసంఘటిత కార్మికులు. ఒక బోర్డు ఏర్పాటు చేస్తే వాళ్లకి ఇయస్ఐ వర్తిస్తుంది. యాక్సిడెంట్లు అయినపుడు వైద్య చికిత్సలకు డబ్బులు లేక వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ట్యాక్సీ డ్రైవర్ల స్థితిగతులను నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను, నేనొక ట్రేడ్ యూనియన్ నాయకునిగా మీముందు వాళ్ల బాధలను వ్యక్తం చేస్తున్నాను. యాక్సిడెంట్లు జరిగినపుడు వైద్య చికిత్సలకు వాళ్ల కుటుంబ సభ్యుల దగ్గర డబ్బులుండవు. సంబంధిత యాజమాన్యం వీళ్లను పట్టించుకోదు. గుడుంబా అమ్ముకునే యువకులను మంచి మార్గంలో తేవడానికి 300 ఆటోలను ఇచ్చామని మంత్రిగారు చెప్పారు, ఓ.కె. మంచి పని చేశారు. రూ.5లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇస్తున్నారు. అలాగే ఒక ట్రాన్స్‌పోర్టు బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. వంద రూపాయల ఆటో బిల్లు మీద ప్రభుత్వం ఒక శాతం సెస్ విధిస్తే కొన్ని వేల కోట్లు జమ అవుతాయి. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ బోర్డు మాదిరిగా ట్రాన్స్‌పోర్టు బోర్డును కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్‌రెడ్డి: షబ్బీర్ అలీ గారు నేను చెప్పింది తప్పుగా అర్థం చేసుకున్నారు. ఆటోలు నడిపే పేద వారికి ఈ ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేసిందో నేను చెప్పాను. మహారాష్ట్రంలో ఏవిధంగానైతే ట్రాన్స్‌పోర్టు బోర్డు ఉందో అదే మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని సభ్యులు రాములు నాయక్ గారు కోరారు. మహారాష్ట్రలో ఏవిధంగా బోర్డు ఏర్పాటు చేశారు, ఏవిధంగా ఈ ఆటోలు నడిపే ఎస్సీ, ఎస్టీలకు సహాయం అందుతోందో తెలుసుకొని, బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఓలో, ఊబర్ యాజమాన్యాలతో చర్చించి, డ్రైవర్ల సమస్యను పరిష్కారం చేస్తాం, వారికి ఇబ్బంది కాకుండా చూస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: థ్యాంక్యూ సార్. టీ విరామం కొరకు సభను 15 నిమిషాలపాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.45 a.m. for tea break for 15 minutes)

**12.20 మ.** (తేనీటి విరామానంతరం సభ తిరిగి 12.28గం.లకు ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## II. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ

మిస్టర్ ఛైర్మన్ : గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాన చర్చలో భాగంగా చర్చను కంటిన్యూ చేస్తూ గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే కార్యక్రమంలో చర్చించడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం ఈ రాష్ట్ర ప్రభుత్వ చేతలకు నిలువుటద్దం. ప్రభుత్వం ఏమి చెప్పిందో ఆ విధంగా చేస్తున్న పనులను కొనియాడుతూ గవర్నర్ గారు ఉభయ సభల ముందు పెట్టే ప్రయత్నం చేశారు. ఎందుకో, ఏమో గతంలో పరిపాలించినటువంటి వారు, ఆ పరిపాలన సందర్భంగా వారు చేయలేనటువంటి అనేక పనుల్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తోంది. ఒకవేళ ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ప్రజల వద్దకు చేరుకున్నట్లయితే మా రాజకీయ భవిష్యత్తు ఉండదేమో అనే భయంతో కొందరు ఉన్నారు. లేదూ ఇవన్నీ తెలిసి కూడా చెవులుండి వినలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నటువంటి వారు మాత్రమే గవర్నర్ గారి ప్రసంగాన్ని విమర్శిస్తున్నారు.

ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందో, వాటినే అక్షరాలా నూటికి నూరు పాళ్లు ఏమాత్రం కూడా డీవియేట్ కాకుండా కార్యక్రమాలు చేస్తుందని గవర్నర్ గారు చెప్పడం జరిగింది. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ రాష్ట్రం ఈ రాష్ట్రం. దేశంలో ఉన్నటువంటి దాదాపు 28 రాష్ట్రాల

ముఖ్యమంత్రులు ఒక్కసారైనా తెలంగాణ రాష్ట్రం వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి రావాలనే ఆలోచనలో పడేసే సంక్షేమ రాష్ట్రం ఈ రాష్ట్రం. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ.4,728కోట్లు కేటాయించి 36లక్షల మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతోంది. ఈరోజు విమర్శిస్తున్న వారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి కేవలం 28లక్షల మందికి పింఛన్ల రూపంలో కేవలం రూ.834కోట్లు అందజేయడం జరిగింది. గవర్నర్ గారి ప్రసంగమంతా కూడా అవాస్తవమని మాట్లాడుతున్నటువంటి వారికి ఈ కార్యక్రమాలు కళ్లముందు కనిపించడం లేదా? ఇవి తెలిసికూడా అవాస్తవాలు చెప్తారనే ప్రయత్నం మీరు చేస్తున్నారా అని చెప్పి ఈ సందర్భంగా విమర్శిస్తున్నటువంటి వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తమకైతే మరీ చెప్పాల్సిన అవసరమే లేదు. ఉద్యమ నాయకుడిగా ఉన్నటువంటి సందర్భంలో 6, 7 సంవత్సరాలు చాలా దగ్గరగా ముఖ్యమంత్రి గారు ప్రతిరోజూ ఏమి చేస్తుంటారో చూసినటువంటి వ్యక్తి తమరు. వారు ప్రతిరోజు వేరే వ్యాపకం ఏమీ లేకుండా తెలంగాణ రాష్ట్రమే నా ధ్యేయమని చెప్పి దాదాపు 18 గంటలు తెలంగాణ కోసం మాత్రమే మాట్లాడే గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో మనం పని చేయడం జరిగింది. తెలంగాణాలో ఏమి జరగాలో, ఏమి జరిగితే తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందుతారో అది ఆలోచన చేసి తీసుకుంటున్న నిర్ణయాల పర్యవసానమే ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైనా పని చేయాలనుకుంటే దానిమీద సంపూర్ణమైన అవగాహనతో పని చేస్తారు. ఒకవేళ ఒక పెన్ను గురించి వారు మాట్లాడాలనుకుంటే దానిగురించి రోజంతా చర్చ చేస్తారు. ఈ పెన్నులో ఏముంది, ఇది వ్రాసే పెన్నే కదా అని ఊరుకోరు. ఈ పెన్ను ఎందుకు తయారు చేయబడ్డది, అసలు తయారు చేసింది ఎవరు? దీని నేపథ్యం ఏమిటీ? ఎక్కడినుండి వచ్చింది? ఇది రాతి యుగం నుండి వచ్చిందా మధ్య యుగం నుండి వచ్చిందా అని చర్చ చేసేటటువంటి వారు గౌరవ ముఖ్యమంత్రి గారు.

ఇంత గొప్ప కార్యక్రమాలు చేస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి వారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి, గవర్నర్ గారి ప్రసంగంలో ఏమీ లేదు, పసలేదు, అవాస్తవాలు మాట్లాడిస్తున్నారని మాట్లాడుతున్నారు. అవాస్తవాలు చెప్పింది నిజమే అయితే వారు ఆర్.టి.ఐ. చట్టం ద్వారా తెలుసుకోవచ్చు. ఒకవేళ అవాస్తవాలు ఏమైనా ఉంటే చెప్పాలని కోరుతున్నాను. ఒకవేళ అవాస్తవాలు రుజువు చేసినట్లయితే నేను దేనికైనా సిద్ధమని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎవరు చేయని విధంగా ఛాలెంజ్ చేసి, దమ్మున్న ముఖ్యమంత్రిగా ఈ దేశంలో నిలబడడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వారి జిల్లాకు వెళ్లాలంటే దాదాపు 160 కిలో మీటర్లు ప్రయాణించాలి. వారు ప్రయాణించే ప్రయాణ మార్గమధ్యలో ప్రతి పది కిలోమీటర్లకు ఒక్కొక్క ప్రాంతంలో జరుగుతున్నటువంటి పైప్‌లైన్ల పనులు వారికి కనిపించాలి. అదేవిధంగా గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, కామారెడ్డికి వెళ్లాలంటే దాదాపు 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. వారు ప్రయాణించే దారిలో కూడా ప్రతి ఐదు, పది కిలోమీటర్లకు మిషన్ కాకతీయ ద్వారా జరుగుతున్నటువంటి పనులను వారు గమనించి ఉండాలి. వారు తప్పనిసరిగా వాటిని చూసుకుంటూనే వెళ్లాలి. ఒకవేళవారు చూడలేదంటే వారు నిద్రపోయి ఉండాలి, అంతే తప్ప వేరే అవకాశం లేదు. ఎందుకంటే అటువంటి పరిస్థితి ఉంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కర్నె ప్రభాకర్ గారు చాలా కష్టపడేటువంటి వ్యక్తి, మాకు కూడా వారికి న్యాయం జరగాలనే ఉంది. ఇంకా ఏదైనా మాట్లాడితే బాగుంటుంది. మీకు జరగాల్సిన న్యాయం అయితే జరగలేదనే మేము అనుకుంటున్నాము. కానీ, మాట్లాడుతున్నప్పుడు మా పేర్లు ఉటంకించేటప్పుడు మేము రికార్డు స్ట్రెయిట్ చేసేందుకు మాకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కర్నె ప్రభాకర్ గారు మాట్లాడుతూ మా పేర్లు ఉటంకించారు. కానీ, గత సంవత్సరం ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ సిద్ధిపేట్, కామారెడ్డిలో డ్రింకింగ్ వాటర్ పరిస్థితి ఎలా ఉన్నదో, అదే పరిస్థితిని రాష్ట్రమంతా ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేయడం జరిగింది. నేను తీసుకువచ్చిన గోదావరి జలాలు రాష్ట్రానికంతా ఒక మాడల్ అని గౌరవ మంత్రివర్యులు శ్రీ కె. తారక రామారావు గారు తెలియజేయడం జరిగింది. దానికంటే ఏమి మాట్లాడినా అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నేను వారి పేర్లను ఊరికే ఉటంకించలేదు. దానికి కారణం ఉంది. మొన్న గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు గవర్నర్ గారి ప్రసంగాన్ని ఇనిషియేట్ చేస్తున్న సందర్భంలో గవర్నర్ గారితో అన్ని తప్పులు చదివించారు అనే మాటను దృష్టిలో పెట్టుకొని మాట్లాడడం జరిగింది. అలాగే గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన మాటలు దృష్టిలో పెట్టుకొని

ఈ రాష్ట్రంలో జరుగుతున్న అనేక కార్యక్రమాలు వారికి కనిపించాలనే ఏకైక ఉద్దేశంతో తప్పితే మరొకటి కాదు. ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే, సుధాకర్ రెడ్డి గారి 160 కిలోమీటర్ల ప్రయాణం గురించి ఎందుకు మాట్లాడానంటే, ఖమ్మం జిల్లాలోని 'తిరుమలాయ పల్లి' అనే మండలం వెనుకబడినటువంటి మండలం. నేను ఈ హౌజ్‌లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుంది. వచ్చినప్పటినుండి గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారి నోటినుండి తిరుమలాయ పల్లి మండలం వెనుబడినది అనే మాట మూడు, నాలుగు సందర్భాల్లో వినడం జరిగింది. అదే తిరుమలాయ పల్లి మండలానికి భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా నీరిచ్చిన ఘన చరిత్ర ఈ ప్రభుత్వానికి ఉందా, లేదా. అనే మాట గవర్నర్ గారు చెప్పారా? లేదా అనే విషయాన్ని చెప్పే ప్రయత్నంలో భాగంగానే వారి పేరు ఉటంకించడం జరిగింది తప్పితే మరొకటి కాదు.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ గారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

నేను తెలంగాణలో ఒక ఉద్యమ కారుడిగా, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన వ్యక్తిగా, ఉద్యమంలో 17 సంవత్సరాలుగా కెసిఆర్ గారితో పని చేసినటువంటి వ్యక్తిగా నాకు జరగాల్సినటువంటి న్యాయం జరిగింది. అత్యున్నతమైన ఈ సభలో నాకు సభ్యత్వం దొరికింది. అంతకన్న ఎక్కువ ఏమి అవసరం లేదు. కొత్తగా వారు చెప్పాల్సిన అవసరం కూడా ఏమీ లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తిరుమలాయ పల్లి మండలం చాలా వెనుకబడ్డది. ఖమ్మం జిల్లాలోని మిగతా ప్రాంతాలు కూడా అభివృద్ధి జరగాలి. భక్త రామదాసు ప్రాజెక్టు రికార్డు సమయంలో పూర్తి చేశామనే సమయంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారితో అయ్యా దీనికి allocation of the water ఎక్కడ నుండి ఇస్తున్నారు అని అడగడం జరిగింది. 5.5టిఎంసి కెపాసిటితో పాలేరు రిజర్వాయర్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. అర్జెంట్‌గా ప్రక్క రాష్ట్ర నీటి దోపిడీని నివారించి అందరం కలసి అలొకేషన్ సాధించుకుందామని చెప్పాను. అలొకేషన్ లేకుండా కట్టిన ప్రాజెక్టే భక్త రామదాసు ప్రాజెక్ట్. దాని గురించి డోల్ బాజే డోల్ అని ఎంతకని చెబుతారు.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఏలుబడిలో నిజంగానే ప్రాజెక్టులు కట్టి ఉంటే ఈరోజు మేము ఇక్కడ కూర్చునే వారం కాదు, వారు అక్కడ కూర్చునే వారు కాదు. వారు అక్కడ కూర్చునే పరిస్థితి వచ్చిందంటేనే ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పట్ల ప్రజలకు విశ్వాసం కలిగి, వారి దీవెనలతో 2014లో కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఏ ఒక్కరోజు కూడా రాజకీయాలకి అవకాశం ఇవ్వకుండా ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ సభ్యులున్నారా? తెలుగుదేశం పార్టీ సభ్యులున్నారా? టిఆర్ఎస్ పార్టీ సభ్యులున్నారా అనే ఆలోచన లేకుండా ప్రతి నియోజకవర్గాలలో ఈరోజు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

రోడ్లకు సంబంధించి ఒకసారి ఆలోచన చేసినట్లయితే డెభై సంవత్సరాల తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల హయాంలో వారి ఘనత ఏమిటంటే, 2527కిలోమీటర్ల రోడ్లు వారు వేస్తే. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేంద్ర ప్రభుత్వంతోనే కాకుండా రాష్ట్రం కూడా కలిపి దాదాపు 2,872కిలోమీటర్లకు తీసుకువచ్చిన ఘన చరిత్ర కలిగినటువంటి ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్లు అవుతుంది తప్ప, మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

12.40 మ. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు గవర్నర్ గారి చేత అవాస్తవాలు చెప్పించారని అంటున్నారో, అవి శుద్ధ అవాస్తవం. వారు ప్రజలను తప్పుదోవ పట్టించడానికే. మా రాజకీయ జీవితం చీకటిమయం అవుతుందని, ఒక భయంతో మాట్లాడుతున్నట్లు ఉందే తప్ప, మరొకటి కాదు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం 5 సంవత్సరాలలో మిషన్ కాకతీయ పేరుమీద దాదాపు 4,600 చెరువులని నిర్మించాలనే ఆలోచనతో, ఇప్పటికే 17,278 చెరువులను త్రవ్వించడం జరిగింది. మిషన్ కాకతీయ-1, మిషన్ కాకతీయ-2, అలాగే మిషన్ కాకతీయ-3 పనులు ఈరోజు నడుస్తున్నాయి. మొన్న కొంత ఆలస్యమైనప్పటికీ ఇవ్వాళ వర్షాలు పడడంతో చెరువులన్నీ జలకళతో నిండి ఉన్నాయి.

ఆనాడు సమైక్య రాష్ట్రంలో ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ సభ్యుల సాక్షిగానే ఒక కోటి రూపాయలను ఏ ఒక్క రోజు కూడా గంగ పుత్రులకు, ముదిరాజ్‌లకు పెట్టినటువంటి చరిత్ర లేదు అధ్యక్షా. వారు ఒక కోటి రూపాయాలను పెట్టి మను అనిపించారు. కానీ, ఈరోజు నష్టపోయినటువంటి గ్రామ ప్రాంతాలకు వికాసం ఉండాలనే ఉద్దేశంతో గంగపుత్రులు, ముదిరాజ్‌ల కోసం రూ.101 కోట్లు ఖర్చు పెట్టి, తద్వారా 50 కోట్ల చేప పిల్లలను చెరువులలోవేసి వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలపాల్సింది పోయి విమర్శిస్తే ఎట్లా అధ్యక్షా? విమర్శించేటప్పుడు ప్రజలు వ్యతిరేకిస్తారనేటటువంటి భావన వారికి ఉండాలని గుర్తు చేస్తున్నాను.

ఈరోజు ప్రభుత్వం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేయాలని ఎందుకు పూనుకున్నదంటే, కోటి ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని. 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' నుండి 'నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి' అనేటటువంటి పరిస్థితి రావాలని. తెలంగాణలో ఉన్నటువంటి కాళేశ్వరం, పాలమూరు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను

నిర్మించాలనే ప్రయత్నం చేస్తున్నాం. మా ప్రభుత్వం నీళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తుంటే, వారు ప్రతి ఒక్కరి చేత కేసులు వేయించి, హైకోర్టుకి వెళ్లి ఏదో ఒక స్టే తీసుకురావడం తద్వారా ఈ రాష్ట్ర అభివృద్ధి జరగకుండా, నీళ్లు రాకుండా, రైతులను ఆదుకోకుండా వారి ఆత్మహత్యలు పెరగాలని ఆలోచన చేస్తున్నారు. ఈరోజు వ్యవసాయం దండగ అని వారంటే, వ్యవసాయం పండుగ చేసే పద్ధతిలో మేము చేస్తుంటే, వారికి కన్నెర్ర అవుతోంది.

అధ్యక్షా. వారి ఉద్దేశ్యం ఏమిటంటే, ఇవ్వాళ ఈ ప్రభుత్వం కోటి ఎకరాలకు నీరందిస్తే, మమ్మల్ని ఎవరూ పట్టించుకోరనే భావనతో రాజకీయం చేస్తున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ముందు మాత్రమే సంక్షేమ పథకాలను ప్రజల ముందు పెడుతుంది. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ముందే ప్రాజెక్టుల కోసం ఏదో ఒక మాట చెప్పి, కొన్ని ఉపన్యాసాలు ఇచ్చి తద్వారా ఓట్లు వేయించుకొని మరచిపోయిన సందర్భాలున్నాయి. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనటువంటి అనేక విషయాలను కూడా ప్రజల ముందు పెట్టి, ప్రజలతోటి మన్ననలను పొందుతోంది. వారికి బాధ అనిపిస్తోంది. అందుకే వారు గవర్నర్ గారి ప్రసంగాన్ని విమర్శిస్తున్నారు. వారికి స్పష్టత లేకపోవొచ్చు, కానీ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోంది. అందుకు ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలే దానికి నిలువెత్తు సాక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

గత ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలున్నాయి. కాబట్టి నేను చెప్పేదేమంటే, ఇవ్వాళ గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి నేను చెబుతున్నటువంటి మాటలు, విషయాలు ప్రజల దగ్గరకు వెళితే కాంగ్రెస్ పార్టీ ఏమవుతుందనే భయంతో పదే పదే లేచి మాట్లాడితే ఫరవా లేదు.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం "దండగ" అని అనలేదని సుధాకర్ రెడ్డి గారు అంటున్నారు. అందుకు నేను కూడా ఏకీభవిస్తున్నాను. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ కూడా వ్యవసాయాన్ని పండుగ చేయలేదు. రైతులను ఆదుకునే ప్రయత్నం చేయలేదు. ఇవ్వాళ కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగ చేసే విధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున మేము కార్యక్రమాలు చేస్తున్నాం. కానీ దేశ ప్రజలు మాత్రం ఒకటి అనుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం దండగ అని అన్నదో, లేదో గాని దేశ ప్రజలు మాత్రం కాంగ్రెస్ దండగ అని అనుకున్నారు. ఆ రకంగానే ఫలితానిచ్చారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, అత్యున్నతమైనటువంటి స్థానంలో తమరి సాక్షిగా ఈ సభలో నిజాలు మాత్రమే మాట్లాడుతున్నాము. అవాస్తవాలు ఒక్కటి కూడా మాట్లాడడం లేదు. అది పుస్తక రూపంలో గవర్నర్ గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. తమరు నల్గొండ జిల్లాకి సంబంధించిన వారు. దాదాపు 100 కిలోమీటర్ల వరకు నల్గొండ జిల్లా మీది నుంచే వెళతారు. తమరికి తెలియనిది కాదు. ఇవ్వాళ ఫ్లోరోసిస్ వలన కాళ్లు, చేతుల వంకరతో ప్రపంచంలోనే ఫ్లోరోసిస్ బాధిత ప్రాంతంగా గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రంగా మారింది. అటువంటి ఘనకార్యం చేసిన వారు కూడా పదే పదే లేచి మాట్లాడితే, ఇబ్బందవుతుంది.

ఈరోజు మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో చౌటుప్పల్‌లో ఎక్కడైతే ఫ్లోరోసిస్ బాధ ఉందో, అక్కడ పైలాన్ ఏర్పాటు చేసి, ఈ సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోను నీళ్లు ఇవ్వాలని చిత్తశుద్ధితో, నిజాయితో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోంది. ఫలానా పని చేయకపోతే ప్రజలను ఓట్లు అడగమని చెప్పినటువంటి ముఖ్యమంత్రి, ధైర్యమున్న, దమ్మున్న ముఖ్యమంత్రి తమరికి ఎక్కడా కన్పించరు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ నాయకుడిగా ఉండి, తప్పకుండా ఈ పని చేస్తామని నమ్మకమున్నటువంటి, విశ్వాసమున్నటువంటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి మాత్రమే అది సాధ్యమవుతుంది. నిన్ననే చౌటుప్పల్‌లో మంత్రివర్యులు మా జగదీష్‌రెడ్డి గారి చేత సంబంధిత పనులు కూడా శంకుస్థాపన చేయించుకొని వచ్చాం. ఇవ్వాళ చెబుతున్న పనులు మాత్రమే చేస్తున్నాం, అవాస్తవాలు చేయడం లేదు.

ఇక్కడే మంత్రి వర్యులు కెటిఆర్ గారు ఉన్నారు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి సిరిసిల్ల, దుబ్బాక, భూదాన్ పోచంపల్లి, పుట్టపాక, సంస్థాన్ నారాయణపురంలో ఆనాడు కొన్ని వందల మంది చేనేత కార్మికులు మగ్గాలకే ఉరి వేసుకొని చనిపోతుంటే పట్టించుకోని సందర్భాలున్నాయి. మా రాష్ట్రపార్టీ అధ్యక్షునిగా ఆనాడు కెసిఆర్ గారు ఇంటింటికివెళ్లి భిక్షం ఎత్తుకొని, మా కార్యకర్తలందరూ కూడా జోలె పట్టి ఇంటింటికి పోయి పైసలు తీసుకొని మనిషికి రూ.50,000లు ఇచ్చి ఒక ఆత్మ స్థైర్యం కల్పించాం. ఆరోజు పార్టీ లేని నాడు చేసిన పనికి ఈరోజు ప్రభుత్వస్థానంలోకి వచ్చి ఈ కార్యక్రమాలు చేసే పనిలో ఉన్నాం.

ఈ మధ్యకాలంలో కెటిఆర్ గారు ఒకే ఒకమాటకు పిలుపునిస్తే, ఆ పిలుపుకు తెలంగాణే కాదు భారతదేశంలో ఉన్నటువంటి అనేక మంది అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి, వెనుకబడిన చేనేత వర్గాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగింది. చివరికి లండన్ బ్రిడ్జి దగ్గర ఇక్కడి నుంచి వెళ్లి ఎన్ఆర్ఐగా ఉన్నవాళ్లు అక్కడ చేనేత వస్త్రాలను ధరించి, తెలంగాణలో ఉన్నటువంటి చేనేత వారికి అండగా ఉంటామని ప్రతిస్పందించారు. కారణం ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే ఏ పనైనా గాని పేదవారికి సంబంధించిన పని అని, సంక్షేమ రంగానికి సంబంధించిన పని అని విశ్వాసంతో యావత్తు ప్రపంచంలో ఉన్నటువంటి ఎన్ఆర్ఐలు అందరికి తెలుసు కాబట్టే తెలంగాణలో అన్ని పనులకు మద్దతు తెలుపుతున్నారు.

గతంలో ఇదే సభలో మంత్రిగారు ఉన్నప్పుడు నూలుకు గాని, కలర్‌లకు గాని సబ్సిడీలు ఇవ్వమని నేను క్వశ్చన్ వేయడం జరిగింది. అదేవిధంగా వారు ఉత్పత్తి చేసిన వాటిని పూర్తి స్థాయిలో కొనుక్కోవాలని, చేనేత వస్త్రాలను ధరించాలని మాట్లాడినప్పుడు మంత్రిగారు ప్రతిస్పందించారు. దాంట్లో భాగంగానే ఇవ్వాళ గవర్నర్ గారి ప్రసంగంలో చేనేత వారిని ఆదుకుంటామని చెప్పడం జరిగింది. అదృష్టవశాత్తు గవర్నర్‌గారి ప్రసంగం తర్వాత బడ్జెట్ కూడా ప్రవేశపెట్టడం జరిగింది. చేనేత రంగాన్ని ఎట్లా ఆదుకుంటామో అందులో స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఈరోజు రాష్ట్రప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలన్నీ ప్రజలకు చేరుతున్నాయి. విస్మరణకు గురైన కులాల వారు మాకు కులమే లేదు, మా కుల వ్యవస్థే లేదు, మేము హైదరాబాద్‌లో కూలీలుగా మారతాం, బొంబాయిలో పని చేసుకోవడానికి పోతాం, దుబాయిలో కార్మికులుగా మారతామనే పరిస్థితుల నుంచి బ్యాక్ టు విలేజెస్ అనే పిలుపుతో కులాలన్ని కూడా తిరిగి పునరుద్ధరించాలనే ఆలోచనతో ప్రభుత్వం చేస్తున్నటువంటి పనిని మాత్రమే గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్ఫుటంగా చెప్పే ప్రయత్నం చేశారు.

ఇవ్వాళ గవర్నర్ గారు ప్రసంగించిన అనేక విషయాలు కొంతమందికి కంటగింపుగా ఉండొచ్చునేమో గాని, ప్రజలకు ఇంపుగా ఉన్నాయి. రాజకీయ కోణంతో ఎవరు ఏమి మాట్లాడినా , ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. తప్పకుండా గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గవర్నర్‌గారు చేసిన బడ్జెట్ ప్రసంగంపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గురించి గవర్నర్‌గారు ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్షాల వారు చెవులు ఉండి వినలేక వాకౌట్ చేసి మధ్యలో వెళ్లిపోవడం దురదృష్టకరమైన విషయం. 60 ఏళ్ల పాలనలో వారికి తెలియని విషయమా ఇది అని అడుగుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలు, ఆర్థికంగా, సామాజికంగా, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి సాయం అందించి వారిని పైకి తీసుకురావాలని మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు గుర్తించి సబ్బండ వర్గాల వారికి అనేక విధాలుగా బ్యాంకు రుణాలను, సబ్సిడీలను అందించడానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా ఉంది. గతంలో కాంగ్రెస్ పాలనలో ఉన్నప్పుడు ఏ రోజు వార్తాపత్రికలు తిరగేసినా 15 మంది రైతుల దాకా ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు కనిపించేవి. గత రెండున్నర సంవత్సరాల పాలనలో మీకు ఈ వార్తలు కనిపిస్తున్నాయా అని అడుగుతున్నాను. ఎన్నో రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి విడతల వారీగా రైతులకు రుణ మాఫీ చేసి రైతులు ఆనందంగా వ్యవసాయం చేయడానికి, తద్వారా గ్రామీణాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇవన్నీ కార్యక్రమంగా రూ.4,000 కోట్లను ఏ విధంగానైతే రైతులకు హామీ ఇచ్చామో, అది తూ.చ. తప్పకుండా పూర్తి చేయడం జరుగుతుంది.

ఇరిగేషన్ రంగం గురించి ఇవ్వాళ కాంగ్రెస్ వాళ్లు మాట్లాడారు. అయ్యా, వారు ఏ ప్రాజెక్టు పూర్తి కాకుండా, ల్యాండ్ అక్విజిషన్ పూర్తి కాకుండానే ఎన్నో సార్లు కోర్టులకు పోయారు. ఈరోజు కూడా మొదలు పెట్టిన ప్రాజెక్టులను ఆపడానికి విశ్వప్రయత్నాలు వారు చేస్తూనే ఉన్నారు. విషం కక్కుతూనే ఉన్నారు. వారి హయాంలో చేయలేదు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇరిగేషన్ మీద పనులు ప్రారంభించి, పనులు కొనసాగుతూ ఉంటే, వారు వేరే వాళ్లతో కోర్టులకు వెళ్లి ఆపు చేసిన విషయం వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. ఈ విధంగా ఎక్కడికి అక్కడే అడ్డుపడి పనులను ఆపుతున్నారు.

ఖమ్మం జిల్లాలో భక్తరామదాసు ప్రాజెక్టును 11 నెలల కాలంలో పూర్తి చేసి 64,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చిన పరిస్థితి ఉన్నదని వారందరూ గమనించాల్సిన విషయం. ఇవ్వాళ కాకతీయ మిషన్‌లో భాగంగా చెరువులను పూడిక తీయడం వల్ల, వర్షాలు పడడం వల్ల రైతుల ఆత్మహత్యలు తగ్గినాయి. సంక్షేమ రంగంలో చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి మనం తీసుకున్నటువంటి కార్యక్రమాల వల్ల అందరికి లబ్ధి చేకూరుతుంది. మత్స్యకారుల కోసం పెద్ద ఎత్తున

రూ.102 కోట్లు కేటాయించి వాళ్లకు మనోస్థైర్యం కల్పించి, ఆర్థికంగా పైకి రావడానికి కృషి చేస్తున్నాం.

అలాగే యాదవులకు, కుమ్మరులకు కూడా బ్యాంకుతో లింకేజి లేకుండా రేపు రాబోయే రోజులలో 4 లక్షల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.1.25 లక్షలు ఇవ్వాలని ఈ కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రిగారు చేపట్టడం జరిగింది. అట్టడుగున ఉన్నటువంటి అణగారిన వర్గాలు... మాకు అండగా ఈ ప్రభుత్వం ఉందని వారు నమ్మడం జరిగింది. ఈరోజు పెద్ద ఎత్తున ఇరిగేషన్‌కు రూ.25,000 కోట్లు కేటాయించడం జరిగింది. పెడితే పెళ్లి కోరుతున్నారు, పెట్టకపోతే చావు కోరే విధంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ విధానం ఉన్నది.

ఈరోజు మన రాష్ట్రంలో జరిగేటటువంటి సంక్షేమ రంగం ఏ రాష్ట్రంలో జరగడం లేదు. అలాగే మైనారిటీలకు ఇప్పటికే 71 రెసిడెన్షియల్ స్కూళ్లను ఓపెన్ చేయడం జరిగింది. అదేవిధంగా బిసిలకు 119 నియోజక వర్గాలుంటే, ఆ నియోజక వర్గాలకు రెసిడెన్షియల్‌స్కూళ్లను, అలాగే ఎస్సీ, ఎస్టీలకు కూడా 51 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నది. అంటే సామాన్యుడికి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.

అదేవిధంగా రోడ్ల విషయంలో చూసినట్లయితే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 22,500 కిలోమీటర్లు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 2,700 కిలోమీటర్ల రోడ్లను నిర్మించి ఈరోజు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉన్నది. అలాగే పంచాయితీరాజ్ రోడ్లు కూడా నిర్వీర్యమైపోతే, పోయిన బడ్జెట్‌లోనే దీనికి కేటాయించి ఆ రోడ్లను రెన్యువల్‌చేసి ఈరోజు రోడ్లను అద్భుతంగా తయారు చేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. అలాగే జాతీయ రహదారులను కూడా అన్ని జిల్లాలకు లింకు చేస్తూ, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ఏ రంగంలోనైనా అభివృద్ధి చేసుకుంటూ, అణగారిన వర్గాలను ముందుకు తీసుకు రావాలని ప్రయత్నం జరుగుతూ ఉంటే, ఇది అంకెల బడ్జెట్ అని వారు అంటున్నారు.

1.00 మ. వేసిన రోడ్లు, కట్టిన ప్రాజెక్టులు, చేతి వృత్తులవారికి ఇచ్చిన సబ్సిడీలు, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలు ఇవి ఏవి కాంగ్రెస్ పార్టీ వారికి కనపడటం లేదు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం బడ్జెట్‌లో కేటాయించనప్పటికీ ప్రణాళికేతర నిధులతో నిర్మాణాలు చేపడుతున్నాం. ఖమ్మం జిల్లాలో 1400ల రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాము. సభ్యులు షబ్బీర్ అలీగారు ఒకరోజు వస్తే వారికి అన్నింటిని చూపిస్తాము. నిర్మాణాలకు సంబంధించి కొంత మంది కాంట్రాక్టర్స్ ముందుకు రాకపోవడానికి కారణం కొంత అవగాహనా లోపం, ఇసుక లేదని, సిమెంట్ లేదని చెపుతున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇసుకను ఉచితంగా సరఫరా చేయడానికి, తక్కువ ధరకు సిమెంట్‌ను అందిస్తుండటంతో కాంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. ప్రారంభించిన ఇంటి నిర్మాణాలు చూడటానికి కూడా కాంగ్రెస్ పార్టీవారికి ఓపిక లేకపోతే ఎలా?

మొదట ఎస్సీ, ఎస్టీ వర్గాలకే పరిమితమైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను గత సంవత్సరం బీసీ కులాల వారికి, ఉన్నత వర్గాలలో ఉన్నటువంటి పేదవారికి కూడా వర్తించే విధంగా జీ.ఓ. ఇచ్చింది. గతంలో ఇచ్చే రూ.51,000 ఆర్థిక సహాయం సరిపోవడం లేదంటే దానిని రూ.75,116కు పెంచడం జరిగింది. గత ప్రభుత్వాలు ఒంటరి మహిళలను నిర్లక్ష్యం చేస్తే, తెలంగాణా ప్రభుత్వం వారికి ప్రతినెలా పింఛను రూ.1000ల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. త్రాగడానికి మంచినీరు అందించే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. ఏ వర్గాల వారిని నిర్లక్ష్యం చేసారని అడుగుతున్నాను.

చేనేత కార్మికులను ఆదుకోవాలని వారి కుమారుడైన శ్రీ కె.తారక రామారావుగారికి చేనేత శాఖను కేటాయించి, వారి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను జరిపిస్తున్నారు. ప్రతి సోమవారం నాడు చేనేత వస్త్రాలు ధరించే విధంగా ఆదేశాలు ఇచ్చి ఆ విధంగా చేనేత అమ్మకాలు జరిగేలా చూసి వారికి చేయూతనిస్తున్నారు. అదే విధంగా విత్తన భాండాగారంగా కూడా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దారు. ఒక్క వ్యవసాయ రంగమే కాకుండా విద్య, వైద్య అనేక రంగాలలో, అన్ని వర్గాల వారికి చేయూత నందిస్తున్న ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పినవి అన్నీ అబద్ధాలని ప్రతిపక్ష పార్టీలు అంటున్నాయి. పైన తెలిపిన కార్యక్రమాలలో ఏది అబద్ధమని నేను అడుగుతున్నాను. గవర్నర్ గారు చేసిన ప్రసంగంలో నూటికి నూరు శాతం చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల గురించి ప్రస్తావించినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

మిస్టర్ ఛైర్మన్‌: గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై జరుగుతున్న చర్చను శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌: అధ్యక్షా, తమరి దృష్టికి మరియు సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. గౌరవ

ముఖ్యమంత్రిగారు ఆనవాయితీ ప్రకారం వైండ్ అప్ కంటే ముందు హౌస్‌లో ఉండి, లీడర్ ఆఫ్ అపోజిషన్ ప్రసంగం ముగిసిన తరువాత సమాధానం ఇస్తే బాగుంటుంది. దయచేసి ఇప్పుడు లంచ్ బ్రేక్ ఇచ్చి ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత చర్చను కొనసాగిస్తే అది ప్రతిపక్షాల వారికి కూడా గౌరవంగా ఉంటుందని, సభ సాంప్రదాయాలను కూడా పాటించినట్లు ఉంటుందని నా మనవి.

శ్రీ కడియం శ్రీహరి: It is a collective responsibility of the Government as such it is the right of the Government to reply. చీఫ్ మినిస్టర్‌గారైనా లేదా ఏ మినిస్టర్ గారైనా సమాధానమివ్వవచ్చు. it is a collective responsibility. కాబట్టి ఇద్దరం ఉప ముఖ్యమంత్రులము, మంత్రులము ఉన్నాం, ఎల్ ఓపిగారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయి, వారు రాకపోతే ఇతర మంత్రులు సమాధానం చెబుతారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఆ విషయం నాకు కూడా తెలుసు.. ఇది పెద్దల సభ కాబట్టి ఇక్కడ ప్రశాంతంగా ఉంటుంది, మంచి డిబేట్స్ జరుగుతాయి కాబట్టి గతం నుండి కూడా అందరూ ముఖ్యమంత్రులు అలాగే వచ్చేవారు.

మిస్టర్ ఛైర్మన్: తప్పకుండా తమ మనోభావాలను ప్రభుత్వానికి తెలియజేస్తాము. చర్చ మధ్యలోనే ముఖ్యమంత్రిగారు రావచ్చు. ప్రతిరోజు జరిగే చర్చలు ప్రభుత్వం దృష్టికి వెళుతున్నాయి. చర్చను కొనసాగించండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మీ ఆదేశాలను పాటిస్తూ We will respect the Chair. My thanks to the Chair for having given me this opportunity to participate in the debate on the Motion of Thanks to the Governor's Address delivered on 10th March, 2017. Governor's address for fourth time since formation of the State of Telangana is a routine and repeated words of praising the Government. Let me tell you that the Governor's speech is missing many flagship programmes for Teangana. The people of Telangana are disappointed once again.

గత వారంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున సంబరాలు జరిపించింది. దానికి నేను అభినందిస్తున్నాను. 2011వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు చేసిన సర్వేలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభాలో 51 శాతం మహిళలు ఉన్నారు, వారికి సమస్యలు కూడా చాలా ఉన్నాయి. ముఖ్యమైన సమస్యలలో మొదటిది, మన రాష్ట్రంలోని 74 శాతం మహిళలకు నార్మల్ డెలివరీలు కావడం లేదు. డెలివరీల కోసం ఆపరేషన్లు చేసే మొట్టమొదటి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ప్రపంచంలో 82 శాతంతో బ్రెజిల్ దేశం మొదటి స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 48 శాతంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 74 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి. గవర్నమెంటు ఆసుపత్రులలో వసతులు లేని కారణంగా 40 శాతం మాత్రమే వస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల వారు డబ్బుల కొరకు ఆపరేషన్లు చేస్తున్నారు. World Health Organization నివేదిక ప్రకారం 15 శాతం ఆపరేషన్లు జరగవలసి ఉండగా, 74 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఇది గ్రామాల నుండి నగరాల వరకు విస్తరిస్తున్నది. నేను చెప్పేదేమంటే గవర్నమెంట్ ఆసుపత్రులలో వసతులను పెంచాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లోని హైకోర్టు ప్రక్కన నిజాం కాలం నుంచి ఉన్న స్త్రీల ప్రసూతి ఆసుపత్రి పాతది అయ్యింది. దాని ప్రక్కన ఉన్న హైకోర్టువారు తమకు స్థలం సరిపోవడం లేదని, ఆ స్థలం కావాలని ప్రజా ప్రతినిధులతో మాట్లాడి తీసుకొని, దాని బదులుగా పేట్లబుర్జులో స్థలం ఇస్తే 560 పడక గదుల ఆసుపత్రిని కట్టించడం జరిగింది. దాని ప్రక్కన ఉన్న PTO (Police Transport Organization) వారు 3 నుండి 4 ఎకరాలు ఇస్తామని కమిట్ అయ్యారు గాని, గత 5 సంవత్సరాల నుండి ఆ స్థలం ఇవ్వడం లేదు. ఆ స్థలం ఇస్తే ఇక్కడికి వచ్చిన పేషంట్లకు సరిపడ గదులు కట్టించి, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. తక్షణమే గౌరవ ముఖ్యమంత్రిగారు పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి ఆ స్థలాన్ని సేకరించి మెడికల్ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించాలని కోరుతున్నాను. అదే విధంగా కోఠి సుల్తాన్ బజార్‌లో ఉన్న ఆసుపత్రి యొక్క 165 పడకల నుండి 500 పడకల సామర్థ్యానికి పెంచాలని కోరుతున్నాను. నీలోఫర్ ఆసుపత్రిలో గల పడకల సామర్థ్యాన్ని పెంచాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఆసుపత్రులలో 40 శాతం సౌకర్యాలు కల్పిస్తున్నారు, దానిని 90 శాతం వరకు పెంచగలిగితే మహిళలకు చాలా తక్కువ ఖర్చుతో డెలివరీలు అవుతాయి మరియు ఆపరేషన్ల సంఖ్య తగ్గుతుందని తెలియజేస్తున్నాను.

2007, 2013వ సంవత్సరాలలో ఎంఎల్‌సీలలో ఒక సీటు ఉంటే ఒక్క మహిళ కూడా కంగ్రెస్ పార్టీ నుండి లేదు అని హైకమాండ్‌కి చెబితే వారు వెంటనే ఒక మహిళను నామినేటు చేశారు. ఆమే శ్రీమతి ఆకుల లలితగారు. వారి చేతిలో ఉన్న ఐదు ఎంఎల్‌సి సీట్లలో ఒకటి లేదా రెండు సీట్లు అయినా మహిళలకు ఇస్తే వారి గౌరవమే పెరుగుతుంది. 50 శాతం ఉన్న మహిళలకు వారిచ్చే గౌరవం ఇదేనా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా

అసెంబ్లీలో తక్కువగానే మహిళల సంఖ్య ఉంది. కౌన్సిల్‌లో ఒక్కరు కూడా లేరు. క్యాబినెట్‌లో 18 మంది మంత్రులు ఉన్నారు వారిలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరు. అసెంబ్లీలో కూడా చాలా తక్కువగానే సీట్లు మహిళలకు కేటాయించారు. 29 రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలలో కూడా చాలా తక్కువగా మహిళా మంత్రులు ఉన్నారు. కానీ ఒక్క మహిళా మంత్రి కూడా లేని రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను.

ایک انگلی آپ کسی کو دکھاتے تو چار انگلیاں آپ کی طرف آتے ہیں۔ ابھی ہمارے ایک ممبر بولے کہ آسمان کی طرف تھوکیں تو تھوک اپنے اوپر ہی گرتا ہے۔ آپ لوگ demand کرنے سے پہلے دیکھنا ہے کہ کیا ہمیں ہے آپ کو ابھی بھی ملتی ہے۔

వారికి అవకాశం ఉంది కాబట్టి క్యాబినెట్‌లో ఒక 4 బెర్తులు, కౌన్సిల్‌లోను మహిళలకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా లోకల్ బాడీస్ సీట్లలో 50 శాతం మహిళలు ఉన్నా కూడా సమయానికి డబ్బులు విడుదల కావడం లేదు. దానివల్ల మహిళలు రిజల్ట్ చూపించలేకపోతున్నారు. రాష్ట్రప్రభుత్వం అదనపు నిధులను పంపిణి చేయడం లేదు. కాబట్టి షెడ్యూల్ 73,74 ఆధారంగా ఏ అధికారాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందో

چھوٹا بجٹ ہے۔

అలాంటి అధికారం మహిళలకు రావడం లేదు. మహిళల సీట్ల కేటాయింపు కోసం గౌరవ సభ్యులందరూ ముఖ్యమంత్రిగారికి ఒక లేఖను సమర్పించాలని నేను కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకముందు సామాజిక తెలంగాణ రావాలి, సోషల్ ఇంజనీరింగ్ కావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పదేపదే తెలిపారు. ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కూడా అన్నారు. దానికి సంబంధించిన లేఖ కూడా నా దగ్గర ఉంది. సమగ్ర సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నారన్నారు. మన క్యాబినెట్‌లో 18మంది క్యాబినెట్ మంత్రులు ఉన్నారు. దానిలో 52 శాతం ప్రకారం బీసీలకు ఎన్ని సీట్లు ఇచ్చారు, 4 సీట్లు ఇచ్చారు. (గౌరవనీయులైన ఈటల రాజేందర్, టి. పద్మారావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జోగు రామన్న గార్లు ఉన్నారు.) అదేవిధంగా దళితులు 15 శాతం ఉన్నప్పటికీ, క్యాబినెట్‌లో ఒక్క డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మాత్రమే ఉన్నారు. అలాగే మైనార్టీలకు చెందిన ముస్లీమ్ మైనార్టీలకు చెందిన ఒకే ఒక్క సీటులో డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమ్మద్ మహమూద్ అలీగారు, అలాగే ట్రైబల్ సీట్ల విషయానికి వస్తే ఒక్క శ్రీ చందూలాల్ గారు మాత్రమే ఉన్నారు. ఓసీ సీట్లకి సంబంధించి ముఖ్యమంత్రితో సహా 11 మంది మంత్రులు ఉన్నారు. వారు (శ్రీ కె. చంద్ర శేఖర్‌రావు, కె. తారక రామారావు, హరీశ్‌రావు, జూపల్లి కృష్ణారావు, నాయిని నర్సింహారెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, పి. మహేందర్ రెడ్డి, జి. జగదీష్ రెడ్డి, ఎ. ఇంద్రకరణ్ రెడ్డి, డా. లక్ష్మారెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుగార్లు ఉన్నారు.)

1.20 మ. క్యాబినెట్‌లో ఓసిలకు ఎక్కువ బెర్తులు దక్కిన విషయం అందరికీ తెలుసు. కొత్త తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం గురించి గొప్పగా చెప్పారు. ఆ విషయంలో ఏం జరిగిందో ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మేము చెప్పేవాళ్లమే కాని, ఆత్మ పరిశీలన చేసుకోవలసింది ప్రభుత్వమే. కేవలం 15 శాతం ఉన్న ఓసిలకు 15 మంత్రిపదవులు దక్కినాయి.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు తల్చుకుంటే మహిళలకుగాని, బిసిలు, ఎస్సీ, ఎస్టీలకు మంత్రిపదవులు దక్కడం తేలిగ్గా జరిగిపోతుంది. రాజ్‌భవన్‌కి ఒక్క లెటర్ పంపిస్తే, గంటలో ప్రమాణస్వీకారం కూడా జరిగిపోతుంది. బిసి, ఎస్సీ, ఎస్టీల గురించి చర్చిస్తున్నప్పుడు వారిని కించపరచి మాట్లాడకూడదు.

(అంతరాయం)

మొన్న బడ్జెట్‌లో బిసిల కొరకు రూ.5,000 కోట్లు కేటాయించడం జరిగింది. అభినందిస్తున్నాము. 1.49 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.5,000 కోట్లు అంటే, 52 శాతం బిసిల జనాభాని బట్టి చూస్తే, వారి కొరకు కేటాయించిన బడ్జెటు కేవలం 3.5 శాతమే. ఆ మాత్రానికే విపరీతమైన ప్రచారం జరుగుతున్నది. గత ప్రభుత్వాలు చేసినదాని గురించి వద్దు. ఇది ఈ ప్రభుత్వానికి నాలుగవ బడ్జెటు. This is the fourth budget, not a new budget. కేవలం 3.5 శాతం ఇచ్చి, మత్స్యకారులకు చేపలు ఇచ్చినాము, యాదవులకు గొర్రెలు ఇచ్చినాం, ఎరుకులకు పందులు ఇచ్చాం అంటున్నారు. అర్హులైన వారికి ఇవ్వండి. కాదనం. కాని ఇంకా గొర్రెలు కాసుకుంటూ, బర్రెలు కాసుకుంటూ, ఆవులు కాసేందుకు, చేపలు పట్టేందుకు మాత్రమే వారిని పరిమితం చేస్తారా? వాళ్లు బాగా చదువుకుని ఐఎఎస్, ఐపిఎస్ కావద్దా?

(అంతరాయం)

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపైన చర్చ జరుగుతున్నది. ఆ విషయాన్ని మరిచిపోయి పెద్దలు ఎల్ఓపిగారు మాట్లాడుతున్నారు. బిసిలకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్లు కేటాయించినప్పటికీ, చేనేత రంగానికి 1,900 కోట్లు, కురుమ, యాదవులకు రూ.4,000 కోట్లు, రజక, నాయి బ్రాహ్మణులకు రూ.500 కోట్లు, ఈ రకంగా దాదాపు

రూ.10,000 కోట్లు, మొట్టమొదటిసారి బిసిల కొరకు కేటాయించడం జరిగింది. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ.1,000 కోట్ల కంటే ఎక్కువ కేటాయించలేదు. ఇప్పటి బిజెపి ప్రభుత్వం కూడా రూ.1215 కోట్లు మాత్రమే కేటాయించింది. కాని మన ప్రభుత్వం దేశంలోనే నెం.1 ప్రభుత్వంగా, సామాజిక తెలంగాణ అని ఏదైతే చెప్పామో దానికి అనుగుణంగానే కేటాయింపులు జరిగినాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నేను అనేది ఏమిటంటే బిసిలకు చెందిన వారు కూడా ఐఎఎస్, ఐపిఎస్ కావాలి, ఐఐటిల్లో చదువుకుని ఇంజనీర్లు కావాలి, పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలి. బీదవారి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయండి. దానితోపాటు వారిని విద్యావంతులుగా తయారు చేయండి.

ఇకపోతే ఫీ రీయింబర్స్‌మెంటు. ఈ పథకం వల్ల లక్షల మంది పిల్లలు చదువుకోగలుగుతున్నారు. మోస్ట్ బ్యాక్‌వర్డ్ పిల్లలను కూడా గుర్తించి, వారికి చదువులో ప్రోత్సాహం కల్పించి, కోటా ఇవ్వడం జరిగింది. నేను మంచిగా చేయమంటున్నాను. ఇవ్వవద్దని చెప్పడం లేదు. కాని వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దమని కోరుతున్నాను.

(అంతరాయం)

బీదవారి కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పెట్టాము. ఒక దళితుడైన రాజయ్యను మంత్రి పదవి నుండి తొలగించారు. కరప్షన్ ఆరోపణతో దళితుడిని కించపరచింది ఎవరు?

దళితులకు మూడు ఎకరాల భూమి విషయానికి వస్తే, ప్రభుత్వమే ఒప్పుకుంది కేవలం 3,671 కుటుంబాలకు మాత్రమే ఇవ్వగలిగామని. టార్గెటేమో ఆరు లక్షలు పెట్టుకున్నారు. బిసిల కొరకు ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ పెట్టండి. మోస్ట్ బ్యాక్‌వర్డ్ వర్గాల కొరకు కార్పొరేషన్ పెట్టినట్లే, వారి కోసం సబ్‌ప్లాన్ పెట్టండి. ఖర్చుకాని డబ్బుని క్యారీఫార్‌వర్డ్ చెయ్యండి. అసలు ఖర్చు కాకపోవడమే పెద్ద నేరంగా పెట్టి, అందుకు బాధ్యులను శిక్షించండి.

ఇక విద్యుత్ విషయానికి వస్తే గవర్నర్‌గారి ప్రసంగంలో ఇక్కడ మాట్లాడిన సభ్యులందరూ చాలా మాట్లాడినారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలలలోపే పవర్‌కట్స్ లేకుండా చేశామన్నారు. రైతులకు, ఇళ్లకు, పరిశ్రమలకు పవర్ బాగానే సప్లై చేసినారు. కాని అధ్యక్షా, నేను గతంలో పవర్ మినిస్టర్‌గా చేశాను. అప్పట్లో యూనిట్ రూ.14/-కి కొనాలన్నా దొరికేది కాదు. కాని ఈ రోజు దేశంలో 55,000 మెగావాట్ల పవర్ surplus ఉంది. ఆ నాడు మేము 1,55,000 మెగావాట్ల పవర్ ప్రాజెక్టులకు ఆ నాడు మేము అనుమతులు ఇచ్చాము. ఈ రోజు పవర్‌ను కొనేవాళ్లు లేక, పవర్‌ప్రాజెక్టులను మూసివేస్తున్నారు. అంత ఎక్కువ స్థాయిలో కరెంటు మనకు అందుబాటులో ఉన్నది. కాని ఈ ప్రభుత్వం చేస్తున్న ఏర్పాటు పర్మనెంటు కాదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నది. వాళ్లు ప్రారంభించిన మూడు ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. యాదాద్రిని 22 నెలల్లో పూర్తిచేస్తామంటే మేము ఇదే హౌజ్‌లో ఆ నాడు చెప్పినాము. 36 నెలలకంటే ముందు ఏ థర్మల్ స్టేషన్ పూర్తికాదు అని. లేదు, మేము పూర్తిచేస్తామన్నారు.ఇప్పటికి 33 నెలలు పూర్తయింది. ఇప్పటికీ అది ప్రారంభం కాలేదు. భద్రాద్రిని 4,400 మెగావాట్లతో మొదలుపెట్టారు. అలాగే మణుగూరు ప్రాజెక్టు. అక్కడా ఇంకా పనులు మొదలు కాలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. ఈ రన్నింగ్ కామెంటరీలు ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్: ఎల్ఓపిగారు మాట్లాడేటప్పుడు దయచేసి వినండి. ఎందుకంటే ప్రభుత్వంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంటుంది. దయచేసి సహకరించండి. ప్రతి విషయానికి అడ్డం తగిలితే వారు మాట్లాడ్డం కష్టం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ప్రాజెక్టులను త్వరలో పూర్తి చేయమంటున్నాము. మా అనుభవంతో చెబుతున్నాను. మినిమం 36 నెలలు కావాలి ఏ ప్రాజెక్టయినా ప్రారంభం కావాలంటే. అంతకంటే ముందు ఏ పవర్ ప్లాంటు పూర్తికాదు. ఇప్పుడు మొదలుపెట్టినా కూడా 2021 కంటే ముందు ఏ ప్రాజెక్టు ప్రారంభం కాదు. మేము 2005లో భూపాలపల్లిలో 500 మెగావాట్లకు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఫౌండేషన్ వేశాము. అది నేడు పూర్తయింది. రెండవది 2008లో మరో 500 మెగావాట్లకు ఫౌండేషన్ వేస్తే, ఈ ప్రభుత్వం ఆ పనులను వేగవంతం చేసింది. కాంగ్రెస్ హయాంలో ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టులే ఇవన్నీ. కాని ఇదంతా మాదే గొప్పతనమని చెప్పను. ఎందుకంటే ఇదంతా రొటీన్. కాని టిడిపి హయాంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించారు కాని, మన జెన్‌కోని ప్రోత్సహించలేదు. ఈ ప్రభుత్వం జెన్‌కో ద్వారా ఈ 33 నెలల కాలంలో ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేకపోయింది. ఈ విధంగా ప్రైవేటు సంస్థల నుండి విద్యుత్తును కొనుగోలు చేయడం వలన రూ.9,200 కోట్లు డిస్కంల మీద భారం పడింది. నేను వాస్తవం చెబుతున్నాను. ఇప్పుడు 9 గంటల విద్యుత్తును పంపిణీ చేస్తామంటున్నారు. దాని వల్ల ఇంకా భారం పెరుగుతుంది. కాబట్టి ఈ భారాన్ని ఏ విధంగా సర్దుబాటు చేస్తారు?

గవర్నమెంటు సబ్సిడీ ఇస్తుందా? ఎలాంటి క్లారిటీ లేదు. డిస్కంలు కుప్పకూలిపోతాయి. అభివృద్ధి ఆగిపోతుంది. ఐటి పరిశ్రమలు ఎక్కువగా వస్తున్నాయి.

ఇరిగేషన్‌కు చాలా కరెంటు అవసరమవుతుంది. డిస్కంలకు డబ్బులు ఎవరు చెల్లిస్తారు? ఈ రూ.9,500 కోట్లు ప్రజల మీద వేస్తారా, లేక ప్రభుత్వం భరిస్తుందా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే అమరవీరుల విషయం. వారు లేకపోతే తెలంగాణ వచ్చేదా?

(అంతరాయం)

వారి పేరు తీయగానే ఎందుకింత అల్లరి చేస్తున్నారు? అమరవీరుల గురించి మాట్లాడగానే ఎందుకయ్యా అంత జోష్? తెలంగాణకు వ్యతిరేకం చేసినవాళ్లు సగం మంది ఇక్కడ ఉన్నారు. మేము తెలంగాణ కొరకు పోరాడిన వాళ్లం.

(అంతరాయం)

తెలంగాణ అమరవీరుల సంఖ్య విషయంలో స్పష్టత లేదు. మొదట 1,500 అన్నారు. తరువాత 480 అన్నారు. రెండు లెక్కలు మీవే. అధికారంలోకి రాకముందు, వచ్చిన తరువాత రెండు రకాలుగా చెప్పారు. తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం, వ్యవసాయం చేసుకోవడానికి భూమి ఇస్తామన్నారు. ఉండటానికి ఇల్లు అన్నారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పారు. కొంతమందికి మాత్రం ఈ పది లక్షలు ఇచ్చినారు. కాని వారికి భూమిగాని, ఇల్లుగాని, ప్రభుత్వ ఉద్యోగంగాని ఇవ్వలేదని నేను తెలియజేస్తున్నాను.

ఇకపోతే friendly Government అన్నారు. అధ్యక్షా, మీరు ఎన్జీవో లీడర్‌గా ఉన్నారు. చాలా మంది ప్రభుత్వంలో పదవులు నిర్వహించినవారు ఇక్కడ ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. ఎల్‌ఓపిగారు బడ్జెటుకి సంబంధించిన అంశాలు ప్రస్తావిస్తున్నారు. ఎలాగూ బడ్జెట్‌పై చర్చ జరిగినప్పుడు వాటికి సమాధానం వస్తుంది కాబట్టి, ఇప్పుడు కేవలం గవర్నర్‌గారి ప్రసంగానికి పరిమితమై వారు మాట్లాడితే మనకు సమయం కలిసివస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఈ అంశం కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంది. మనందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు హైదరాబాద్‌లో ఉన్నప్పుడు రోజుకి ఇంత టైమని ప్రజాప్రతినిధుల కొరకు కేటాయించే విధానం గతంలో ఉండేది. విజయభాస్కర్ రెడ్డిగారు, రాజశేఖర్ రెడ్డిగారు, ఎన్.టి. రామారావుగారు, చంద్రబాబు నాయుడుగారు అందరూ ఏదో ఒక సమయాన్ని కేటాయించేవారు. ఎక్కువ మట్టుకు క్యాంప్ ఆఫీసులో మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల మధ్యనో, మూడు నుండి నాలుగు గంటల మధ్యనో ప్రజాప్రతినిధుల కొరకు సమయం కేటాయించేవారు. ఎక్కువ మట్టుకు రూలింగ్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రనిధులు కలిసేవారు. నియోజక వర్గ సమస్యలుగాని, ప్రజా సమస్యలుగాని ఆ సమయంలో ప్రస్తావించేవారు.

మాకు ఆ రకంగా అవకాశం దొరకడం లేదు. మేము ఎప్పుడన్నా ముఖ్యమంత్రిగారిని కలవడానికి వెళితే, టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వార్తలు వస్తాయి. ఆ పద్ధతులు వద్దు. ముఖ్యమంత్రిగారితో friendly గా మాట్లాడుకునే అవకాశం ఉండాలి. ఇది మనందరం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ. డిబేట్‌లో మేము కొన్ని మంచి సలహాలు చెప్పినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు స్వీకరించాలి. కేవలం పేపర్‌మీదనే కాకుండా, వాస్తవంగా కూడా friendly Government ఉండాలి. ప్రజా సమస్యల గురించి నేను ముఖ్యమంత్రిగారికి కనీసం ఒక డజను ఉత్తరాలు వ్రాసి ఉంటాను. కనీసం ఒక్కదానికైనా ప్రభుత్వం నుండి నాకు సమాధానం రాలేదు.

**1.40 మ.** శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : డిపార్టుమెంట్ల మీద, ఐ.టి. మీద, యన్‌ఆర్‌ఐ పాలసీ మీద, వక్ఫ్ బోర్డు మీద నా అనుభవాలతో సియంఓకి లెటర్స్ రాశాను. కానీ ఒకసారి మాత్రం సియం పేషీ నుంచి అక్నాలెడ్జ్‌మెంటు వచ్చింది. మీ విషయం సంబంధిత డిపార్టుమెంటుకి పంపామని అక్నాలెడ్జ్‌మెంటు వచ్చింది. As an Opposition Leader, నేను లెటర్స్ రాసి రెండు సంవత్సరాల పదకొండు నెలలు అయిపోయింది. నేను రాసిన పది, పన్నెండు లెటర్స్‌కి ఒక్క ఆన్సర్ కూడా రాలేదు. ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్నప్పుడు మేము రాసిన ఉత్తరాలకు యస్ అనో, నో అనో ఏదో ఒకటి చెప్పాలి కదా! డిపార్టుమెంటుకి పంపిస్తే డిపార్టుమెంటు నుంచి ఆన్సరైతే రావాలి కదా! ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్నప్పుడు ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వాళ్లయినా కానీ మంచి సజెషన్స్ ఇస్తే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ముస్లింలకు, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, ఇదే అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మేము దాన్ని వెల్‌కమ్ చేస్తున్నాం.

خوش آمدید کرتے ہیں ہم ان کو کہ 12% ریزرویشن دے رہے ہیں لیکن ہمارے تجربے کے حساب سے کیونکہ پانچ فیصد جب پانچ ہم نے دیا تو ہائی کورٹ میں جسٹس سدرشن ریڈی کی بنچ پر ہار گئے۔ پھر اس کے بعد جسٹس بلال نازکی کے بنچ پر ہار گئے۔ وہاں پر پانچ جسٹس تھے پھر اس کے بعد اپیل دعاوے کی بنچ پر ہار گئے ہم۔ پھر سپریم کورٹ کے اندر کے جی بالا کرشنا کے کیس کے اندر ہم کوٹے ملا تو ہم لوگ لڑتے ہوئے آئے۔ تو میں یہ کہنا چاہ رہا ہوں اور گورنمنٹ کے علم میں یہ لانا چاہ رہا ہوں کہ آپ صرف یہاں resolution کرکے مرکز کو بھیج کر ninth schedule میں amendment کرنے سے کچھ نہیں آنے والا ہے۔ کیونکہ already تین چار resolution یہاں ہاؤس میں ہو چکے ہیں۔ اسٹیٹ bifurcation کے بارے میں ہونے دو یا ہمارے سات منڈلوں کے بارے میں ہونے دو ایسے ہم نے کئی resolutions کئے ہیں۔ Resolution سے کچھ نہیں ہوتا ہے۔ میرا ایک suggestion ہے گورنمنٹ کو کہ آپ جیسے سدھیر کمیشن کے recommedations کو لگائے۔ اس کو بل بناؤ اور کیبنٹ بلاؤ۔ اسمبلی چل رہا ہے تو اسمبلی میں بل پاس کراؤ implementation شروع کرو۔ implement کرنے کے بعد ہائی کورٹ میں، سپریم کورٹ میں جب چیلنج ہوگا تو تب دیکھیں گے کیونکہ ninth schedule میں جیسے ہوا، تاملناڈو کے اندر ہائی کورٹ میں ہار گئی، گورنمنٹ سپریم کورٹ میں ہار گئی۔ پھر 1994 میں پی وی نرسمہا راؤ پرائم منسٹر تھے اور سیتارام کیسری سوشل جسٹس منسٹر تھے۔ ان کے recommedation پر پارلیمنٹ میں بل پاس ہوا تو آپ بھی وہی کام کرو۔ جب ninth schedule میں ڈالنا چاہ رہے ہیں آپ کہ ڈالو، ان کو tribal کو، تو آپ کو چاہئے پہلے یہیں بل پاس کرو۔ اسمبلی اور کونسل میں پاس کرائیے۔ Implementation شروع کروا دو۔ اس کے بعد پارلیمنٹ کو بھیجنے کی ہم کو اتنی ضرورت نہیں ہے۔ پارلیمنٹ کو جب جائے گا جب ہائی کورٹ میں چیلنج ہوگا، سپریم کورٹ میں چیلنج ہوگا۔ favour میں آتا یا against میں آتا۔ ابھی تو شادی نہیں ہوئی، بچہ ہوتا یا بچی ہوتی۔ جب دیکھیں گے جب کورٹ کا judgement کیا آتا ہے۔ اس کے بعد ہم اس کے بارے میں فیصلہ کریں گے۔ یہ میری اپنی رائے ہے۔ یہ کانگریس پارٹی کی رائے ہے۔

అలాగే మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించి ఇదే హౌస్‌లో చాలా చెప్పాం మనం. డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మహ్మూద్ అలీ సాబ్ సభలోనే ఉన్నారు. వక్ఫ్‌బోర్డు భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో, ముఖ్యంగా దర్గా హుస్సేన్‌షావలీ భూములు, ఐటి కంపెనీలకు ఇచ్చిన భూములు, ల్యాంకో భూములను వంద రోజులలో వాపసు తీసుకొస్తామన్నారు. వంద దినాలు కాదు కదా వెయ్యి దినాలు అయిపోయింది. ఈ భూములకు సంబంధించి సుప్రీంకోర్టులో జరుగుతున్న కేసుల్లో గవర్నమెంటు తరఫున, టియస్‌ఐఐసి నుంచి, రెవెన్యూ డిపార్టుమెంటు తరఫున సుప్రీంకోర్టులో పెద్ద పెద్ద అడ్వకేట్లు వక్ఫ్‌బోర్డుకి againstగా contest చేస్తున్నారు. గవర్నమెంటు తలచుకుంటే – వక్ఫ్‌బోర్డును, ఆ డిపార్టుమెంట్లను ఇక్కడే కూర్చోబెట్టి , ఎవరెవరి క్లెయిమ్స్ ఎలా ఉన్నాయో పరిశీలించి సెటిల్ చేయవచ్చు. కోట్లాది రూపాయలు సుప్రీంకోర్టు వ్యవహారాలకు ఖర్చు పెట్టడానికి బదులు ఈవిధంగా చేస్తే మీరు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుతాయి, ముస్లింలకు ల్యాండ్ దొరుకుతుంది. ఖాళీగా ఉన్న 800 ఎకరాలను వక్ఫ్‌బోర్డుకి ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. మిగిలిన వాటికి సంబంధించిన వివాదాలు ఎలా పరిష్కారం చేయాలో దాన్ని పాలసీగా పెట్టుకొని చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అగ్రికల్చర్ గ్రోత్ గురించి చెప్పారు. తాము పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని రైతులు మొత్తుకుంటున్నారు. ఈరోజు కూడా దినపత్రికలలో పెద్ద ఎత్తున న్యూస్ ఐటెమ్స్ వచ్చాయి. పత్తికి మాత్రమే రేటుంది. సోయాబీన్, మిర్చి, రెడ్‌గ్రామ్ తదితర వాటికి రేట్లే లేవు. మన రాష్ట్రంలో 64శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయదారులు ఈరోజు ఇబ్బందుల్లో ఉన్నారు. ముందు వర్షాలు లేక పంటలు పండలేదు. ఇప్పుడు పంటలు పండితే ధరలు రావడం లేదు. ఎవ్వరూ కొనుగోలు చేయడం లేదు. రైతులు ఖుషీగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుంది, ఎందుకంటే మనది వ్యవసాయక రాష్ట్రం. కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వం దృష్టిసారించి, రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పిస్తారని ఆశిస్తున్నాం. గతంలో ప్రభుత్వం చాలా పెద్ద పొరపాటు చేసింది. సోయాబీను వేసుకోండి, పత్తి వేసుకోవద్దని చెప్పారు. రైతులు ప్రభుత్వాన్ని నమ్మి పెద్ద ఎత్తున సోయాబీను వేసుకున్నారు. కానీ ఈరోజు సోయాబీను కొనుగోలు చేసే వాడే లేడు. ఈరోజు ఎవరైతే పత్తి వేసుకున్నారో వారికి క్వింటాలుకి రూ.5వేల నుంచి రూ.7వేల వరకు వస్తోంది, బ్రహ్మాండంగా ధరలున్నాయి. ప్రభుత్వం చెప్పిన దానికి విరుద్ధంగా చేసిన వాళ్లకి మంచి ధరలు వస్తున్నాయి. వ్యవసాయానికి సంబంధించి 2014-15 లో గ్రోత్ నెగెటివ్ ఉంది, 15-16లో 1.6శాతం మాత్రమే ఉంది.

టియస్-ఐపాస్ గురించి ప్రతి రోజూ మినిస్టర్ గారు చెబుతున్నారు. ఈరోజు కూడా క్వశ్చన్ అవర్‌లో మా డౌట్స్ క్లియర్ చేశారు. పెట్టుబడుల విషయంలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందనే వాస్తవం చెప్పారు. సిటీ డెవలప్‌మెంట్‌లో రెండో స్థానంలో ఉన్నాం కానీ పెట్టుబడుల విషయానికి వస్తే నాలుగో స్థానంలో ఉన్నామని మినిస్టర్‌గారు స్వయంగా చెప్పారు కాబట్టి దానిపై డిబేట్ అవసరం లేదు.

ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకం చాలా ముఖ్యమైనది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఈ స్కీముని వర్తింపజేశారు. ఈ సంవత్సరం నుంచి బిసి లకు కూడా వర్తింపజేస్తున్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లే విద్యార్థులకు ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చి పంపించారు. రెండో ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వలేదు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు రెండో ఇన్‌స్టాల్‌మెంటు కట్టే స్తోమత లేదు. ఇప్పుడు మేమేమి చేయాలని ఆ పిల్లలు అంటున్నారు. ఇంతకు ముందు పార్ట్‌టైము వర్క్ చేసుకొని స్టడీ ఖర్చులు వెళ్లదీసుకునేవాళ్లు. ఇప్పుడు

పని చేయడానికి వారికి అనుమతి లేదు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఇప్పటి వరకు సెకండ్ ఇన్‌స్టాల్‌మెంటు కట్టలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ పథకంలో రెండో విడత మొత్తాన్ని తక్షణమే ఇచ్చి వాళ్లను ఆదుకొని, వాళ్ల జీవితాలు బాగుపడేలా చూడాలని కోరుతున్నాను.

The ongoing 23 major and 13 medium irrigation projects కి సంబంధించిన పనుల్లో 80 శాతం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. మిగిలిన పనులు మీరు పూర్తి చేశారు, దాన్ని మేము కాదనడం లేదు. మేము ఎప్పుడూ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ప్రాజెక్టుల నిర్మాణం మా హయాములోనే జరిగిందనే విషయం మీకు తెలియంది కాదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి మొదలుపెడితే, శ్రీశైలం ప్రాజెక్టు, గుత్పా అలీసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులను మేము ఈ రాష్ట్రంలో నిర్మించాం. తెలంగాణాకి అన్ని విషయాలలో అన్యాయం జరిగిందంటూ అన్ని పార్టీలు పోరాటం చేశాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 1969 లో ఒక పెద్ద ఉద్యమం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అందరూ ఉద్యమించారు. దాన్ని మేము కాదనడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లోనే చెప్పారు. ఎవరు అంటున్నారయ్యా సోనియా గాంధీ గారు తెలంగాణా ఇవ్వలేదని? ఇవ్వలేదని అంటే అది తెలంగాణ సంస్కృతి కాదని అన్నారు. ఆమె తెలంగాణ ఇచ్చిందని ముఖ్యమంత్రిగారు ఇక్కడ ధైర్యంగా ఒప్పుకొన్నపుడు మాకు కూడా ధైర్యం వచ్చి, వాహ్! ముఖ్యమంత్రిగారు ఎంత నీతి, నిజాయితీగా చెప్పారని అనుకున్నాం. ఏదైనా అలాంటి ధైర్యంతో చెప్పాలి. ఎనర్జీ ఇచ్చారంటే అది ఎవరి ఇంటి సొమ్ము నుంచి ఇవ్వలేదు. ఆనాడు మేము గవర్నమెంటులో ఉన్నాం, మేము మొదలు పెట్టాం, దానికి మీరు ఫినిషింగ్ చేశారు.

80% گھوڑا بھاگ رہا ہے، finishing میں آپ لوگ لا لئے اس کو race course کی طرح۔ تو یہ مقابلہ ہے۔ اس مقابلہ میں آپ پاس کر لئے۔

ఇకపోతే మిషన్ భగీరథ. మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. పెద్ద ఎత్తున దీన్ని మనం తీసుకుంటున్నాం. ఉదాహరణకి కామారెడ్డి ప్రాజెక్టు తీసుకుంటే – 95 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నుంచి కామారెడ్డికి మూడు లిఫ్టులలో నీరు తీసుకొస్తున్నాం. 83కిలోమీటర్లు పంచాయతీరాజ్‌వాళ్లు, ఆ తర్వాత 12 కిలోమీటర్లు మున్సిపాలిటీ వాళ్లు తీసుకోవాలి. మున్సిపాలిటీ వాళ్లకి రూ.3కోట్ల ఎలక్ట్రిసిటీ బిల్లు వచ్చింది. బిల్లు కట్టనందున కరెంటు డిపార్టుమెంటు వాళ్లు నెలకి మూడు సార్లు కరెంటు కట్ చేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చులో పంచాయతీ రాజ్‌వాళ్లు ఎక్కడి వరకు కట్టాలి? మున్సిపల్ వాళ్లు ఎంతవరకు కట్టాలి?

بنانا آسان ہے، اس کو مینٹین کرنا، recurring charges کیا کرنا، اس کو maintanance کیا؟ کرنٹ کا بل کیا؟ فنڈ تو فری دے بول رہے ہیں ہم لوگ تو اس کے لئے جتنا پیسہ آج خرچ کر رہے ہیں، اس سے ڈبل ٹریل آپ کو ہر پانچ سال کو اس کے maintanance کے لئے پیسہ ہونا پڑتا۔ For example, کاماریڈی کا میں خود بول رہا ہوں کہ اب تین کروڑ باقی ہیں، Electricity Department کو کرنٹ کا بل۔ کون دیتا؟ یہ ڈپارٹمنٹ بولتا کہ 74 کلو میٹر تک ہی ہمارا ہے، باقی municipality کا ہے Municipality دیتا۔

మొత్తం ట్యాక్స్ వసూలు చేసి కట్టినా సరిపోదు, మాకు ఒక కోటి రూపాయలు మాత్రమే సెస్ వస్తుంది, మూడు కోట్ల ఎలక్ట్రిసిటీ బిల్లు ఎక్కడి నుంచి కట్టాలని మున్సిపల్‌వాళ్లు అంటున్నారు. ఇది చాలా పెద్ద సమస్యగా మారింది. కాబట్టి దీనికి బడ్జెటులో ప్రొవిజను పెట్టండి. Recurring charges, maintenance, electricity bill..... వీటన్నింటికీ బడ్జెటులో ప్రొవిజను పెట్టాలని కోరుతున్నాను.

హరిత హారం గురించి చాలా చెప్పారు. మొన్ననే ఫారెస్టు మినిస్టర్ జోగు రామన్న గారితో చెప్పాను, రామన్న గారూ, మీది మాది ఒకటే రోడ్డు, అది నేషనల్ హైవే-44 అని చెప్పాను. 2015లో గౌరవ ముఖ్యమంత్రిగారు పోతూ పోతూ కామారెడ్డి కాలేజీలో పదివేల చెట్లు పెట్టించారు. ఈరోజు వెయ్యి కూడా లేవు. మనం ఇద్దరమూ జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేద్దామని మంత్రిగారితో చెప్పాను. ముఖ్యమంత్రిగారు పెట్టించిన పదివేల చెట్ల పరిస్థితే ఈవిధంగా ఉంటే, వేరే చోట్ల హరిత హారం ఏ లెవెల్‌లో ఉందో ఒకసారి గమనించాలి. వాస్తవాలు గమనించండి, నేను విమర్శించడం లేదు. మొదటి రెండు సంవత్సరాలలో వర్షాలు లేవు. ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి. హరిత హారం క్రింద నాటి మొక్కల నిర్వహణ గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రోడ్ల డెవలప్‌మెంటు విషయంలో చాలా చెప్పారు. స్కైవేస్, ఫ్లైఓవర్స్ ఎప్పుడు వస్తాయో తెలియదు. ఈ మూడు సంవత్సరాలలో ఎక్కడా రాలేదు.

تو اس طریقہ سے آپ جو بھی آسمان سے زمین، زمین سے آسمان جہاں چاہے پھر او مگر ہماری یہ گزارش ہے کہ ابھی تک تین سال میں کہیں بھی جو مین چار روڈس ہیں آپ کے، حیدرآباد سے میڈچل سے ناگپور، عادل آباد جانے کا، ایک ہے آپ کا سدی پیٹ سے کریم نگر جانے کا، ایک ہے اوپل سے ورنگل جانے کا، ایک ہے وجے واڑہ روڈ، دوسرا ہے آپ کا کرنول روڈ، محبوب نگر روڈ، تو وہاں جانے کے لئے تو پہلے اس کے infrastructure کے لئے ابھی تک آپ کا ORR کا کیا ہوا، نہیں معلوم۔ ہم بتا رہے ہیں کہ ہمارے دور میں as an incharge Minister گورنمنٹ کی طرف سے 156 کلومیٹر کا ہم نے ORR بنایا، انڈیا میں سب بڑی اور بہترین روڈ۔ میڈچل کے پاس صرف دو کلومیٹر کا passage نہیں بنا سک رہے ہیں ہم تین سال کے اندر۔ کیونکہ سپریم کورٹ میں تھا، ابھی clear ہوا، مگر میں یہ بول رہا ہوں کہ ہم ایک ORR کو ملا نہیں سکے تین سال کے اندر۔ ہم تو صرف بتا رہے ہیں کہ ابھی آرہا ہے، آرہا ہے۔ کب آرہا ہے وہ؟ وہ آپ ہی سوچ لو، کیونکہ کل جواب آپ کو ہی دینا ہے۔ عوام یہ نہیں دیکھے گی کہ ہم یہاں بنادے، وہاں بنادے، ہم یہ بول رہے ہیں کہ حیدرآباد سے جانے کے لئے اور حیدرآباد کے اندر آنے کے لئے جو congested way ہے، اس مسئلہ کو ہم کیسے حل کریں گے؟

కెజి టు పిజి విషయానికి వస్తే – ఎవరన్నారయ్యా కెజి టు పిజి అని ఒకసారి ముఖ్యమంత్రిగారు అన్నారు. మీ మేనిఫెస్టోలోంచే అది పుట్టింది కాబట్టి అడిగాము. ప్రైమరీ లెవెల్‌లో రెసిడెన్షియల్ స్కూల్స్ స్టార్ట్ చేస్తే అది పిజి టు కెజి కాదు. పేద విద్యార్థులు చదువుకోవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంటు, రిజర్వేషన్ చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

హెల్త్ విషయంలో మనం అనుకున్న విధంగా సాధించడం లేదు. ఒక కొత్త హాస్పిటల్ కూడా తయారు కాలేదు. ఉస్మానియా ఆసుపత్రిలో పడకల సంఖ్యను డబుల్ చేస్తామన్నారు, ఇంతవరకు ఏమీ జరగలేదు. ఆ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కరప్షన్ విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. గతంలో మనం వినేవాళ్లం, రాయలసీమలో ఏ నియోజకవర్గానికి పోయినా ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లను భయపెడుతున్నారనే విషయాన్ని మనం వినే వాళ్లం. ఆ సంస్కృతి మన తెలంగాణాలో ఉండేది కాదు. కానీ ఈరోజు ఒక పని మొదలు పెట్టాలంటే పంచాయతీరాజ్, ఇరిగేషన్ డిపార్టుమెంట్ల ఇ.ఇ.లు, డి.ఇ.లు ఏమంటున్నారంటే – ఎమ్మెల్యే గారు చెబితేనే మీకు వర్క్ వస్తుందని అంటున్నారు. ఒక కొత్త సంస్కృతి తెలంగాణాలో వచ్చింది. ఇది వేరే చోట్ల ఉండేది కానీ మన దగ్గర మాత్రం లేకుండె. ఈవిషయంలో కొంత స్ట్రిక్ట్‌గా వ్యవహరించండి. ఏ నియోజకవర్గంలో ఈవిధంగా జరుగుతోందో మీ ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా కానీ, ప్రైవేటు ఆర్గనైజేషన్స్ ద్వారా గానీ సమాచారం తెప్పించుకొని చర్యలు తీసుకోండి. మూడు, నాలుగు లక్షల పనులు చేసే కాంట్రాక్టర్లకు కూడా పనులు ఇవ్వడం లేదు. ఒక పనికి సంబంధించి సంవత్సరం అయిపోయింది, ఎందుకంటే ఆ ఎమ్మెల్యేకి పర్సంటేజీ రాలేదు కాబట్టి ఆ పని ప్రారంభం కావడం లేదు. ఆ విషయంపై చూడాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు corruption free అంటున్నారు. కానీ నాకు దాంట్లో డౌటుంది. క్లియర్ చేయాలని కోరుతున్నాను. మీరు తెలంగాణ భవన్ కట్టారు. దీనికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో ఆ సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, టీ ఛానల్ ... ఈ ప్రాపర్టీస్ మీకు ఎక్కడి నుంచి వచ్చాయి, ఏ రూపంలో వచ్చాయి? ఏ రూపంలో వచ్చాయో సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి. ఇది కరప్షన్ కాదు, ఫలానా వాళ్లు మాకు చందాలు ఇచ్చారు, దాని వల్ల మాకు ఈ ప్రాపర్టీస్ వచ్చాయని చెప్పండి. 2003లో మీరు పార్టీ పెట్టినపుడు మీదగ్గర ఏమీ లేదు. ఈరోజు మీదగ్గర తెలంగాణ భవన్ ఉంది, ఒక టివి ఛానల్ ఉంది, ఒక తెలుగు పేపర్ ఉంది, ఒక ఇంగ్లీష్ పేపర్ ఉంది. కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సరాలలో అధిక భాగం అధికారంలో ఉన్నా ఒక్క గాంధీ భవన్ మాత్రమే దానికి ఉంది, అది కూడా కిరాయి బిల్డింగులోనే. మాదగ్గర ఇప్పటి వరకు ఒక పేపర్ లేదు, ఒక ఛానల్ లేదు, మాదగ్గర ఏదీ లేదు. మీ పార్టీ ప్రాపర్టీస్ విషయాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, మీమీద ఉన్న ఛార్జెస్‌ని తొలగించుకోవాలని కోరుతూ, on behalf of Congress Party, we oppose the Governor’s speech which is behind the truth and not reflecting the people’s issues. ఈ గవర్నర్ ప్రసంగంలో కేవలం repetition తప్ప ఏమీ లేదు. మేము బాధతో ఈ గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నాం. గవర్నర్ గారి ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు. నేను ఇచ్చిన సలహాలను గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని, వాటి మీద సరైన రిప్లై వస్తుందని మీద్వారా ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: థ్యాంక్యూ సర్. సభను 15 నిముషాల పాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.55 p.m. for 15 minutes)

2.20 మ. | (విరామానంతరం సభ తిరిగి 2.35గం.లకు ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## III. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరం

మిస్టర్ ఛైర్మన్ : గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు గౌరవనీయులైన రాష్ట్రముఖ్యమంత్రి గారు రిప్లై ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటటువంటి తీర్మానం ప్రతిపాదించబడి 17మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొనడం జరిగింది. గౌరవనీయులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, శ్రీ పురాణం సతీష్ కుమార్ గారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు, శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు, శ్రీ టి. భానుప్రసాద రావు గారు, శ్రీ వి. భూపాల్ రెడ్డి గారు, శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు గారు, శ్రీమతి ఆకుల లలిత గారు, డా.ఆర్. భూపతిరెడ్డి గారు, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు, శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, డా.మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు, శ్రీ కర్నె ప్రభాకర్ గారు, శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ గారు మరియు గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పాల్గొనడం జరిగింది. వారందరికీ కూడా వ్యక్తిగతంగా నా తరఫున, ప్రభుత్వం పక్షాన నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో గత రెండున్నర సంవత్సరాలుగా జరిగింది ఏమిటి? ప్రభుత్వం ఏ దిశలో ప్రయాణం చేస్తుంది? రాష్ట్రాన్ని ఏ దిశలో అభివృద్ధి పరచదలచుకున్నది అనే విషయాన్ని గవర్నర్ గారు తన ప్రసంగంలో ప్రస్తావించారు.

గవర్నర్ గారి ప్రసంగం అంటే బడ్జెట్ లాగా ఉండదు. ఒక broad out look of the Government ఉంటుంది తప్ప, బడ్జెట్ లాగా, అంకెలతో ఉండదు. ఇక్కడ అంకెలతో ఉండడం చాలా తక్కువ ఉంటుంది. It is the perspective of the Government. అది చాలా ప్రస్ఫుటంగా చెప్పినాము. ప్రతిపక్ష నాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు గవర్నర్ గారి ప్రసంగాన్ని కొంత నల్లిఫై చేయాలని ప్రయత్నం చేశారు. అక్కడి హౌస్ లో కూడా నేను అదే మాటలు విన్నాను.

2.40 ఏదైనా విషయం చెబితే ప్రజలు నమ్మే విధంగా ఉండాలి,
మ. పొంతన ఉండాలి, అతికినట్లు ఉండాలి. మాట్లాడవచ్చు కదాని ఏది పడితే అది మాట్లాడితే జనం నమ్ముతారనుకుంటే అది జరగదు అధ్యక్షా. జరిగే పని కాదు. ఎందుకంటే ప్రజలు చాలా నిశితంగా అన్నింటిని గమనిస్తూ ఉంటారు. పరిశీలిస్తూ ఉంటారు. అందులో ఈరోజు ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తరువాత నిమిషాల మీదనే కాకుండా సెకన్ల లోపల రాష్ట్రంలోని అన్ని మూలలకు విషయాలు చేరిపోతున్నాయి. ప్రజలకు తెలుస్తున్నాయి. ఇంతకుముందు షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, తామే కరెంటుని ఇచ్చామని ఒకటి, లేకపోతే దేశంలో మిగులు విద్యుత్తు ఉంది కాబట్టి మీరు సప్లై చేస్తున్నారని అన్నారు. ఎందుకండీ అంత బాధ? నాకు అర్థం కాదు. ఆనాడు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు కలిపి 30 ఏళ్లు ప్రజలను ఏడిపించారు. ఆ విషయం ప్రజలకు తెలియదా అధ్యక్షా. ఒక మంచి ప్రయత్నం జరిగింది. ఆ విషయాన్ని ఒప్పుకోవాలి.

ఒక గౌరవనీయమైన ప్రతిపక్ష పార్టీ చాలా హుందాగా, ఔన్నత్యంతో కూడుకున్నటువంటి మాట మాట్లాడాలి. జరిగిన దానిని ఒప్పుకోవాలి. ఇక్కడ మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ప్రజలు ఒప్పుకున్నారు. వారి అనుభవంలో ఉంది. కాబట్టి ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా fact remains a fact. ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వారు ఇంత సంకుచితంగా ఎందుకు మాట్లాడవలసిన అవసరం ఏర్పడుతుంది, దీనివల్ల ఏమి ఆశిస్తున్నారనేది కొద్దిగా ఇబ్బంది అనిపిస్తుంది.

గత సంవత్సరం ఇదే పార్టీ వాళ్లు ఏమి చెప్పారు అధ్యక్షా! కరవు ఉన్నది, మీరు చేయగలుగుతారా అని మాట్లాడారు. అధ్యక్షా, చాలా గర్వపడుతూ, సంతోష పడుతూ నేను చెబుతున్నాను. డెఫినెట్ గా మేము చాలా కష్టపడ్డాం. ట్రావెల్ చేసేటప్పుడు కూడా మానిటర్ చేయాలని నా ఇంట్లో ఉన్న ల్యాప్ టాప్, ఐపాడ్ లలో ఆన్ లైన్ పెట్టుకొని ప్రతి సెకండ్ మానిటర్ చేసేటటువంటి సిస్టం పెట్టుకున్నాను.

ఈ సంవత్సరం సమైక్య ఆంధ్రప్రదేశ్ లో వచ్చిన డిమాండు కంటే కూడా 300 మెగావాట్లు ఎక్కువ వచ్చింది. 9,300 మెగావాట్లకు చేరింది. ఇంకొక 700 మెగావాట్లు అదనంగా వచ్చినా సరే 10,000 మెగావాట్లు సప్లై చేయడానికి సిద్ధం చేసి ఉంచాం. ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలు అతి కీలకమైనవి. పంటలు వేయబడి, కలుపులు తీయబడి, నీళ్లను కూడా బాగా గుంజుతుంటాయి. ఎండలు పెరగడం వల్ల ఇబ్బంది. ఆల్ మోస్ట్ 10 వతేదీ ఏప్రిల్ వరకు కొన్ని మొక్కజొన్న పంటలు వగైరా అయిపోతాయి. మన విద్యుత్ శాఖ బాగా విజయవంతం అయింది. మనం వారిని అభినందించాలి. 30 ఏళ్ల గోస రైతులది, ప్రజలది. హైదరాబాద్ లో ఏ బట్టల షాపుకు పోయినా, షోరూమ్ కు పోయినా డీజిల్ పొగ, జనరేటర్ పొగే మనకు

స్వాగతం చెబుతుండేది. పవర్ ఇవ్వడం గొప్పతనం కాదని గౌరవనీయులు షబ్బీర్ అలీ గారు గుర్తించాలని నేను కోరుతున్నాను.

ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరు చేసే దుకాణాలన్నీ మూతపడిపోయాయి. కరెంటు మోటార్లు కాలిపోతే రిపేర్లు చేసే దుకాణాలన్నీ దివాలా తీసి చాలా వరకు మూతబడిపోయినాయి. It's not mere supplying of power, but it is supplying of high quality power. దానికోసం ఆలోచన కావాలి. వారు వెబ్‌సైట్ కూడా చూడవచ్చు. ఆ సైట్‌లో రియల్ టోటల్ డిమాండ్ ఉంటుంది. ఎంత షెడ్యూల్ చేసామనేది, రెండవది – ఎంత నిజంగా బర్న్ అవుతుందనేది, మూడు ఫిగర్లు కూడా మనకు కనబడుతుంటాయి. ఈ మధ్యనే దానికోసం కొత్త యాప్ కూడా డెవలప్ చేస్తున్నారు. నేను ఆదేశమివ్వడం కూడా జరిగింది.

మన రాష్ట్రంలోని 31 జిల్లాలలో ఏ ఏ జిల్లాలలో ఏ నిమిషంలో కరెంటు పోతుంది, ఏ జిల్లాలో ఎంత కరెంటు వాడకం జరుగుతున్నదనేది ఆన్‌లైన్‌లో చూసే అవకాశం త్వరలోనే వస్తుంది. దాన్ని ఒప్పుకోవడానికి కూడా సిద్ధంగా లేకపోతే మేము చేయగలిగింది ఏమి లేదు. Definitely it is the great victory of the Telangana Government for supplying quality power to all the sectors.

అధ్యక్షా, తెలంగాణ వచ్చే కొద్ది రోజులకు ముందు మిత్రులతో నేను ఢిల్లీలో ఉన్నాను. మన తెలుగు వార్తా పత్రికలు కూడా అక్కడికి వస్తాయని తమరికి తెలుసు. పేపర్లో ఫొటోలు చూసి ఏమవుతుందయ్యా, ఎటుపోతుంది ఈ రాష్ట్రం అని చెప్పి చాలా బాధపడి చర్చించాము. CII (Confederation of Indian Industry),FICCI ఇతర పారిశ్రామికవేత్తల యొక్క యూనియన్లు ఇందిరాపార్కు దగ్గర మాకు కరెంటు ఇవ్వండి, లేదా వేరే రాష్ట్రాలకు వెళ్లి పొమ్మంటారా అని అడుగుతున్నారు. ఆ పార్కు దగ్గర ధర్నాలు చేసిన ఫొటోలు ఇప్పటికీ ఉన్నాయి. వారు ఆ విధంగా మాట్లాడడం చూసి ఆరోజు మేము బాధ పడ్డాం. అవన్నీ దృష్టిలో ఉన్నాయి కాబట్టి 5,6 నెలల కాలంలోనే స్టెప్స్ తీసుకొని, గతంలో వారి ప్రభుత్వం అధికారులకు అప్పగించినట్లు, మేము అప్పగించి ఊరుకోలేదు అధ్యక్షా. అసలేంటి పరిస్థితి అని, పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలే వాట్సప్‌లో కొన్ని మెసేజ్‌లు పెడుతున్నారు.

త్వరలోనే 4 గంటలు పవర్ కట్ చేయబోతున్నారని కొంత తప్పుడు ప్రచారం కూడా చేస్తున్నారు. 4 గంటలు కాదు అధ్యక్షా, 4 సెకన్లు కూడా ఈ రాష్ట్రంలో పవర్ కట్ ఉండదు.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఆ గండం నుంచి తెలంగాణ రాష్ట్రం గట్టెక్కింది. అవశేష ఆంధ్రప్రదేశ్ కూడా సతాయించాలని చాలా ప్రయత్నం చేసింది. ఈ మధ్య కేంద్రం వైఖరిలో మార్పు వచ్చింది కానీ ఆ రోజున కేంద్రప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రధానమంత్రితో ఫిర్యాదు చేశాను. ఏమండీ , ఎంత అన్యాయం ఇది, మీరు ప్రేక్షక పాత్ర వహిస్తారా అని అడిగాము. But they didn't come to our rescue. ఒక 5 నెలలు కష్టమయింది. 6వ నెల నుంచి మనకు మనమే చేసుకుంటే ఈరోజు బ్రహ్మాండమైనటువంటి రిజల్టు వచ్చింది. అప్పులు చేయకపోతేనే ప్రోగ్రెస్ లేని గవర్నమెంటా అధ్యక్షా? It is the wisdom of economy. తెలివి కావాలి. ఆలోచించాలి. అప్పు లభించే అవకాశముండి అప్పు తెచ్చి అభివృద్ధి చేయకపోతే అది సన్నాసి ప్రభుత్వం క్రిందే లెక్క. అప్పులకు సంబంధించి మాట్లాడవలసి వస్తే, the richest country in the globe is America. ప్రపంచాన్ని శాసించే దేశం, హయ్యెస్ట్ అప్పున్న దేశం కూడా అమెరికానే. ఇది ఊరికే చెప్పే స్టోరీ కాదు. It's a fact. వాళ్ల జిడిపి ఎంత ఉందో, అంత అప్పు చేసే ఏకైక దేశం అమెరికా. మరి వారు మనకంటే తెలివిగల వారే కదా అధ్యక్షా, వాళ్లెందుకు అప్పు చేస్తున్నారు?

పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ మేము 60 ఏళ్లలో చేసిన తప్పులను, మీరు 2 ఏళ్లలో చేశారని అంటున్నారు. నేను మనవి చేసేదేమంటే, నాగార్జునసాగర్ ఒరిజినల్ ఎస్టిమేట్ కాస్ట్ రూ.92.00 కోట్లు. అదే నాగార్జున సాగర్ ఇవ్వాళ కట్టాలంటే రూ.92,000 కోట్లు కూడా సరిపోవు. ద్రవ్యోల్బణం, రూపాయి యొక్క విలువ ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే వారు చేసిన రూ.60,000 కోట్లు, ఇవ్వాళ రూ.6.00 లక్షల కోట్లకు సమానం. అప్పుడు రూపాయి విలువ ఎంత, ఇప్పుడు రూపాయి విలువ ఎంత, ఏమేమి జరిగింది ఇవన్నీ కూడా ఉన్నాయి. ప్రజలు కూడా చూస్తున్నారు.

ఇంకో విషయం ఏమిటంటే, the broad fiscal policy lies with the Government of India. ఖజానాకు, దేశ ఆర్థిక నియంత్రణకు సంబంధించినటువంటి వ్యవస్థ మొత్తం కేంద్ర ప్రభుత్వం దగ్గరే ఉంటుంది. Every State has to be in the foot-steps of Government of India only. We have to be alike the Government of India, but we can't be otherwise. కేంద్రప్రభుత్వ అడుగు జాడల్లోనే ఏ రాష్ట్రమైనా ఉండగలుగుతుంది తప్ప, దానికి భిన్నంగా ఉండలేము. ఇంకొక

విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. అప్పులు తీసుకోవడం ఒక్కటే ఉండదు, అప్పులు చెల్లిస్తూ ఉంటాం. ఈ సంవత్సరంలోనే మన ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారు శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారంగా, ఇక్కడ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మనం చెల్లించబోతున్న అప్పు రూ.20,000 కోట్లు. ఇది నిరంతర ప్రక్రియ. ఎంతెంత అప్పు మనకు అప్‌లోడ్ అవుతూ ఉంటుందో, మళ్లీ మనం అంత తీసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది.

అధ్యక్షా, నేను గర్వంగా మనవి చేస్తున్నాను. ఆర్థిక శాఖ వాళ్లు నేను చెబితే నమ్మలేదు. ఒక సందర్భంలో కూర్చొని మాట్లాడుతుంటే మీరు రూ.3,000, రూ.4,000 కోట్ల లోను తీసుకోండయ్యా అని చెబితే, బొంబాయికి వెళ్లి, మర్చెంట్ బ్యాంకు అని, ఈ బ్యాంకు, ఆ బ్యాంకు అని గింగిరాలు కొడుతున్నారు. ఇప్పుడున్న చీఫ్ సెక్రటరీ శ్రీ ఎస్.పి. సింగ్ అప్పుడు పంచాయితీ రాజ్ సెక్రటరీగా ఉంటే, మిషన్ భగీరథ కోసం డబ్బులు తీసుకోమంటే ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు వారు కొంచెం అటు ఇటు అవుతుంటే అలా కాదయ్యా బాబు, డైనమిక్‌గా అప్రోచ్ అవ్వమని చెబితే ఒక బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల వాళ్లు మనకు రూ.27,000 కోట్లు అప్పు ఇచ్చారు.

మనం ఏ పనులకోసం అప్పులు వాడుకోగలుగుతున్నామో, మనకు ఏ పద్ధతి అవసరముందో, ఆ పద్ధతిలో ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. అప్పులు ఎవరికి ఇస్తారండీ, పతేరా ఉన్న వారికే ఇస్తారు. పనికిమాలిన వారికి అప్పులు ఇవ్వరు.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఈ మధ్యన జరిగిన విషయం గౌరవ సభ్యులకు తెలియాలి. కొన్ని రాష్ట్రాలు అవలంభించిన తప్పుడు విధానాల వల్ల వాళ్ల యొక్క విద్యుత్ సంస్థలు దివాళా తీసాయి. రాజస్థాన్ కావొచ్చు, తమిళనాడు కావొచ్చు, వెస్ట్ బెంగాల్ కావొచ్చు లేదా ఇతర రాష్ట్రాలు కావొచ్చు. ఆ రాష్ట్రాలను ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం ఉదయ్ అనే పథకాన్ని తీసుకొచ్చింది. విద్యుత్ సంస్థలు సక్రమంగా పనిచేయాలంటే వాటిని అప్పుల నుంచి బెయిల్ అవుట్ చేయాలని తీసుకురావడం జరిగింది. అంటే వాటి యొక్క అప్పును రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం, దాంట్లో ఎఫ్ఆర్‌బిఎం లేకుండా అవకాశమిచ్చారు.

మన రాష్ట్రంలో విద్యుత్ సంస్థ రూ.12,000 కోట్లు అప్పులో ఉన్నది. అభివృద్ధి జరుగుతుందని చెప్పి దానిని మనం తీసేసుకున్నాం. విద్యుత్ లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. మన వైపు ఎవరూ చూడరు. పవర్ అనేది అంత ముఖ్యమైనది. కాబట్టి మన విద్యుత్ సంస్థలు దృఢంగా ఉండాలి. క్వాలిటీ పవర్ సప్లై ఇంకా పెరగాలంటే మాటలతో, ఉపన్యాసాలతో చెబితే సరిపోదు అధ్యక్షా. అవి క్లీన్‌గా ఉండాలని రూ.12,000 కోట్లను అప్పుగా మనం తీసుకున్నాం. దానికి బాండ్స్ రూపంలో అప్పు ఉన్న సంస్థలకు చెల్లించాలి కాబట్టి రిజర్వ్ బ్యాంక్ మనకు బాండ్స్ రిలీజ్ చేసింది. ఉదయ్ స్కీం క్రింద పెట్టిన బాండ్లు అన్ని రాష్ట్రాలతో కలిపి మనకు పెడతారు. మొన్ననే కొన్ని ప్రముఖమైన వార్తా పత్రికల్లో వచ్చింది. భారతదేశంలోని బ్యాంకులన్నీ క్యూ కట్టి, పోటీ పడి తెలంగాణ రాష్ట్రం యొక్క విద్యుత్ బాండ్లను కొనడం జరిగింది. రాష్ట్రం ఏవిధంగా ముందుకు పోతుందో అనడానికి ఇంతకంటే మించిన మాట ఇంకొకటి ఉండదు. దాన్ని కూడా మేము గమనించం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు అంటే, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. నేను వారిని నిందించదలచుకోలేదు. లోకం ఒప్పుకుంటే చాలు వారు ఒప్పుకుంటే ఏంది, ఒప్పుకోకపోతే ఏంది.

నా రాజకీయ జీవితంలో అధికార పార్టీలో ఉన్నాను, ప్రతిపక్ష పార్టీలోనూ ఉన్నాను. అసెంబ్లీలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా 80 నిమిషాలు మాట్లాడటం జరిగింది. నాకు అగ్రికల్చర్ సబ్జెక్ట్ ఇచ్చారు. అప్పుడు ఆలపాటి ధర్మారావు గారు స్పీకర్‌గా ఉన్నారు. నాకు మాట్లాడే సమయం 20 నిమిషాలే. నా తర్వాత ముగ్గురు సభ్యులు మాట్లాడే సమయాన్ని కలిపి మొత్తం 80 నిమిషాలు నాకు ఇచ్చిన తర్వాత అర్థగంట లేటుగా హౌస్ అడ్జర్న్ చేశారు. అంత సమయం ఇచ్చారు. కాని విమర్శలు చేయలేదు. ఒక కక్షపూర్వకంగా మాట్లాడినట్లు కాదు. ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజలు ఎలా నిర్ణయిస్తే అలా ఉంటుంది. ఆరోజు ప్రజలు రాష్ట్రాన్ని మా చేతులో పెడితే సేఫ్‌గా ఉంటుందనుకొని మాకు అప్పగించారు. అయిపోయింది. మళ్లీ ప్రతిపక్షాలు అర్జెంటుగా వారికి అధికారం కావాలంటే వారు ఇంకో 27 నెలలు ఆగాలి. అలా తొందరపడితే ఎట్లా అవుతుంది. మంచేదో, చెడేదో ప్రజలే నిర్ణయిస్తారు.

నాకు కొంచెం ఇబ్బంది ఎందుకు అనిపిస్తుందంటే, అమ్మ పెట్టదు, అడుక్కొని తిననివ్వదు అనేటట్లు ఉంది వ్యవహారం. వారు అధికారంలో ఉన్ననాడు చేయకపోయిరి, మేము చేస్తే విమర్శిస్తున్నారు. బాధకలిగేది ఎక్కడంటే బయట విమర్శిస్తున్నారు, హౌస్‌లో కూడా వ్యతిరేకంగా మాట్లాడతారు. అధ్యక్షా, మేము మూడు రకాలుగా చూసుకుంటున్నాం. ఒకటి – టియస్–ఐపాస్ పారిశ్రామిక విధానం తెచ్చినాం. ప్రపంచమే దానిని ప్రశంసిస్తూ ఉన్నది. కరెంటు

పరిస్థితి బాగు చేసుకున్నాం. ఇవ్వాళ పవర్ సర్ప్లస్ స్టేట్ దిశగా అడుగులు వేస్తున్నాం. ఆ సమస్య పరిష్కారమయింది. ఇక తెలంగాణకు ఆ బాధ రాదు, భవిష్యత్‌లో ఎటువంటి ధోకా ఉండదు.

అసెంబ్లీ, కౌన్సిల్‌సమావేశాలు జరుగుతున్నవంటే కొన్ని ఇష్యూస్ ముందుకు వచ్చేవి. అవన్నీ మేము స్విచ్ ఆఫ్ చేశాం. వరికంకులు తెచ్చుడూ, ఎండిపోయిన పంటలు తెచ్చుడూ ఇవన్నీ ఒక రీజన్ కింద ఉండేవి. అసెంబ్లీ సమావేశం అనగానే కరెంట్ లొల్లి, మంచినీళ్ల లొల్లి, ఎరువులు లేవని లొల్లి. ఎరువుల దుకాణం దగ్గర చెప్పుల లైను ఉండేది. విత్తనాలు దొరకడం లేదని లొల్లి. సబ్‌స్టేషన్ల దగ్గర లాఠీ ఛార్జీలు. ఇవన్నీ ఇప్పుడు ఒక దెబ్బతో స్విచ్ ఆఫ్ అయిపోయినవి. సొంత రాష్ట్రం మనకు వచ్చింది కాబట్టి మనమే పరిపాలించుకుంటున్నాం కాబట్టి ఆ సమస్యలన్నీ లేకుండా పోయినవి. ఇంకొక ఏడాది అయితే మనకు మంచినీళ్ల బాధే ఉండదు. మిషన్ భగీరథ పూర్తయితే, ప్రతిపక్షం వారికి ఆ సమస్య రానే రాదిక. పర్మనెంట్‌గా క్లోజ్ అవుతది.

(సభ్యుల హర్షధ్వానాలు)

దీని తర్వాత ఇరిగేషన్ ప్రాజెక్టులు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం కావాలంటే major input is water for irrigation. సమైక్య రాష్ట్రంలో 1300 టిఎంసిలు మనకు అలాట్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. దానికోసం పకడ్బందీ ప్రణాళికలు వేసుకొని అద్భుతంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలు పెట్టాము. బ్రహ్మాండంగా టేకప్ అయినాయి. బాధ కలిగేది ఎక్కడా అంటే, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయినటువంటి వాళ్లు 35, 36 కేసులు వేశారు. కేసులు వేసే విధానం ఎలా ఉంటుందండీ? ప్రాజెక్టులంటే ఫాస్ట్‌గా రావాలి, వీలైనంత తొందరగా తెచ్చుకోవాలని ప్రభుత్వానికి ఒక ఆదుర్దా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ వేసే కేసులు ఎట్లా ఉన్నాయంటే, టెక్నికల్ మ్యాటర్ తీసుకొని గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేస్తారు. అంటే కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులను అడ్డుకుంటున్నదని స్పష్టంగా అర్థమవుతోంది. ఒక టెక్నికల్ అంశం మీద పోయి, అడ్డుకుంటున్నారంటే, ఆపాలనే ప్రయత్నం కాకపోతే ఏందది? ఈ రాష్ట్రాన్ని కాంక్షించేవారు చేయాల్సిన పనేనా? ఇట్లా చేస్తారా? కానీ చేస్తున్నారు. అది ప్రజలకు కూడా అర్థమవుతోంది.

3.00 మ. అధ్యక్షా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసే దిశలో మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చి చూపిస్తాం. 90.75 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉండే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. అగ్ర వర్ణాల వారు 9.2 శాతం మాత్రమే ఉన్నారు. 90.75 శాతంలో బీసీలు సగం మంది ఉంటారు. వృత్తి పని చేసే వారిలో 100 శాతం బీసీ వర్గాల వారే ఉంటారు. వేరే కులానికి చెందిన వారు వృత్తి పనులలో తక్కువగా ఉంటారు. కొన్ని కులాలకు ఏ వృత్తి లేదు.

తెలంగాణలో సంపద పెరగాలి, సంపదను సృష్టించాలి. మనది కొత్త రాష్ట్రం కాబట్టి మనకు ఒక ప్రాతిపదిక లేదు. 2015 మార్చి నుండి 2016 మార్చి వరకు ఒక ప్రాతిపదికను తయారు చేసుకున్నాం. లాభాలు, నష్టాలు, పెరుగుదల, తరుగుదల మొదలైనవన్ని తెలియాలంటే ఆరు నెలలు వేచి చూడాలి. Character of the State and trend of the State. ఆ విధంగా నేను ఆరు నెలలు వేచి చూసాను. చాల సంతోషంగా, గర్వంగా చెబుతున్నదేమంటే 21 శాతం గ్రోత్ వచ్చి ఇండియాలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ గ్రోత్ ఎలా వస్తుందంటే మన రెవెన్యూ ఆదాయం ద్వారా వస్తుంది. వాటిని State Owned Tax Revenue (SOTR) అని, State Owned Non-tax Revenue (SOR) అని, రెండింటిని కలిపి State Own Revenue అంటారు. SORలో 21 శాతం గ్రోత్ వచ్చింది. అదే సమయంలో అనుకోకుండా పాత నోట్ల రద్దు కార్యక్రమం జరిగింది. Probably, I was the first person to speak to the Prime Minister. ఆ సమయంలో నేను ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి 31 జిల్లాలను ఏర్పాటు చేసుకున్నానని, రియల్ ఎస్టేట్‌కి భూమ్ వచ్చిందని చాలా సంతోషంగా ఉన్నానని తెలిపాను.

آپ نے میری ناک تو کٹوا دی۔ کیا ہوا بھائی؟ ہو رہا ہے کیا ہوا بھائی؟ کون ناک کٹوا رہے؟

స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్‌లో వచ్చే ఆదాయం తగ్గిందని తెలిపాను. 21 శాతం గ్రోత్ వచ్చిందని పేపర్స్ చూపించాను. దానికి ఆయన పెద్దగా నవ్వి

بہت خوشی کی بات ہے۔

నా భూజం మీద సంతోషంగా తట్టారు. He patted me. గుజరాత్‌లో 11 శాతం గ్రోత్ కూడా దాటలేదు, నీకు ఇంత గ్రోత్ వచ్చిందంటే తెలంగాణ కోసం నువ్వు చేసిన పోరాటం చాలా గొప్పది, మీకు నిజంగానే ఆదాయం ఉంది, మీరు బాగుపడతారని అభినందించారు. నోట్ల రద్దు జరిగినప్పటికీ కూడా స్టాంప్స్ మరియు

రిజిస్ట్రేషన్‌లో కొంత, మోటారు వెహికల్ దానిలో కొంత ఆదాయం తగ్గింది తప్ప మిగతా రెవెన్యూ తగ్గలేదు.

ఆ గ్రోత్ చూసుకున్న తరువాత ఇప్పుడు ఏం జరగాలి అనేది ఆలోచించాము. మంచి నీటి కొరతకు మిషన్ భగీరథ, చెరువుల పూడికతీత కొరకు మిషన్ కాకతీయ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కరెంటు సమస్యను ఇలా ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. టియస్-ఐపాస్ క్రింద పరిశ్రమల స్థాపన, ఐటీ రంగంలో ఎగుమతులు రూ.75 కోట్లు దాటింది. We are steeply and constantly growing. తెలంగాణలో అద్భుతమైన మానవ వనరులున్నాయి. నేను కలెక్టర్ల, అధికారుల మీటింగ్ పెట్టి మీ మీ ప్రాంతాలలో ఉన్న tap your local resources మానవ వనరులు ఏమిటి అని, వాటిని కొలవండి అంటే వారికి అర్థం కాలేదు. తెలంగాణలో 30 లక్షల మంది యాదవ సోదరులు, 40 లక్షల మంది మత్స్యకారులు, ముదిరాజులు ఉన్నారు. అద్భుతమైన సంపదను సృష్టించగల సామర్థ్యం వారికి ఉంది. రెండు సంవత్సరాలలో 4 లక్షల యాదవుల కుటుంబాలకు 88 లక్షల గొర్రెలను బయట రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి వారికి ఇవ్వాలని నిర్ణయించాం. వారికి తెచ్చి ఇస్తే చాలు, చాలా అద్భుతంగా వాటిని పెంచగల నైపుణ్యం కలవారు వారిలో చాలా మంది ఉన్నారు. గ్రామాలలో రైతుల ఇంట్లో ఆడపిల్లలు పుడితే వారు యాదవులకు 5 గొర్రెలను ఇస్తారు. వారు ఆ పాప పెండ్లి వరకు 20 గొర్రెలు అ య్యేటట్లుగా పెంచి ఇస్తారు. ఆ గొర్రెలు ఇచ్చిన రైతు కొన్నాళ్ల తరువాత నా గొర్రెను చూపించమంటే 300 గొర్రెలలో మన గొర్రెలనే తెచ్చి చూపిస్తాడు. పెద్ద పెద్ద అధికారులు కూడా అలా చూపించలేరు. అటువంటి విద్య గల వారు యాదవులు.

గొర్రెలు రెండు సంవత్సరాలలో 3 సార్లు ఈనుతాయి. యానిమల్ హజ్బెండ్రీ డైరెక్టర్లను పిలిచి గొర్రెల సంఖ్య ఎంత ఉందని అడిగితే రాష్ట్రంలో 1.25 కోట్లు అని చెప్పారు. గత కాంగ్రెస్ కాలం నుండి వచ్చాయి ఆ లెక్కలు. SKS - Samagra Kutumba Surveyలో లెక్కలను తీసి చూస్తే వాస్తవంగా ఉన్న గొర్రెలు 44 లక్షలు. వాటిని ఇప్పుడు సుమారు 50 లక్షలుగా తీసుకొని, వాటికి అదనంగా 88 లక్షల గొర్రెలను కొంటే మొత్తం 1.33 కోట్ల గొర్రెలు అవుతాయి. వీటిని యాదవులకు ఇస్తే, రెండు సంవత్సరాల తరువాత వాటిని 4.50 కోట్లకు పెంచుతారు. ఈ అంచనాల కోసం గత ఆరు నెలల నుండి కృషి చేస్తున్నాము. దీని కోసం 276 మంది వెటర్నరీ గ్రాడ్యుయేట్స్, 1100 మంది డాక్టర్స్, 1100 సెంటర్స్‌ను ఏర్పాటు చేసాము. గొర్రెలు ఇచ్చి వాటికి కావలసిన సదుపాయాలను, మందులను, డాక్టర్స్‌ను అపాయింట్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్ ఏవరూ కూడా ఖాళీగా లేరు. నట్టల మందులను తయారు చేసే రిసెర్చ్ సెంటర్ కూడా హైదరాబాద్‌లోనే ఉంది. గొర్రెలు చనిపోకుండా "Blue ton" అనే వ్యాక్సిన్‌ను CCMB scientist లు కనుగొనడం జరిగింది. త్వరలోనే అది మార్కెట్‌లోకి రాబోతుంది. 21 గొర్రెల చొప్పున అందజేయడం జరుగుతుంది. వారు వాటిని 39 సంఖ్యకు పెంచడం జరుగుతుంది. వచ్చే రెండు సంవత్సరాలలో గొర్రెల సంఖ్య మొత్తం 4.50 కోట్లకు పెరుగుతుంది. 50 లక్షల గొర్రెలను ప్రక్కకు పెట్టినా, 4 కోట్ల గొర్రెలను ఒక్కొక్క దానిని రూ.5,000 చొప్పున అమ్మితే సుమారు రూ.20,000 కోట్ల ఆదాయం వస్తుంది. This is the way, we want to create wealth for our State to improve the rural economy of the State of Telangana. అన్ని సదుపాయాలను సిద్ధం చేసి పెట్టాం. అలాగే గొర్రెల కోసం డాక్టర్స్ వెళ్లడం జరుగుతుంది. ఈ విధంగా అనేక మార్పులను తీసుకురావడం జరుగుతుంది. ఏడు రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేయడం జరుగుతుంది. కలెక్టర్లు అందరూ గొర్రెలను కొనే కార్యక్రమంలోనే ఉన్నారు. It is the biggest wealth which we are going to create for our State.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): کیسی صاحب! آپ بھی حیدرآباد کے کھانے کے شوقین ہیں۔ بریانی بنانے کے لئے تلنگانہ کا بکرا آیا تو حیدرآبادی بریانی کا صحیح original taste آتا ہے۔ بکری کی بریانی کا بکرا short ہے تو آندھرا کا بکرا یا بہار سے بکرا لایا جا رہا ہے/ راجستھان کے بکرے میں چربی زیادہ ہونے سے original حیدرآبادی بریانی کا taste نہیں آتا ہے اور دوسری ریاستوں کے بکرے لا کر advance رکھنے سے نقصان ہو رہا ہے۔ میری یہ خواہش ہے کہ تلنگانہ کے بکرے تلنگانہ میں ہی آپ پیدا کرنے کے حساب سے آپ جہاں قریب قریب حل کئے ہیں۔ ہمارا شہر کے بازار کے پاس سے اگر آپ کسی دوسری جگہ سے لانے سے راجستھان یا بہار یوپی یہاں تک کہ آندھرا کے علاقے کے بکروں میں بھی [illegible] اور ہمارے میں بہت فرق ہے۔ چونکہ ہمارے پاس آٹھ دس کیلو کا بکرا یہاں پہ ملتا تھا اب وہاں 15-16 کیلو کا ملتا ہے۔ اس لئے میری خواہش ہے کہ آپ بکروں کو اگر لا رہے ہیں تو تلنگانہ کے نزدیک سے آپ لا کے بچے ہیں ان کو لا سکے۔ شکریہ

హైదరాబాదుకి ప్రతిరోజు 90,000 గొర్రెల వరకు అవసరమవుతాయి. ప్రతి రోజు 350 లారీల గొర్రెలు హైదరాబాదుకు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి ప్రతిరోజు 600 లారీలు వస్తాయి. 30 లక్షల మంది యాదవులు ఉండేటటువంటి రాష్ట్రంలో 600 లారీల గొర్రెల దిగుమతి ప్రతిరోజు జరుగుతుంది.

اب آپ بریانی کون سی کھا رہے ہیں، آپ جانتے، نہ میں جانتا ہوں۔ کس ریاست کے بکرے آرہے ہیں، کوئی کہہ ہی نہیں سکتا۔ یہ عالم ہے حیدرآباد کا۔ آپ کی حکومت کے دوران آپ نے سارے لوگوں کو بکرہ بنا دیا۔ آج یہ حالت ہوگئی۔ آج حالت یہ ہے کہ بکرے پورے الگ ریاستوں سے آرہے ہیں۔ ہر روز 600 لاریاں آرہی ہیں۔

నేను ఛాలెంజ్ చేస్తున్నాను అన్ని లారీల దిగుమతులు ఆగిపోవాలి, I went from unified State of Andhra Pradesh and I had landed in the State of Telangana. వచ్చే మూడు సంవత్సరాలలో అత్యంత ధనికులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే తెలంగాణలోనే అనే పేరు వస్తుంది. ఎందుకంటే వాటికి దేశ, విదేశాలలో మార్కెట్ ఉంది. మన తెలంగాణ రాష్ట్రానికి అడవులు, మానవ వనరులు, భూములు వాటి అన్నింటి గురించి ఆలోచించి తగిన ప్రణాళికలు వేసుకొని వాటిద్వారా ఆదాయాన్ని సృష్టించుకోవాలి. వాస్తవాన్ని అవగాహన చేసుకొని, గొర్రెల కాపరుల జిల్లా సొసైటీల ఛైర్మన్‌లను పిలిపించుకొని వారితో దాదాపు ఏడు గంటలు చర్చించిన తరువాత ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

షబ్బీర్ అలీ గారు, అన్నట్లు వాటిని మనం చాలా దూరం వెళ్లి కొనుగోలు చేయడం లేదు. మన ప్రక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి మాత్రమే గొర్రెలను తెచ్చుకోవడం జరుగుతుంది. కలెక్టర్లు, యానిమల్ హజ్‌బెండ్రీ డాక్టర్స్, యంపిడిఓ బృందాల వారు ఇతర రాష్ట్రాలలో పర్యటనలు చేసి వచ్చి లభ్యత ఎక్కడ ఉంది మొదలైన విషయాలను తెలుసుకొని వచ్చారు. దాని ఆధారంగానే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాం. గౌరవ ప్రతిపక్ష సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఇందాక ఒక మాట అన్నారు అదేమంటే యాదవులు గొర్రెలనే పెంచాలా? వారు IAS, IPS అధికారులు కావద్దా అన్నారు. వారి 60 సంవత్సరాల పాలనలో బీసీలకు 19 గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. మేము రెండున్నర సంవత్సరాలలో 119 గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థికి రూ.1,25,000 లక్షల వ్యయం అవుతుంది. ముస్లిం మైనార్టీల నుండి ఓట్లు వేయించుకున్నారు తప్ప వారికి ఒక్క గురుకుల పాఠశాల పెట్టలేదు. సభ్యులు శ్రీ ఫారుక్ హుస్సేన్‌గారు కొన్ని జిల్లాలలో ఉన్న గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి వచ్చారు. తరువాత మా నియోజక వర్గానికి వచ్చి చూసి గురుకుల పాఠశాలలు చాలా బాగున్నాయని నాకు ఒక నివేదికను ఇచ్చారు. వారు వాటిని చూడటానికి వెళ్లినప్పుడు పిల్లల తల్లిదండ్రులు వచ్చి వెళుతున్నారు. ఫారుక్ హుస్సేన్‌గారిని చూసి మా పిల్లలు మంచం మీద పడుకొని, పౌష్టికాహారం తిని, యూనిఫాం వేసుకొని, ఇంగ్లీష్ మీడియమ్ పాఠశాలల్లో చదువుకుంటారని మా జీవితంలో అనుకోలేదని అంటూ వారంతా ధన్యవాదాలు తెలిపారని చెప్పారు.

3.20 మ. మజ్లిస్ పార్టీ నాయకులు అసదుద్దీన్ ఓవైసీగారుగాని, అక్బరుద్దీన్ ఓవైసీగారు నాతో ఫ్రెండ్లీగా మాట్లాడుతూ,

کدھر آئے؟ بچوں سے ملنے آیا۔

పిల్లలకు ఇంట్రస్ట్ ఉందని, తప్పకుండా స్కూళ్లలో చేరుతారని మేము చెప్పాము. 71 స్కూళ్లలో మొత్తం 14,000 సీట్లు ఉంటే, అప్లికేషన్లు 48,000 వచ్చాయి. తరువాత ఎమ్మెల్యేలు నా మీద ఒకటే ఒత్తిడి చేశారు. శాసనసభ స్పీకర్‌గారు తమ నియోజకవర్గం భూపాలపల్లిలో ఒక పాఠశాల పెట్టాలని అడిగారు. అక్కడ 8,000 జనాభా ఉంది. హైదరాబాద్ తరువాత highest Muslim population నిజామాబాద్‌లో ఉంది. అక్కడ 8 పాఠశాలలు పెడుతున్నాము. నాలుగు బాలికలకు, నాలుగు బాలుర కొరకు. కరీంనగర్ టౌన్‌లో ఆరు పాఠశాలలు పెడుతున్నాము. మూడు బాలురకు, మూడు బాలికలకు. మొత్తం కలిపి 201 పాఠశాలలు మైనారిటీల కొరకు ఈ అకాడమిక్ సంవత్సరంలో ప్రారంభించబోతున్నాము. మన రాష్ట్రంలో అద్భుతమైన ముస్లిం జనరేషన్ వస్తుంది. The brightest Muslim community ఎక్కడ ఉందంటే, తెలంగాణ రాష్ట్రంలో ఉందనే పేరు మనకు వస్తుంది. పిల్లలు బాగా చదువుకుని, మంచి ఇంటలెక్చువల్స్ వస్తారు. మేము ఆ దిశగా ముందుకు పోతున్నాము. బిసిలకు సంపద సృష్టించాలని చూస్తుంటే, వాళ్లు ఐఏఎస్ కావద్దా, ఐఎఫ్ఎస్ కావద్దా అంటున్నారు. 19 గురుకుల పాఠశాలలు పెట్టిన వాళ్లు ఆ మాట అంటున్నారు. మేము 190 గురుకుల పాఠశాలలు పెట్టి వారిని ప్రోత్సహిస్తున్నాము. చదువుకునే వాళ్లు చదువుకుంటారు. వారికి మంచి విద్యావకాశాలు కల్పిస్తున్నాము. విదేశాలకు వెళ్లి, చదువుకోవడానికి ఇరవై లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాము.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): ایک اسکول بھی آپ لوگوں نے نہیں بنایا۔ کاماریڈی کالج آج کلکٹر آفیس جہاں آپ بنائے ہیں۔۔۔

నేను చెప్పింది రెసిడెన్షియల్ స్కూళ్ల గురించి. వారు పెట్టింది ఈ పద్ధతుల్లో లేవు.

آپ کو طالبات کہاں ملتے؟ کہاں آتے؟

జహీరాబాద్‌లో ఉన్న స్కూల్ మేము చూశాము.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): بنانے کے ٹائم آئے تک آپ نے کلکٹر آفیس بنا دیا، مگر آپ نہیں بول سکتے کہ آپ نے نہیں بنایا۔ 11.50 کروڑ روپے پانچ ایکڑ زمین مفت دے کر ان سے اتنی بڑی عمارت بنائی۔ Administrative staff, hostel building and playground, اتنی بڑی بلڈنگ ہے، ایسا مت بولئے کہ نہیں تھا۔ یہ ایک بات ہے کہ آپ نے بہت بڑی تعداد میں لگایا۔ میں آپ کو مبارکباد دیتا ہوں۔ یہ مت بولئے کہ کانگریس نے بالکل نہیں کیا۔ یہ الزام غلط ہے۔

جناب کے چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): ٹائم کے واسطہ بنائے تو ٹائم کے واسطہ بنائے۔ ایک، دو، تین بنائے۔ بی سیز کے لئے بنائے تو 19 بنائے۔ ہم 199 بنائے۔ آپ نے اتنا لمبا ٹائم لے کر۔ آپ کی چالیس سال کی حکومت تھی یہاں پر۔ آپ کو کتنا بنانا چاہئے تھا؟

మీరు చెప్పిన ఇసాబ్ కరెక్టు అయితే బిసిలంతా ఇప్పటివరకు ఐఏఎస్, ఐపిఎస్ అయి ఉండాలి. మాకు ఇదంతా చేసే అవకాశమే ఉండదు కదా? ఎప్పుడో అయిపోయి ఉండాలి. మేము నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో, అవగాహనతో ముందుకు పోతున్నాము. సగర్వంగా మనవి చేస్తున్నాను. వందకి వంద శాతం రాజకీయ అవినీతి పూర్తిగా బొంద పెట్టాము. ఈ రోజు సెక్రటేరియట్‌లో మీకు పైరవీకారులు కనబడరు. Political corruption has come down. మొత్తం వందశాతం పోయిందని చెప్పను. చిన్నచిన్నవి ఉంటే ఉండొచ్చు. కాని ఎటువంటి కుంభకోణాలు లేవు. వాళ్లు, ఊహించుకుని ప్రచారాలు చేస్తున్నారు. మాట్లాడితే అడ్డగోలు ఆరోపణలు. మిషన్ కాకతీయ అంటే కమీషన్ కాకతీయ అని, మిషన్ భగీరథని కమీషన్ భగీరథ అని చెబుతారు. తప్పులేదు. వారి జమానా అంతా అదే. ఇప్పుడు కూడా అలాగే నడుస్తుందని అనుకుంటున్నారు. అలాకాదు, త్వరలో ఒక చట్టం కూడా తీసుకురాబోతున్నాము. False allegations చేస్తే, కఠిన చర్యలు తీసుకునే విధంగా prove or perish. They have to prove the allegations. ప్రధానమంత్రిగారి దగ్గర పూర్తి సమాచారం ఉంటుంది. 29 రాష్ట్రాల్లో ఏం జరుగుతున్నది, పరిపాలన ఏ విధంగా ఉంది మొత్తం వారి దగ్గర ఉంటుంది. నిబద్ధతతో కూడిన పరిపాలన తెలంగాణలో ఉన్నదిఅని మన ప్రధాన మంత్రిగారు చెప్పారు ఆరువేల మెగావాట్ల పవర్ జనరేషన్ కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన BHELకి అప్పగించాము. ప్రైవేటు సంస్థలు నా మీద చాలా భయంకరమైన ఒత్తిడి తీసుకువచ్చారు. చివరికి L&T సంస్థ కూడా అడిగింది. నేను ఒప్పుకోలేదు. సమస్యే లేదని చెప్పాను. ప్రధానమంత్రిగారు ఇంటెలిజెన్స్ నివేదికలు చూసి, ఈనాటి పరిస్థితుల్లో రెండు, మూడు వేల కోట్లు సంపాదించే అవకాశమున్నా, చిత్తశుద్ధితో BHEL కి కాంట్రాక్టుని అప్పగించారని అభినందించారు. అవినీతికి పాల్పడే అవకాశముంటుంది. But we are not doing so.

ఎవరూ కూడా వెయ్యి సంవత్సరాలు బ్రతకరు. ఈ రాష్ట్రాన్ని చాలా కష్టపడి తెచ్చుకున్నాము. కాబట్టి దీన్ని మనం ఇష్టపడి డెవలప్ చేసుకోవాలి. గవర్నర్‌గారి ప్రసంగంలో ఈ విషయాలన్నీ ఆవిష్కరించారు. నేను మొన్న అసెంబ్లీలో ఒక మాట చెప్పాను. గవర్నర్‌గారి ప్రసంగాన్ని మేము కేబినెట్‌లో అప్రూవ్ చేశాము. ఒక్క వాక్యం కూడా తప్పుగాని, అబద్ధంగాని ఉంటే, నేను ఐదే ఐదు నిముషాల్లో రాజీనామా చేస్తానని అన్నాను. మాకు అబద్ధం చెప్పే అవసరం ఏముందండీ? ఎందుకు చెప్పాలి? దేనికోసం చెప్పాలి? Aiming at what? ఒక బాధ్యతగల ప్రభుత్వంగా ఎందుకు అబద్ధం చెప్పాలి? ఎంత పని చేస్తున్నామో అంత కరెక్టుగా ప్రజలకు తెలియచెబుతున్నాము. పూర్తి పారదర్శకతతో వెళుతున్నాము. False allegations చేసినప్పుడు, ఒక్క ఆరోపణ అయినా రుజువు చేశారా? వోక్స్‌వ్యాగన్ వారి హయాంలో జరిగింది. పదిహేను కోట్ల రూపాయలు పోయాయని బొత్స సత్యనారాయణగారు చెప్పారు. మా దగ్గర అటువంటివి జరగలేదు. ఉండనివ్వము కూడా. ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటివి జరగనివ్వము. సింగిల్ అలిగేషన్ ప్రూవ్ చేసినా కూడా క్షణం కూడా ఆలస్యం చేయకుండా, రాజీనామా చేసి, వెళ్లిపోతాము.

పేదవాళ్లకు ఇళ్ల మంజూరు విషయంలో వారి హయాంలో వారి చేతుల్లో పెట్టుకున్నారు. కాని మేము పెట్టుకోలేదు, including Chief Minister's Constituency, లబ్ధిదారుల జాబితాను రెవెన్యూ అధికారుల బృందం ఖరారు చేసింది కాని, మేము పెట్టుకోలేదు. ఎమ్మెల్యే విలేజ్, మండలాన్ని మాత్రం సెలెక్ట్ చేశారుగాని, లబ్ధిదారులను మేము సెలెక్ట్ చేయలేదు. 4,300 అంగన్‌వాడీ టీచర్ల పోస్టులు ఖాళీ ఉంటే నిన్నగాక మొన్న ఆర్డర్సు ఇచ్చాను. గతంలో ఎమ్మెల్యేలు ఛైర్మన్లుగా ఉండి, లంచాలు కూడా తీసుకున్నారు. కాని ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక బృందం ఏర్పాటు చేసి, ఆ

నియామకాలు జరుపుతున్నాము. షబ్బీర్ అలీగారు ఒక విషయం గమనించాలని కోరుతున్నాను. మేము పాత గవర్నమెంటు పద్ధతిలో లేమండీ. TS -iPass క్రింద 15 రోజుల్లో అనుమతులు ఇస్తామంటే నేనే మొదట నమ్మలేదు. నాకే ఆశ్చర్యం కలిగింది. అధికారులను నేనేమీ స్వర్గలోకం నుండి తేలేదు. అదే అధికారులు. వాళ్లంతా గత ప్రభుత్వాల్లో పనిచేసిన వారే. 3,500 సంస్థలకు కేవలం 15 రోజుల్లో అనుమతులు జారీ చేశాము.

మైక్రో మాక్స్ అనే సంస్థ వాట్సప్‌లో ఒక మెస్సేజ్ పెట్టింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కూడా సింగిల్ విండో అమలులో ఉంది. మేము అవసరమైన అనుమతులు పొంది, ప్రొడక్షన్ మొదలు పెట్టడానికి రెండున్నర సంవత్సరాల కాలం పట్టింది. ఇక్కడ కేవలం మూడు నెలల్లోనే మేము ప్రొడక్షన్ స్టార్ట్ చేశాము. ఎవరికీ ఒక్క నయాపైసా ఇవ్వలేదు, ఆఫీసుల చుట్టూ తిరగలేదని వాళ్లే మాకు మెస్సేజ్ పెట్టారు. ఆ మెస్సేజ్ అందరికీ పంపిస్తాను. It is a fact. It is going on. తెలంగాణలో ఎవరైతే పరిశ్రమలు స్థాపిస్తున్నారో వాళ్లే మా అంబాసిడర్స్. ప్రచారకర్తలు. ప్రధానమంత్రిగారు నన్ను అభినందించారు

ఇది మాకు మేము చెప్పుకుంటున్న గొప్పలు కావు. 43,000 మంది పిల్లలకు ఉద్యోగాలు దొరికినయి. I request the Industries Minister to send a list to all the Hon'ble Members. జాబ్స్ వచ్చినాయా, లేదా అనేది చూడండి. ఆ సంస్థలకు వెళ్లి, చూసి రండి. ఇంకా చాలా విషయాలు చెప్పవలసి ఉంది. అవినీతి బెడద తగ్గింది. క్రింది స్థాయిలో ఉద్యోగస్తులు చేసే అవినీతిని కూడా చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాము. సిస్టం డెవలప్ చేయడం ద్వారా కరప్షన్ జరిగే అవకాశం లేకుండా చేయాలని ఆలోచిస్తున్నాము.

అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందుకు మేము మూడు మార్గాలను ఎంచుకున్నాము. ఒకటి సంక్షేమం. 90 శాతం మంది బలహీన వర్గాల వారే ఉన్నారు. రూ.36,000 కోట్ల రూపాయలను సంక్షేమ రంగం కొరకు కేటాయించాము. బీడీ కార్మికులు ఏడు, ఏడున్నర లక్షల మంది ఉండేవారు. ఇప్పుడు కొంత సంఖ్య తగ్గింది. జన్మలో ఆ నాటి ప్రభుత్వాలు ఎప్పుడూ వారి గురించి ఆలోచించలేదు. First time in the history. బీడీ కార్మికులకు వెయ్యి రూపాయలు పింఛను ఇస్తున్నాము. అలాగే ఒంటరి మహిళలు దాదాపు మూడు లక్షల మంది వరకు ఉంటారు. వారికి కూడా ఏప్రిల్ నెల నుండి వెయ్యి రూపాయల పింఛను ఇవ్వబోతున్నాము.

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కొరకు ఈ విద్యా సంవత్సరం నుండి దాదాపు 500 గురుకుల పాఠశాలలను ప్రారంభించబోతున్నాము. దళిత బాలికలు చదువుకొరకు టౌన్లకు వెళితే, ఇప్పటికీ అస్పృశ్యతను పాటించి, వారికి అద్దెకి రూంలు ఇవ్వడం లేదు. ఆ సమస్య నా దృష్టికి వచ్చినప్పుడు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిగారితో మాట్లాడి, అర్జెంటుగా గురుకుల పాఠశాలలు ప్రారంభించమని ఆదేశాలు ఇచ్చి, ఒక 30 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు మొదలు పెట్టాము. కేవలం డిగ్రీ చదువుకునే వారికే కాకుండా, ఇతర కోర్సులు చేసే బాలికలకు కూడా వసతి కల్పించమని చెప్పాము. మనకు 68 డివిజన్ హెడ్‌క్వార్టర్స్ ఉన్నాయి. అక్కడ 68 డిగ్రీ కళాశాలలను హాస్టల్ వసతితో ప్రారంభించబోతున్నాము. ప్రతి నియోజకవర్గంలో ఉండే దళిత ఆడపిల్లలు, 10వ తరగతి తరువాత, వారి చదువుని కొనసాగించడానికి అవకాశం కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ పాలనలో పెన్షన్ల కొరకు పెట్టిన ఖర్చు మొత్తం రూ.835 కోట్లు. లబ్ధిదారుల సంఖ్య 29 లక్షలు. కాని ఈ రోజు 36 లక్షల మంది లబ్ధిదారులకు మొత్తం రూ.4789 కోట్లు చేయడం జరుగుతున్నది. ఒంటరి మహిళల సంఖ్య కాకుండా. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద చెల్లించే మొత్తాన్ని కూడా పెంచడం జరిగింది. మీ ప్రభుత్వం చాలా బాగుంది, పేదలకు భరోసా ఉందని ఒక మిత్రుడు నాకు ఫోన్ చేసి, చెప్పాడు. From cradle ceremony to grave yard పేదవాళ్లకు మీ గవర్నమెంటులో ప్రతి దశలోను ఏదో ఒక స్కీం ఉందని చెప్పాడు. పేదింట్లో ఆడపిల్లకు గర్భం రావడం కూడా ఒక భారమే. ఆమెకు కూర్చోపెట్టి, అన్నం పెడుతున్నామనుకుంటారు. కాని మేము తీసుకున్న స్టెప్ తోటి ఆ కష్టం వారికి ఉండదు. పేద కుటుంబాల్లో చాలామంది ఆడవాళ్లు గర్భం వచ్చిన తరువాత ఆరు, ఏడు, ఎనిమిదవ నెల వరకు కూలిపనికి వెళుతుంటారు. ఆ కష్టం వారికి ఉండకూడదని, wage-loss లేకుండా ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకుంది. పుట్టబోయే శిశువుగాని, తల్లిగాని ఆరోగ్యంగా ఉండాలన్నా, గర్భవతి పనిచేయడం భావ్యం కాదు. వారికి కూలి డబ్బు ద్వారా వచ్చే లాస్‌ని భర్తీ చేసేదే ఈ పథకం. రిజిస్టర్ చేసుకోగానే రెండవ నెలలో ఒక నాలుగు వేల రూపాయలు ఆ స్త్రీకి ఇస్తారు. మరల పోలియో టీకా వేసేటప్పుడు మరొక నాలుగు వేల రూపాయలు ఇస్తారు. ఇది కాకుండా, పుట్టిన

పిల్లవాడి కొరకు ఒక హెల్త్ కిట్ ఇస్తారు. దానికి మా ఆర్థికశాఖ మంత్రిగారు కెసిఆర్ కిట్ అని పేరు పెట్టారు. అందులో ఇంటర్నేషనల్ కంపెనీ వస్తువులు ఉంటాయి. అవి చిల్లరమల్లర కంపెనీలు కావు. జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి సంబంధించిన ఆయిల్స్, పౌడర్స్ పెట్టి, మస్కిటో నెట్ వంటివి ఉంటాయి. ఆడపిల్ల పుట్టినట్లయితే ఇంకో వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తారు. ఆకుల లలితగారు బల్ల చరిచి, అభినందించాలి.

ఆడపిల్లలు పుట్టినప్పటినుండి వారి తల్లులకు డబ్బులు ఇస్తాము. వారు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలు రెడీగా ఉంటాయి. పేదరికం ఉంటే బియ్యం ఇస్తారు. అంగన్‌వాడీలు ఉంటాయి. అక్కడ వారిని మంచిగా చూసుకుంటారు. వృద్ధాప్యంలో ఆసరా పించన్లు ఉంటాయి. ఇలా ప్రతి దశలోనూ నిరుపేదలకు ఏదో రకమైన ఆసరా అందిస్తుంది ప్రభుత్వం. పెళ్లి ఖర్చులకు కళ్యాణ లక్ష్మి పథకం. ఆడపిల్ల పెళ్లి అంటే ఖర్చు. గుండెల మీద కుంపటిలా భావిస్తారు తల్లిదండ్రులు. కాని తెలంగాణలో అలా కాదు. పేదింటి అమ్మాయిల పెళ్లి తల్లిదండ్రులు గౌరవంగా చేసే విధంగా కళ్యాణ లక్ష్మి పథకం క్రింద రూ.75,116 ఇవ్వడం జరుగుతుంది.

ఒకసారి ఉద్యమ సందర్భంగా వరంగల్ జిల్లాకు వెళ్లడం జరిగింది. అక్కడ మల్లాపురం అనే తండాలో అగ్ని ప్రమాదం జరిగింది. వాళ్లు బాధలో ఉంటే, మేము పరామర్శకు పోయాము. ఒకాయన నేను చనిపోతానని ఒకటే ఏడుస్తున్నాడు. ఎందుకు చచ్చిపోతావని నేను కారణం అడిగితే, శ్రీరామనవమి తరువాత పెళ్లి చేద్దామని, యాభై వేల రూపాయలు తెచ్చి, ఇంట్లో పెట్టుకున్నాను. కాని ఆ డబ్బు ఈ రోజు మంటల్లో కాలిపోయింది. ఇకనేను విషం పుచ్చుకుని, చావడమే దారి అన్నాడు. నేను అతనికి యాభై వేలు కాదు, లక్ష రూపాయల సహాయం అందించి, అతని బిడ్డ పెళ్లికి హాజరై, అక్షింతలు వేశాను.

3.40 ఒక యాభై వేలు తెచ్చి ఇంట్లో పెట్టుకుంటే, అవి కాలిపోతే
మ. ఇక జీవితమే పోయినట్లుగా బాధ పడిన సందర్భం అది. సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నపుడు కూడా మేము రెండు, మూడు వేల మంది పెళ్ళిళ్లు చేశాం. నిరుపేదలు ఎంత బాధ పడతారనే విషయం నాకు వ్యక్తిగతంగా తెలుసు కాబట్టి దాన్ని స్టార్ట్ చేశాం. సంవత్సరానికి ఎన్ని నిధులు కావాలో అవగాహన వచ్చిన తర్వాత దాన్ని బిసిలకు , ఇబిసిలకు కూడా విస్తరింపజేశాం. దానికి కులం లేదు, పేదరికమే క్రైటేరియా. ఓ.సి.లైనా ఎవరైనా దానికి పేదరికమే క్రైటేరియా తీసుకొని బిపియల్ ఫ్యామిలీ అయితే రూ.75.116లు వారికి ఇవ్వడం జరుగుతుంది. ఆ మొత్తాన్ని ఇప్పుడు గౌరవనీయులైన ఎమ్మెల్యే పంచుతున్నారు. ఎమ్మెల్యేల చేతులతో పంచడం వల్ల దాంట్లో అవినీతి తగ్గిపోయింది. డూప్లికేటు కేసులు రావడం లేదు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలో పంచుతున్నారు కాబట్టి ఆ ఇబ్బంది కూడా లేకుండా పోయింది.

వృత్తి పనుల వారు ఎవరైతే ఉన్నారో వారి గురించి మంచి స్కీములు తేవడం జరిగింది. గొర్రెల పెంపకమే కాదు, బిసిలలో ఉన్న వారందరినీ కలిపి, దాదాపు రూ.18వేల కోట్ల నుంచి రూ. 25వేల కోట్ల వరకు ఖర్చు పెట్టే స్కీములు రాజేందర్‌గారు, బిసి వెల్ఫేర్ మినిస్టర్, బిసి వర్గానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు అందరూ కలిసి తయారు చేశారు. అందులో అన్ని వర్గాలకూ ఇస్తున్నారు, ఇవ్వడం లేదన్నది కాదు. అన్ని రకాల వృత్తులను ప్రోత్సహించే ప్రయత్నం చాలా పెద్ద ఎత్తున జరుగుతోంది, చాలా మంచి ఫలితాలు రాబోయే రోజుల్లో మనం చూడబోతున్నాం. ఇరిగేషన్ ప్రాజెక్టులు రావడం, మిషన్ భగీరథ ద్వారా శాశ్వతంగా మంచినీటి సమస్య బాధలు పోవడం, అదే విధంగా వృత్తి పనుల వారు ఆర్థికంగా బాగుపడేలా చర్యలు తీసుకోవడం జరిగింది. మత్స్య పరిశ్రమను చాలా అద్భుతంగా తీర్చిదిద్దబోతున్నాం. దానికి వెయ్యి కోట్ల రూపాయల ప్రతిపాదనలు బడ్జెటులో పెట్టారు.

ఆత్మహత్యలు చేసుకొని ఆకలి చావుల పాలైన చేనేత కార్మికుల కోసం మంచి తీపి కబురు చెబుతున్నాను. చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. హ్యాండ్లూమ్ వీవర్స్ కోసం ఈరోజు 50 శాతం సబ్సిడీ మీద నూలు, కెమికల్స్ వాళ్లకి సప్లై చేయబోతున్నాం. చరిత్రలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. 50శాతం సబ్సిడీతో నూలు, కెమికల్స్ ఇవ్వడమే కాకుండా వాళ్లు నేసిన బట్టలు మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించాం. సుమారు 50,000 పవర్‌లూమ్స్ వాళ్లకి ప్యాకేజీ ఇచ్చాం. రూ.1200కోట్ల బడ్జెటు పెట్టాం. నూరు శాతం ఖర్చు ప్రభుత్వమే భరించి పవర్‌లూమ్స్‌ని మోడ్రనైజ్ చేయబోతున్నాం. పవర్‌లూమ్స్ మీద పని చేసే కార్మికులకు ఇచ్చే నెల జీతం కేవలం రూ.5వేలు, రూ.6వేలు మాత్రమే ఉంది. యజమానులను పిలిచి మాట్లాడడం జరిగింది. కనీసం రూ.15వేల జీతం ఇచ్చే విధంగా, వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తప్పించడానికి ఈ స్కీము తెచ్చామని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికుల బాధలు కూడా తీరిపోతాయి. చేనేత వృత్తి నుంచి ఎవరైనా ప్రత్యామ్నాయ వృత్తికి పోతామంటే వాళ్లకి లోన్లు ఇవ్వడానికి బడ్జెటులో ప్రొవిజను పెట్టాం.

నాయిబ్రాహ్మణ సోదరుల ఆదాయం కూడా పెరగాలి. నాగరికంగా సమాజం రావాలి. ప్రతి గ్రామంలో మంచిగా, నీట్‌గా సెలూన్ ఉండేలా సెలూన్‌కి లక్షరూపాయల చొప్పున 30వేల సెలూన్లకి నిధులు ఇవ్వడానికి బడ్జెటులో ప్రొవిజను పెట్టడం జరిగింది. బడ్జెటులో రూ.300కోట్లు సమకూర్చారు. రజక సోదరులకు మోడ్రన్‌గా ఉండే డ్రైయర్స్, వాషింగ్ మెషిన్స్ కూడా ఇవ్వబోతున్నాం. నేను ఒక మాట చెబుతున్నాను. కాంగ్రెస్ హయాంలో హైదరాబాదులో ఉండే మా గీత కార్మికుల నోళ్లు కొట్టి కల్లు దుకాణాలన్నింటిని బంద్ చేయించారు. ఆనాడు చీప్ లిక్కర్ లాబీ ఒత్తిడికి తలొగ్గి, జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాలో గీత కార్మికుల నోరు కొట్టారు. ఉద్యమ సమయంలో నేను ప్రామిస్ చేశాను, తెలంగాణ రాష్ట్రం వస్తే వాటిని రివైవ్ చేస్తామన్నాం. ఆరోజు వాళ్లు చెప్పిన నెపం ఏమంటే – కల్తీ కల్లు చేసి నీళ్ల ఆరోగ్యాలు చెడగొడుతున్నారని చెప్పారు. వాస్తవం అది కాదు. రెండున్నర సంవత్సరాల క్రితం మా ప్రభుత్వం రాగానే వాళ్లందరికీ తిరిగి లైసెన్సులు ఇచ్చి షాపులను తెరిపించాం. రెండున్నర సంవత్సరాలైంది ఒక్కడు కూడా చావలేదు. అంటే ఆరోజు చెప్పింది కేవలం పచ్చి అబద్ధం. మేము చెప్పిందే నిజం. నిజానికి దేని మూలంగానైతే చనిపోతున్నారో ఆ గుడుంబాని అరికట్టాం. తెలంగాణాలో ఈరోజు 99శాతం గుడుంబా లేదు. పేకాట ఆడడం బంద్ చేయించాం. ఈరోజు పేకాట ఆడాలంటే భయపడుతున్నారు. మీ కాలంలో క్లబ్బులు బ్రహ్మాండంగా వర్ధిల్లాయి. పేటకో క్లబ్, వూటకో క్లబ్ ఉండేది. ఇప్పుడు అవి లేవు, కఠినంగా బంద్ చేశాం. పేకాట ఆడితే కొంపలు నాశనం అవుతాయని బంద్ చేస్తే ఈరోజు గజగజ వణికిపోతున్నారు. ఈ దుర్మార్గాలన్నీ పోయాయి. ఇవన్నీ తీసేశాం. ఒక మంచి సమాజం దిశగా తెలంగాణ ట్రాన్స్‌ఫార్మ్ కావాలని , కల్చర్ పెరగాలనే ప్రయత్నం చేస్తున్నాం.

అన్ని మతాలను గౌరవించే తెలంగాణ తీరుని చూసి ప్రపంచమే ఆశ్చర్యపోతోంది. తెలంగాణ తెహజీబ్ – గంగ జమున తెహజీబ్. యస్, ప్రతి ఒక్కరినీ గౌరవించే సంస్కారం మన రాష్ట్రానికి ఉంది. రంజాన్‌ని స్టేట్ ఫెస్టివల్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. ఆ సందర్భంగా లక్షలాది పేదలకు బట్టలు ఇస్తున్నాం. క్రైస్తవ సోదరులు జరుపుకునే క్రిస్టమస్‌ని అధికారిక పండుగగా జరుపుకుంటున్నాం. మన హిందూ సోదరులు జరుపుకునే బతుకమ్మ, దసరా సందర్భంగా పేద హిందువుల్లో 30 లక్షల నుంచి 40 లక్షల కుటుంబాలకు బట్టలు ఇవ్వబోతున్నాం. ఎందుకంటే చేనేత కార్మికులు పవర్‌లూమ్స్ మీద నేసే బట్టలన్నీ కూడా మనమే తీసుకొని, రంజాన్, క్రిస్టమస్, బతుకమ్మ పండుగ, దసరా సందర్భంగా దాదాపు 60 లక్షల నుంచి 70 లక్షల కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేయబోతున్నాం. పేదలకు మేలు చేస్తూ, రాష్ట్రాన్ని ఆర్థికంగా డెవలప్ చేయడానికి దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు పోతున్నాం.

MBC - Most Backward Classes అని కొంతమంది ఉంటారు. ప్రపంచంలో వాళ్లని ఎవ్వరూ పట్టించుకోలేదు. వాళ్ల బాధలు చెప్పుకుందామంటే ఆనాడు ముఖ్యమంత్రులు అపాయింట్‌మెంటు కూడా ఇవ్వలేదు. నేను కూడా ఆశ్చర్యానికి గురయ్యాను. యంబిసిల పేరిట 60 నుంచి 80 లక్షల జనాభా ఉంది. దాసరి, వడ్డెర, బుడబుక్కలోళ్లు, గంగిరెద్దులోళ్లు, దేశ్‌రాజ్, సంచార జాతులు... వంటి బిసి కులాలను పట్టించుకున్న నాథుడు లేడు. ఈరోజు భారతదేశంలో మొట్టమొదటిసారి యంబిసిలకు ఒక స్పెషల్ కార్పొరేషన్ పెట్టాం, వెయ్యి కోట్ల బడ్జెటు దానికి పెట్టాం. దాన్ని ఫైనాన్స్ మినిస్టర్‌గారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నేను రిక్వెస్ట్ చేశాను. ఆ కులాల వారిని పిలిచి వారు మాట్లాడారు. వాళ్లకి బ్యాంకుతో టైఅప్ పెట్టకుండా డైరెక్టుగా లోన్లు ఇవ్వమని చెప్పడం జరిగింది. ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వాలని చెప్పాం.

ఎస్సీ, ఎస్టీ ఫండ్స్‌ని డైవర్ట్ చేశారని షబ్బీర్ అలీ గారు అన్నారు. నేను విచారాన్ని, బాధను వ్యక్తం చేస్తున్నాను. మీరు చేశారు డైవర్ట్, మేము చేయలేదు. ఆ తప్పు మేము చేయలేదు. మీరు యాక్ట్ తెచ్చారు కానీ ఇంప్లిమెంటు చేయలేదు. మీరు తెచ్చిందే ఎలక్షన్ ఇయర్‌లో. అదేమీ ఇంప్లిమెంటు కాలేదు. దానికి రూల్స్ కూడా కరెక్టుగా ఫ్రేమ్ చేయలేదు. ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దాన్ని మార్చింది. బడ్జెటు విధానంలో ఇంతకు ముందు ప్లాన్, నాన్‌ప్లాన్ అనే వాళ్లం, అది తమరికి తెలిసిన విషయమే. ఈసారి దాన్ని రెవెన్యూ, క్యాపిటల్ పద్దులని వ్యవహరించాలని కేంద్రం చెప్పింది. ప్లాన్ లేదు కాబట్టి సబ్‌ప్లాన్ ఉండడానికి ఆస్కారం లేదు. ఎలా అని ఆలోచించి, దళిత శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను పిలిచి మా ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. గిరిజన శాసనసభ్యులతో చందూలాల్‌గారు మాట్లాడారు. వాళ్లంతా మళ్లీ నాతో సమావేశమై షేర్ చేసుకున్నారు. మంచి పకడ్బందీ చట్టం తేవాలని నిర్ణయం చేశారు. తమరి ఆమోదంతో ఈ సభలోనే బిల్లు ప్రవేశపెట్టబోతున్నాం. బహుశా నిన్ననే ఫైనల్ చేశారని అనుకుంటున్నాను. రెండు, మూడు రోజుల్లోనే ఆ బిల్లును కౌన్సిల్‌కి వచ్చి మూవ్ చేస్తాను. ఆ బిల్లును పాస్ చేస్తాం. దాని ప్రకారం ఎస్సీ,

ఎస్టీల కోసం మంచి ప్రొవిజను పెడతాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్లేస్‌లో స్పెషల్‌డెవలప్‌మెంటు ఫండ్‌ని ప్రతిపాదిస్తున్నాం. దానికి ఒక కఠినమైన నిబంధన పెడుతున్నాం. కేటాయించిన డబ్బు ఈ సంవత్సరం ఖర్చు పెట్టకపోతే వచ్చే సంవత్సరం దాన్ని క్యారీ ఫర్వర్డ్ చేసి, వచ్చే బడ్జెటులో ప్రభుత్వానికి పనిష్‌మెంటులా ఉండాలని పెడుతున్నాం.

ఈ సంవత్సరం బడ్జెటులో ఎస్సీల కోసం రూ.14 వేల కోట్లు, ఎస్టీల కోసం రూ.8 వేల కోట్లను ఆర్థిక మంత్రిగారు కేటాయించారు. ఈ సందర్భంగా కొన్ని వాస్తవాలు చెప్పుకోవాలి, మాట్లాడుకోవాలి. లెక్కలు తీశాం, లెక్కలు వేరేగా ఉన్నాయి, 15 శాతం ఖర్చు పెడితే దళితులకు అన్యాయం జరిగే ఆస్కారం ఉంది. 9 శాతం ఖర్చు పెడితే ఎస్టీలకు అన్యాయం జరిగే ఆస్కారం ఉంది. చర్చ జరుగుతున్నపుడు నేను ఉప ముఖ్యమంత్రి గారితో అన్నాను. శ్రీహరి గారూ, మన లెక్కలు తీస్తే ఎక్కువ పోతోంది, 15 శాతం దాటుతోంది, వారికి అన్యాయం జరుగుతోంది, ఏమి చేద్దామని అడిగాను. స్పెషల్ ఫండ్ ఏది? ఎవరైతే బక్కగా ఉంటారో వారికి టానిక్ ఇస్తాం, ఒక విటమిన్ గోలి ఇస్తాం కదా, మరి అట్టడుగున ఉన్న దళితులను పైకి తేవాలని చెప్పడం జరిగింది.

కొత్త జనరేషన్స్ స్కూల్స్ పెడుతున్నాం. కెజి టు పిజి ఇంప్లిమెంటు చేస్తున్నాం. All that is o.k., పాత వాళ్లు ఎలా అని అడిగాను. నాకు తెలిసి ఈ డబ్బులు సరిపోవు. పేదరికం ఎక్కువగా ఉంది, ఇవి గాకుండా ప్రత్యేకంగా ఒక వెయ్యి కోట్లో, రెండు వేల కోట్లో ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. దీని అమలు పర్యవేక్షణ ఆషామాషీగా పెట్టలేదు, చట్టంలోనే పొందుపరుస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ శాసనసభ సంఘాలు ఏవైతే ఉంటాయో అవి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తాయి. ఎస్సీ జనాభా 15 శాతమని లెక్క ఉంది. బడ్జెటులో 16.38 శాతం ప్రతిపాదించడం జరిగింది. ఇది కూడా నాకు తృప్తి లేదు, ఎందుకంటే ఇవి సరిపోవు. ఉన్న పేదరికానికి మ్యాచ్ కాదు. ఇంకా అదనంగా ఇవ్వాలి 15 శాతం అన్నది ఒక రక్షణ, మోసం జరగకుండా ఒక చట్టం తెస్తున్నాం.

ముస్లిం మైనారిటీలకు సంబంధించి అక్కడ ఎంఐఎం వాళ్లు డిమాండు చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి అడుగుతున్నాం, ఏ ప్రభుత్వమూ మాకు చేయలేదు, మీరు చేయాలన్నారు. స్కాలర్‌షిప్పుల విషయంలో కానీ, విదేశాలకు వెళ్లి చదువుకునే విషయంలో కానీ బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఎలా ఇస్తున్నారో మాకు కూడా on par with BC, SC, ST ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేను ప్రామిస్ చేశాను. ముస్లిం వర్గాలలో పేదరికం ఎక్కువగా ఉంది కాబట్టి on par with BC, SC, ST, ముస్లింలకు కూడా అన్నీ ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఎస్టీలకు, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మేము ఎలక్షన్స్‌లో ప్రామిస్ చేసి ఉన్నాం, ఆ విషయాన్ని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి ఉన్నాం. సుధీర్ కమిషన్ వేశాం, ఆ కమిషన్ పూర్తి స్థాయిలో ఒక రిపోర్టు ఇచ్చింది. అయితే ఒక టెక్నికాలిటీ ఏమి వచ్చిందంటే – మత పరమైన రిజర్వేషన్లు మనం ఇవ్వలేం. రాజ్యాంగం అనుమతించదు. రిజర్వేషన్ ఇవ్వాలంటే కచ్చితంగా socio-economic backwardness మీదనే ఇవ్వవలసి ఉంటుంది. Socio-economic backwardness మీద రాష్ట్ర బిసి కమిషన్ రిపోర్టు తీసుకొని, దాని ప్రకారం ఇవ్వాలని మనకి నిబంధన ఉన్నది. హైకోర్టు మాజీ జడ్జీలను అడిగాం, సుప్రీంకోర్టు మాజీ జడ్జీలను అడిగాం, చాలా top legal luminariesని అడిగాం. ఇది కొట్టివేయబడకుండా, కోర్టులో స్క్రూటినీకి నిలబడాలంటే ఖచ్చితంగా బిసి కమిషన్ రిపోర్టు తీసుకోమని వాళ్లు చెప్పారు. లాస్ట్ అసెంబ్లీ సెషన్‌లోనే పెట్టాలనుకున్నాం. కానీ ఇప్పుడు బిసి కమిషన్ వాళ్లు పర్యటన చేస్తున్నారు. బహుశా రెండు, మూడు రోజుల తర్వాత వాళ్లు మాకు రిపోర్టు ఇవ్వబోతున్నారు. ముస్లింలకు, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంపై ఇదే అసెంబ్లీలో నేను బిల్లు మూవ్ చేస్తా. యునానిమస్‌గా పాస్ చేసి, ఆల్ పార్టీ డెలిగేషన్ వెళ్లి ప్రధానమంత్రికి ఇద్దాం. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడుదాం. మన పార్లమెంటు సభ్యులు కూడా లోక్‌సభలో దాని మీద ఫైట్ చేస్తారని నేను సంతోషంగా మనవి చేస్తున్నాను.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. అందులో వెనక్కి పోయే ప్రశ్నే లేదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సభ్యులకి నా మనవి. ఇప్పటికైనా సరే కొంచె పాజిటివ్ దృక్పథంతో ఉండండి. ఎలక్షన్స్‌కి చాలా టైముంది, బహుత్ దూర్ హై. గవర్నమెంటు ఇవన్నీ చేస్తుంటే నిన్న పిసిసి ప్రెసిడెంటు గారు మాట్లాడుతూ, అడ్వాన్స్ ఎలక్షన్స్‌కి పోతున్నట్లుందని అన్నారు. అడ్వాన్స్ ఎలక్షన్స్‌కి పోనే పోము. మీరేమీ రంధి పెట్టుకోనక్కర్లేదు. ఆన్ టైము పోతాం, షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు పోతాం, అంత అడ్వాన్స్ ఎలక్షన్స్‌కి పోయే ట్రిక్స్ మాకు అవసరం లేదు. బాజాప్తుగా మంచి పనులు చేస్తే ప్రజలే గెలిపించుకుంటారు. దానికి ఎవ్వరికీ ఇబ్బంది లేదు.

సమస్యలను అధిగమించడానికి మేము అవలంభించే విధానంలో మంచిని అభినందించాలని కోరుతున్నాను. చెడుంటే మీరు విమర్శించండి, we are ready. కానీ మంచి జరిగినపుడు కనీసం అభినందిస్తే ఇంకా మంచి చేసే ఆలోచన వస్తుంది, సమాజానికి లాభం జరుగుతుంది. వాళ్ల కాలంలో గౌడౌన్ల కెపాసిటీ చాలా తక్కువగా ఉండేది. విత్తనాలు లేకుండె, ఎరువులు దొరికేవి కావు, పెద్ద గందరగోళం. లాఠీ ఛార్జీల దాకా పోయేది. విత్తనాలు పోలీసు స్టేషన్లలో పెట్టి అమ్మారు. బయట పెడితే రైతులు వాళ్ల మీద పడి కొడతారని. పోలీసు స్టేషన్లో ఉంచి విత్తనాలు అమ్మిన ఘనత వారి గవర్నమెంటుది. ఎందుకు జరుగుతోంది ఈ విధంగా అని మేము ఆలోచిస్తే, తెలంగాణాలో గోడౌన్ల కెపాసిటీ చాలా తక్కువగా ఉందని తేలింది. బఫర్ స్టాక్ పెట్టలేకపోతున్నారు. కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ మాత్రమే ఉండేది. కేవలం 176 గోడౌన్లు మాత్రమే ఉండేవి. ఆ పరిస్థితిని గమనించి వాటికి అదనంగా మరొక 330 గోడౌన్లు ఏర్పాటు చేసి 17లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీని యాడ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఈరోజు 21లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ల సామర్థ్యం ఉందని మనవి చేస్తున్నాను.

దేశంలో ఎక్కడా అవసరం లేని టైములో, ఎండా కాలంలో ఎరువులను బఫర్ స్టాక్ ఫిల్ చేసి పెడుతున్నాం. అందువల్ల ఎరువుల కొరత, విత్తనాల కొరత రావడం లేదని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ కొంత మంది దుర్మార్గులు కల్తీ విత్తనాలు ఇస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కొంత నష్టం వచ్చింది. వాళ్ల మీద పి.డి. యాక్టు పెట్టి, ఉక్కుపాదం మోపమని చెప్పడం జరిగింది.

ఇంకొక మంచి అచీవ్‌మెంటు ఉంది. నేషనల్ హైవేస్‌కి సంబంధించి 60 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణాలో కేవలం 2.80 శాతం యావరేజ్ ఉండేది. నేషనల్ యావరేజ్ 3.81శాతం ఉండేది. మొత్తం టిడిపి, కాంగ్రెస్ హయాం కలిపి 58 సంవత్సరాల రాష్ట్రంలో, తెలంగాణాలో మనకి లభించిన హైవేలు 2527కిలోమీటర్లు. ఈ విషయాన్ని నేను స్వయంగా వెళ్లి చెప్పాను, ఆర్ అండ్ బి మినిస్టర్ గారు, మన అధికారులు అనేక పర్యాయాలు వెళ్లి ప్రధానమంత్రి గారిని రిక్వెస్టు చేయడం జరిగింది. మాది కొత్త రాష్ట్రం, మేము వెనకబడి ఉన్నాం, మాకు అన్యాయం జరిగింది, కాంపెన్సేట్ చేయాలని కోరడం జరిగింది. 60 సంవత్సరాలలో తెలంగాణాలో 2527 కిలోమీటర్ల నేషనల్ హైవేలుంటే, కేవలం రెండున్నర సంవత్సరాలలో 2872 కిలోమీటర్ల హైవేలు అదనంగా సాధించాం. 2.8 శాతం యావరేజ్ నుంచి ఇప్పుడు తెలంగాణ నేషనల్ హైవేస్ యావరేజ్ 4.70కి పోయింది. నేషనల్ యావరేజ్‌ని మించిపోయాము. ఇది రెండున్నర సంవత్సరాలలో మా ప్రభుత్వం సాధించిన ఘనతఅని గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెప్పారు. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కరెంటు బాధలు పోయాయి. ఈరోజు పేదలు నిశ్చింతంగా ఉండే పరిపాలన జరుగుతోంది. బియ్యం మీరిచ్చిన దానికంటె రెండు కేజీలు ఎక్కువే ఇస్తున్నాం. మీరు 20 కేజీలని క్యాప్ పెట్టారు. Now that, since there is no cap, కుటుంబంలో పది మంది ఉంటే 60 కేజీలు తీసుకుపోవచ్చు. పదిహేను మంది ఉంటే 90 కేజీలు తీసుకుపోవచ్చు. ఆ క్యాప్‌ని తీసేశాం. బియ్యం గతంకంటె ఇప్పుడు ఎక్కువ ఇస్తున్నామనే విషయాన్ని తమరి ద్వారా సభకి తెలియజేస్తున్నాను.

అవుట్‌సోర్సింగ్ విధానాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, వారు దాన్ని పెంచారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ టీచర్స్, కాంట్రాక్ట్ డాక్టర్స్, కాంట్రాక్ట్ లెక్చరర్స్... ఈవిధంగా పెట్టారు. ఒకప్పుడు నేను అన్నాను, గవర్నమెంటులో కాంట్రాక్ట్ ముఖ్యమంత్రిని కూడా పెట్టరాదయ్యా, కాంట్రాక్ట్ ముఖ్యమంత్రులు వస్తారు, ఈ పంచాయతీలు ఎందుకని అన్నాం. తెలంగాణాలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండకూడదనే మా ఉద్దేశ్యం. చేతినిండా పని చెప్పాలి, కడుపు నిండా తిండి పెట్టాలి. ఇచ్చే జీతం పూర్తిగా ఇవ్వాలి. గతంలో చాలా అధ్వాన్నమైన పరిస్థితులుండేవి. దాన్ని తీసేసి సిస్టంను మారుస్తున్నాం. నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను, కరెంటు డిపార్టుమెంటులో యన్‌యంఆర్‌లని ఉండేవారు. ఇప్పుడు కూడా వాళ్లు అలాగే ఉన్నారు. 24వేల మంది అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎవరైతే ఉన్నారో వాళ్లందరినీ నూటికి నూరు శాతం రెగ్యులరైజ్ చేయబోతున్నాం. 22 వేల నుంచి 23 వేల వరకు హోంగార్డ్స్ ఉన్నారు, వాళ్లకి వారి గవర్నమెంటులో నెలకి కేవలం రూ.8వేలు మాత్రమే ఇచ్చారు. మేము వచ్చిన తర్వాత మొన్న రూ.12వేలు చేశాం. హోంగార్డ్స్‌ని రెగ్యులర్ ఎంప్లాయిస్‌గా చేయబోతున్నాం. అర్హత ఉన్న వారిని పోలీసు కానిస్టేబుల్‌గా చేయబోతున్నాం, మిగిలిన వారిని అటెండర్లుగా చేయబోతున్నాం, కంప్లీట్‌గా వాళ్లను రెగ్యులర్ ఎంప్లాయిస్‌గా చేయబోతున్నాం.

ప్రభుత్వోద్యోగులకు ఎవ్వరూ ఇవ్వని విధంగా ఫిట్‌మెంటు ఇచ్చాం, తమరికి కూడా ఆ విషయం తెలుసు. తమరు ఉద్యోగ సంఘ నాయకులుగా చేశారు. ఉద్యోగులంతా సంతోషంగా, బ్రహ్మాండంగా ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ కావచ్చు, ఐకెపి ఉద్యోగులు కావచ్చు,

విఓఏలు కావచ్చు, వాళ్లందరికీ కడుపు నిండేలా జీతాలు ఇస్తున్నాం, వాళ్లంతా సంతోషంగా ఉన్నారు. నిన్న నాకు కృతజ్ఞతలు చెప్పడానికి బిసి వర్గానికి చెందిన ఆయా కులవృత్తుల వాళ్లు వచ్చారు. వాళ్లలో కలిసి 108 సర్వీసులో పని చేసే ఉద్యోగులు వచ్చి, సార్, మేము 108 సర్వీసులో పని చేస్తున్నాం, మమ్మల్ని కూడా ఆదుకోండని కోరారు. మీకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తామని చెప్పాను. బహుశా రేపో మాపో వాళ్లకి కూడా తీపి కబురు చెప్పబోతున్నాం. అతి తక్కువ జీతాలతో పని చేయించడం ధర్మం కాదు. అర్ధాకలితో పని చేయించుకోవడం ధర్మం కాదు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగితే అన్ని ఇవ్వండి, కానీ ఇచ్చే వాళ్లకి కంప్లీట్‌గా ఇవ్వాలి, కడుపు నిండా పెట్టాలి గానీ ఈ పద్ధతి మంచిది కాదని చెప్పాం. గతంలో జరిగిన నిర్లక్ష్యాన్ని తీసేశాం. ఆర్‌టిసి ఎప్పుడు మునిగిపోతోందోననే భయంతో ఉండేవారు వాళ్లంతా. ఈరోజు వారికి ఆ భయం లేదు. బస్సు పాసులకు సంబంధించి రూ.546కోట్లు ప్రభుత్వం ఆర్‌టిసికి ఇవ్వాలి. కానీ ఏ ప్రభుత్వం కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. నిన్న ఆర్థిక శాఖామంత్రి గారు బడ్జెటులో ప్రొవిజను పెట్టారు, ప్రతిపాదించారు. ప్రతినెలా బస్సు పాసుల రుసుము ఆర్‌టిసికి చెల్లించబడుతుంది. కాబట్టి ఆ కార్పోరేషన్ బాగుపడే ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఇబ్బంది ఏమిటంటే – కాంగ్రెస్ పార్టీ వాళ్లు రెండు రకాలుగా ఉంటారు. మీదికేమో డిమాండ్ చేస్తారు, నిజానికి చేయబోతే ఏమి చేస్తారంటే కోర్టుకెళ్లి స్టే తెస్తారు. మొత్తం కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేయమని విద్యాశాఖా మంత్రి కడియం శ్రీహరి గారు ఆర్డర్ పాస్ చేశారు. దాని మీద కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు కోర్టుకెళ్లి స్టే తీసుకొచ్చారు.

**4.00 సా.** అధ్యక్షా, మాకు అన్యాయం చేయవద్దని కాంట్రాక్ట్ లెక్చరర్స్ గాంధీ భవన్ మీదకి ధర్నాకి పోయారు. దయచేసి ఆ కేసును విత్‌డ్రా చేయించాలని గౌరవ సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని తమరి ద్వారా కోరుతున్నాను. వారు రెగ్యులరైజ్ అయిపోతారు, వారి కడుపు నిండుతుందని తెలియజేస్తున్నాను.

గతంలో జి.హెచ్.ఎం.సి. కార్మికులకి నేనే జీతాలు పెంచడం జరిగింది. త్వరలోనే వారికి మరికొంత వేతనాలు పెంచబోతున్నామని తెలియజేస్తున్నాను. భారతదేశంలో అంతా కూడా ప్రగతి సాధించాలని పరిపాలనా సంస్కరణలు తెచ్చుకున్నారు. ఎందుకోమరి ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రెండే రాష్ట్రాలు మిగిలిపోయాయి, కొత్త జిల్లాలు చేయలేదు. ఇప్పుడు మేము అతి గొప్ప సంస్కరణలో భాగంగా 31 జిల్లాలుగా చేసుకోవడం జరిగింది. చాలా అద్భుతంగా ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ప్రజలకు పరిపాలన చాలా సమీపం అయింది. 21కొత్త జిల్లాలతోపాటు 25 కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది, 125 కొత్త మండలాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది, 5 పోలీస్ కమీషనరేట్లు, 23 కొత్తగా పోలీస్ సబ్ డివిజన్లు, కొత్తగా 28 పోలీస్ సర్కిల్స్ ఏర్పాటు చేసుకున్నాము అదేవిధంగా కొత్తవి 94 పోలీస్ స్టేషన్లు స్థాపించడం జరిగింది.

అధ్యక్షా, ఇది చాలా సాహసంతో కూడుకున్న నిర్ణయం. కానీ, చాలా స్మూత్‌గా హ్యాండిల్ చేశాం. చాలా చక్కగా జరిగింది. ప్రతిపక్ష నాయకులు షబ్బీర్ అలీ గారి స్వంత పట్టణం కామారెడ్డి కూడా జిల్లా కేంద్రం అయింది. ఇప్పుడది అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. దానిని ఆనుకొని నేషనల్ హైవే, రైల్వే ట్రాక్ ఉంది. కాబట్టి చాలా బ్రహ్మాండమైన గ్రోత్ సెంటర్‌గా కామారెడ్డి పట్టణం కూడా చాలా పెద్ద పట్టణం క్రింద తయారు చేసే పరిస్థితి ఉంది.

అధ్యక్షా, భక్త రామదాసు ప్రాజెక్ట్. దాని గురించి గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పడం జరిగింది, వంద శాతం చిత్తశుద్ధితో దానిని పూర్తి చేయడం జరిగింది. వంద శాతం దానిని పూర్తి స్థాయిలో అమలు చేస్తాం.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : ఎస్ అవును తీసుకుంటామండి దానికి ఎందుకు భయపడుతున్నారు? అధ్యక్షా, నేను ఒకటే మాట చెబుతున్నాను. First time in the history

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీ సభ్యులు తెలుసుకోవాలి. నేను ఆనాడే మొత్తుకున్నాను. కొత్తగా మొత్తుకోవడం లేదు. చిన్నచిన్న నెపాలు పెట్టి దశాబ్దాలు ఆపారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు డెబ్బై శాతం, ఎనభై శాతం మేమే చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటారు. శాతం కాదు కదా, భూమి మీదకు నీరు రావు కదా. భూమి మీదకు నీళ్లు వచ్చాయా? చరిత్రలో మొట్టమొదటి సారి మహబూబ్‌నగర్ జిల్లా భూమి మీదికి నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి ద్వారా నాలుగున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చినాయి. గౌరవ సభ్యులు దామోదర్ రెడ్డి గారికి ఆ విషయం తెలుసు. ఇవ్వాళ్ల మహబూబ్‌నగర్ జిల్లాలో వెయ్యి చెరువులు నింపాం. సమైక్య రాష్ట్రంలో నెపాలు పెట్టి ఈ లిఫ్టులు ఆపినారు, అవి మేము పూర్తి చేశాం. వచ్చే సంవత్సరం పాలమూరు జిల్లాలో కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని, అలాగే మిగతా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి

8.5లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము. మొట్టమొదటి సారిగా ఆ జిల్లాకు మైగ్రేషన్ రివర్స్ అవుతా ఉంది. వనపర్తి ప్రాంతంలో ఉన్న చెరుకు తోటలు కొట్టడానికి ప్రక్క రాష్ట్రంలో ఉన్న కూలీలు మహబూబ్‌నగర్ జిల్లాకి వస్తున్నారు.

అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో మనకు ఏదీ కూడా లెక్కకు రాలేదు. అన్నింట్లో మనల్ని చిన్నచూపు చూశారు. ఇప్పుడా పరిస్థితి అధిగమించి బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాము. మంచి గ్రోత్ ఉంది. రూ.1.49లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాం. దీనిని వెల్‌కమ్ చేస్తూ ముందుకుపోవాలి తప్ప, దయచేసి ఈ కోర్టు స్టేలు తీసుకురాకుండా ఆపాలని, కాంగ్రెస్ పార్టీకి సలహా ఇవ్వాలని మీద్వారా ప్రధాన ప్రతిపక్షనాయకుడిని కోరుతున్నాను. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పోనివ్వండి. ఈ పద్ధతుల ద్వారా రాజకీయాలు నడుస్తాయంటే నడువవు. ప్రజలు చాలా తెలివిగల వారు అయినారు. కాబట్టి, ఈ స్టేలు తెచ్చి అభివృద్ధిని ఆపడమనేది మంచిది కాదు. కాబట్టి, ఆ మార్గం నుండి కాంగ్రెస్ పార్టీ బయటకు రావాలని చెప్పి కూడా నేను కోరుతున్నాను.

గౌరవ సభ్యులకి, రాష్ట్ర ప్రజానీకానికి తమరి ద్వారా నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. మనం ఊహించిన దానికంటే ఎక్కువ గ్రోత్ ఉంది. ఈరోజు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టిచేయడానికి గ్రామాల్లోని మొత్తం వృత్తి పనుల వారిని ధనికులుగా మార్చడానికి ఒక పకడ్బందీ ప్రణాళిక వేసుకొని ప్రభుత్వం ముందుకు పోతుంది. ఖచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకొని ప్రజలందరి చిరునవ్వుతో, సంతోషంగా ఉండేటటువంటి బంగారు తెలంగాణ సాధన దిశగా ఎవరు ఎన్ని ఆటంకాలు కల్పించినా, ఎవరు ఎన్ని స్టేలు తెచ్చినా పురోగమిస్తామే తప్ప, ముందుకు పోతామే తప్ప వెనుకకు పోయే ప్రసక్తి లేదు. సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజల్ని కలుపుకొంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని మనవి చేస్తూ, గవర్నర్ గారి ప్రసంగానికి అందరం కలిసి యునానిమస్‌గా తీర్మానం పాస్ చేయాలని చెప్పి తమరిద్వారా అప్పీల్ చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధిలోకి తీసుకుపోవాలనే విషయంలో దశ, దిశ చూపించారు. మామీద కొన్ని ఆరోపణలు కూడా చేశారు. మీ పొలిటికల్ ఎంట్రీ యూత్ కాంగ్రెస్ నుండి వచ్చిన విషయాన్ని దయచేసి మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. అంతో, ఇంతో మీ డి.ఎన్.ఏ.లో కాంగ్రెస్ ఉంది. అది గుర్తుంచుకోవాలని దయచేసి మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ముస్లింలకి అలాగే ట్రైబల్స్‌కి 12శాతం రిజర్వేషన్ తీసుకువస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేయడం జరిగింది. నాకున్న అనుభవం ప్రకారం Justices Sudarshan Reddy, Bilal Nazki, Anil Dave బెంచ్‌ల గురించి నేను చదివాను కాబట్టి, ఆ విషయాల్లో నాకు కొంత పరిజ్ఞానం ఉంది. శాసనసభలో డైరెక్ట్‌గా రెజల్యూషన్ ద్వారా రిజర్వేషన్ తీసుకువచ్చి కేంద్రానికి పంపిస్తే అది ఏమి ఉపయోగపడదని మనవి చేస్తున్నాను. గతంలో మనం మూడు, నాలుగు రిజల్యూషన్స్ చేసి పెట్టాం. ఏడు మండలాల విషయంలో గానీ, ఎస్సీ వర్గీకరణ విషయంలో గానీ, పోలవరం విషయంలో గానీ పెట్టాం. అయితే నా ఉద్దేశం ఏమంటే స్టేట్ ఎస్సీ కమిటీ ఇచ్చిన రిపోర్టును గౌరవ ముఖ్యమంత్రి గారి క్యాబినెట్ అప్రూవ్ తీసుకొని, దానిని చట్ట రూపంలో తీసుకువచ్చి, దానికి శాసనసభలో, శాసన పరిషత్తులో మంజూరు చేయించుకొని అమలు చేయాలని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. అమలు చేసిన తదుపరి కోర్టుకు వెళతారా? హైకోర్టు ఏమి చెబుతోంది, సుప్రీంకోర్టు ఏమి చెబుతోందనేది తరువాత ఆలోచించుకుందాము. ఎందుకంటే హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత తమిళనాడు వారు 9th Schedule క్రింద పార్లమెంట్‌కి వెళ్లారు. తరువాత కూడా ప్రభుత్వం నిపుణులతో సలహా తీసుకుంటే బాగుంటుందని నా తరఫున, మా పార్టీ తరఫున సలహా ఇస్తున్నాను.

అలాగే గల్ఫ్‌లో ఎన్.ఆర్.ఐ.ల యొక్క సమస్యలు చాలా ఉన్నాయి. గవర్నర్ గారి ప్రసంగంలో గానీ, నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గానీ ఎన్.ఆర్.ఐ.లకు ఇచ్చే శిక్షణ గురించి బడ్జెట్ కేటాయింపు గురించి ఏమీ మాట్లాడలేదు. విదేశాలకు వెళ్లే వారికి గతంలో న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణా కార్యక్రమాలు జరుగుతుండేవి. కామారెడ్డిలో, అరుగుల్లో, జగిత్యాలలో గానీ, మెట్‌పల్లిలో గాని శిక్షణా సెంటర్లు ఉండేవి. వీటి విషయంలో గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ న్యాక్ సెంటర్లకి half per cent income ఇరిగేషన్, రోడ్లు, భవనాల శాఖల ద్వారా వచ్చేది. మధ్యలో ఏమి జరిగిందో నాకు తెలియదు. వాటికి నిధులు రాకపోవడం వల్ల న్యాక్ సెంటర్లు మూసివేయడం జరిగింది. లేకుంటే within three monthsలో వారు బెస్ట్ మేషన్స్‌గా, కార్పెంటర్‌గా, స్టీల్ మౌల్డర్‌గా, గ్లాస్ కట్టర్‌గా శిక్షణను పొంది గల్ఫ్ లాంటి విదేశాలకు వెళ్తుండే వారు. గతంలో వీరి శిక్షణ కొరకు బడ్జెట్‌లో నాలుగు కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పుడు అది కూడా తీసివేయబడింది.

అదేవిధంగా మహిళల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా చెప్పడం జరిగింది. మహిళల డెలివరీల గురించి చెప్పాలని అనుకుంటున్నాను. హైదరాబాద్‌లో

حیدرآباد میں پرانا زچگی خانہ ہائی کورٹ کے بازو میں تھا۔ جب ہائی کورٹ والوں نے کہا کہ ہم کو جگہ کی ضرورت ہے، ورنہ ہم ہائی کورٹ منتقل کر دیں گے۔ تو جب ہم نے ساری representatives سے بات کر کے وہاں سے نکال کر پیٹلہ برج پر منتقل کیا۔ وہاں پر بہت بڑا، بہترین چل رہا ہے۔ لیکن وہاں پر اتنا demand ہے کہ کسی بھی وقت 700 patients رہتے، لیکن beds صرف 500 ہیں۔ میری آپ سے گزارش ہے کہ آپ اس کو فوری ڈبل کرو۔ اور دوسری بات، جب حکومت نے تیقن دیا تھا کہ پولیس کی تین سے چار ایکڑ زمین دیں گے، لیکن پولیس والے ابھی تک زمین نہیں دے رہے ہیں۔ وہ آپ کے ہاتھ میں ہے۔ آپ بلایئے، پولیس کا ڈنڈا پولیس کو لگایئے۔ ہوم منسٹر صاحب بھی یہیں ہیں۔ ان کو بول کر فوری وہ تین ایکڑ زمین اگر آپ اس پیٹلہ برج سنٹر کو دلائیں گے تو وہاں پر لوگوں کو examine کرنے کے لئے out-patient center ہو جائے گا، پارکنگ کی جگہ ہو جائے گی۔ جو attendants آتے ۔۔۔ یہ important ہے صاحب۔ اگر بیٹھ جاؤ بولے تو میں بیٹھ جاتا ہوں۔ میں کوئی الزام نہیں لگا رہا ہوں۔ سی ایم صاحب بولے ویسا میں صرف suggestions دے رہا ہوں، کوئی الزام نہیں لگا رہا ہوں۔ صاحب! آپ کے ذریعہ ایک آخری بات کہنا چاہتا ہوں۔ حیدرآباد میں تین بڑے دواخانے ہیں، نیلوفر ہے، سلطان بازار کوٹھی کے پاس ہاسپٹل ہے، 165-200 beds ہیں۔ چونکہ World Health Organization یہ کہہ رہا ہے کہ 9000 deliveries per day ہوتا ہے، لیکن یہاں infrastructure نہ ہونے سے سب لوگ private میں جا رہے ہیں۔ ہماری 90% بہنیں، ہماری بیٹیاں private میں جا رہے ہیں۔ ہم چاہتے ہیں کہ وہ سرکاری دواخانوں میں آئیں۔ آپ سرکاری دواخانوں میں سہولتیں فراہم کیجئے اور وہاں پر جو bed capacity ہے، اس کو بڑھایئے۔

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! خوشی کی بات ہے کہ سی ایم صاحب ہمارے درمیان کونسل میں ہیں۔ اور جو گورنر صاحب کا خطبہ تھا اس میں Government policies and programmes کے بارے میں جو بتایا گیا ہے، میں ان کے خطبہ کا خیر مقدم کرتا ہوں، اور اس بار Government policy and programme کے اندر اقلیتوں کے لئے آپ نے جو بجٹ دیا ہے، میں اس کا بھی شکریہ ادا کرتا ہوں، اور اس کے علاوہ جس طریقے سے ٹی ایس پرائڈ تھا، on similar lines آپ business کے لئے جو ٹی ایس پرائم شروع کر رہے ہیں، میں سمجھتا ہوں کہ ایک بہت اچھی اسکیم ہے۔ اور اس میں جو نوجوان پڑھے لکھے لوگ ہیں ان کو business کرنے میں اور آگے بڑھنے میں بہت بڑی help ملے گی۔ تو میں اس کے لئے بھی آپ کا شکریہ ادا کرتا ہوں۔ اس کے علاوہ آپ جو residential schools بنا رہے ہیں، I think that was the need of the hour. آپ welfare کے لئے بہت کچھ کر رہے ہیں، لیکن تعلیم ایک ایسی چیز ہے جو آپ ایک بار کسی کو دیں گے تو وہ کسی سے چھینے جانے والی نہیں ہے یا چوری کی جانے والی نہیں ہے۔ That is the need of the hour what minorities need today. آپ نے جو 200 سے زیادہ residential schools شروع کئے ہیں، اس کو اور بڑھا رہے ہیں، میں اس پر بھی آپ کو بہت بہت مبارکباد دیتا ہوں۔ اماموں اور موذنوں کا جو honorarium ہے، اس میں بھی آپ اس بار کچھ بڑھا رہے ہیں، پھر بھی میں سمجھتا ہوں کہ وہ sufficient نہیں ہوگا۔ میں سمجھتا ہوں کہ اس کو تھوڑا اور بڑھانا چاہئے۔ ایک ہی سال میں آپ نے 1000 سے 1500 کیا ہے، اس میں کچھ اور اضافہ ہوتا تو اچھی بات تھی لیکن پھر بھی welfare schemes میں کام کیا جا رہا ہے، سی ایم صاحب کو میں بہت مبارکباد دیتا ہوں، اور آپ نے مجھے جو موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఎన్. రామచంద్ర రావు : (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, రెండున్నర సంవత్సరాల క్రితం అడ్వకేట్స్ కొరకు రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. దాంట్లో అడ్వకేట్స్ ఇంతవరకు ఎటువంటి బెనిఫిట్ పొందలేదు. వారి కొరకు హెల్త్‌కార్డుల విషయం గానీ, జిల్లాలో వారికి హౌజింగ్ విషయంలో గానీ లా మినిస్టర్‌తో మాట్లాడడం జరిగింది. ఇందులో ప్రభుత్వ సహాయం ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, బార్ కౌన్సిల్‌లో సెల్ఫ్ జనరేటింగ్ ఫండ్స్ మాత్రమే ఉంటాయి, అంత ఎక్కువ ఉండవు. అందుకని ఈ వంద కోట్లతో అడ్వకేట్స్‌కి ప్రభుత్వం ఏదైనా సహాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : ప్రతిపక్షనాయకులు రెండు, మూడు మంచి విషయాలు చెప్పారు. డెలివరీస్ విషయంలో హైకోర్టు ప్రక్కన ఉన్నటువంటి పేట్లబుర్జులో చూపించాము. దానిని expand చేయమన్నారు. అది చాలా మంచి సలహా, ఖచ్చితంగా దానిని వంద శాతం అమలు చేసే ప్రయత్నం చేస్తాం. అలాగే మూడు ఆసుపత్రులు కొత్తవి వస్తున్నాయి. ఉస్మానియా–గాంధీ, అని కాకుండా కొత్తగా ఏర్పడే వాటిలో కూడా మెటర్నిటీ హోంలు ఉంటాయి. అక్కడ కూడా బాగా బెడ్స్ పెరిగే అవకాశం ఉంటుంది. మూడు నిమ్స్ లాంటి ఆసుపత్రులు తేవాలని ఆరోగ్య శాఖ మంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. స్థలాలు కూడా ఫైనల్ అయ్యాయి. కాబట్టి, ఆ విధంగా ఒక మంచి సదుపాయం రాబోతుంది.

అలాగే న్యాక్ సంస్థ ద్వారా కూడా శిక్షణనివ్వాలని షబ్బీర్ అలీ గారు చెప్పడం జరిగింది. దానికి కొంత పర్సంటేజి ఆదాయం వచ్చేట్లుగా చూడమని చెప్పారు. అది మంచి సలహా, స్కిల్ డెవలప్‌మెంట్ అని కేంద్ర ప్రభుత్వం కూడా చెబుతోంది. తప్పకుండా ఆ సూచనను కూడా పాజిటీవ్ డైరెక్షన్‌లో తీసుకుంటాం. ఆ ప్రయత్నం చేస్తామని కూడా మీద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఒక విషయం మనందరం కూడా దీర్ఘంగా ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆరోజు డా.బి.ఆర్. అంబేద్కర్ గారు, ఆరోజున్నటువంటి ఇంటలెక్చువల్స్, ఆరోజున్నటువంటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గారు వారందరు కూడా అప్పటి పరిస్థితికి అనుకూలంగా నిర్ణయాలు చేశారు, అది కొంతవరకు సరిపోయింది. దాని తరువాత వచ్చిన మార్పులు మనం చూస్తా ఉన్నాం. శ్రీ రామస్వామి నాయకర్ గారు తమిళనాడులో చాలా పెద్ద సామాజిక ఉద్యమం చేశారు. దాని ఫలితంగా అక్కడ చాలా బలమైనటువంటి ప్రాంతీయ పార్టీ వచ్చింది. అందులో రెండు

అయ్యాయి గానీ, ఇప్పటివరకు అక్కడ జాతీయ రాజకీయాలకు ఎంట్రీ దొరకడం లేదు. అంటే ఎంత బలమైన ఉద్యమం అంటే, ఆ ఉద్యమం దేనికి సంబంధించింది అంటే బలహీన వర్గాలు ఎక్కువ ఉన్నారు, వారికి జరగాల్సిన న్యాయం వారికి జరగడం లేదు, కాబట్టి వారికి రిజర్వేషన్ కల్పించి ఉద్యోగాలు ఎక్కువ ఇవ్వాలనే దానిమీదనే బేస్ అయి ఆ ఉద్యమం రావడం జరిగింది.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమానికి నేను శ్రీకారం చుట్టే సమయంలో సఫలీకృతం అయినటువంటి ఉద్యమాలు ఏమున్నాయనే విషయంలో నేను స్టడీ చేయడం జరిగింది. ఆ విషయం తమరికి కూడా తెలుసు, మీరు కూడా అందులో భాగస్వాములుగా ఉన్నారు. మీరు అప్పటికీ ఎన్.జి.ఓ. అధ్యక్షులు కాలేదు. అంతకుముందు ఉన్నవారు సహకరించపోతే ఆ విషయాలు మీరు, నేను పంచుకోవడం జరిగింది. నాలుగు రోజులు ఆగండి సార్ సమయం వస్తుంది, వచ్చినప్పుడు బాగా చేద్దామని మీరు నాతో చెప్పినారు. మనం కూడా తెలంగాణ ఉద్యమం సఫలీకృతం కావాలి, సాధించుకోవాలనే విషయంలో స్టడీ చేశాం. అందులో భాగంగా శ్రీ రామస్వామి నాయకర్‌గారి మూవ్‌మెంట్‌ని స్టడీ చేయడం జరిగింది. వారు తీసుకున్న పంథా అది. అది సరి అయినదా, కాదా అని కాదు. ఉద్యమం ఎక్కడిదాకా పోయిందని అంటే, అక్కడ దేవుళ్లు అని, దశావతారాలు అని బలంగా నమ్మేటువంటి ప్రజలు. ఆ దశావతారాల విగ్రహాలు పెట్టి, వాటికి చెప్పులదండలు వేస్తుంటే కూడా లక్షలమంది ఒక హిస్టీరియా వచ్చినట్లు ఊగిపోయి ఉద్యమం చేసినటువంటి పరిస్థితి అక్కడ. శ్రీ రామస్వామి నాయకర్ గారు ఉద్యమం చేసిన సమయంలో ఇన్ని రోడ్లు లేవు, ఇన్ని వాహనాలు లేవు. అక్కడి ప్రజలు మూడు రోజులు నడుచుకుంటూ పోయి సభ అటెండ్ చేసి మళ్లీ మూడు రోజులు నడుచుకుంటూ వచ్చారు ఆ మూవ్‌మెంట్‌కి. ఎంత కమిట్‌మెంట్, ఎంత అవగాహన ప్రజల్లో పెంపొందితే ఆవిధంగా మూవ్‌మెంట్‌లో people participation వస్తుంది.

ఈరోజు గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులు మంచి పాయింట్ చెప్పారు. భారత ప్రభుత్వం కూడా చాలా తీక్షణంగా ఆలోచన చేయాలి. Yes, I will take it to the Parliament. రిజర్వేషన్లకు సంబంధించి ఈ దేశంలో రెండు ప్రభుత్వాలున్నాయి. రెండు కూడా Sovereign Governments. కేంద్ర ప్రభుత్వం ఉంది, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలని పని చేయనివ్వదు. అతి నియంత్రణ కూడా మంచిది కాదు, ఒక లిమిట్ వరకు ఓ.కె.. వాల్మీకి బోయ అని మనకు ఒక కులం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు అక్కడున్నటువంటి బోయవాళ్లను ఎస్టీ జాబితాలో చేర్చారు. మన దగ్గర తెలంగాణలో ఉన్నటువంటి వారిని వదిలివేశారు. మమ్మల్ని ఎస్టీలో కలపాలని వారు ఈరోజు బ్రతిమిలాడుతున్నారు. ఇంకొక విషయం చూస్తే–గిరిజనులు ఉన్నారు. వారు 6 శాతం ఉన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. గిరిజనుల సంఖ్య పెరిగిపోయింది, ఇప్పుడది 9.08 శాతం ఉందని చెప్పి సుధీర్ కమీషన్ రిపోర్టు చెబుతోంది. కాయిత లంబాడీ అని, ఈ వాల్మీకి బోయ అని వారు అడుగుతున్నారు. వారిని కూడా కలిపితే ఇంకా ఒక శాతం పెరుగుతుందో, ఏమో అని చెప్పి మనం ఆరోజు 12 శాతం అని డిక్లేర్ చేయడం జరిగింది. ఆటోమేటిక్‌గా పెంచాలి కదా అధ్యక్షా, దీనికోసం మనం ఉద్యమం చేయాలా? కొత్త రాష్ట్రం ఏర్పడ్డది, ఈ కాంటెక్స్ట్‌లో చూడాలి. రాజ్యాంగంలో చెప్పబడ్డది ఏమిటి, According to the population, reservation can be there అని చెప్పడం జరిగింది. In Telangana, now the population of tribals is going to be almost close to 10%. మరి కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి రావాలి. దీనికి కూడా ఒక ఉద్యమం చేయడం అంటే ఎలా? ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఉంది. ఇక్కడ ముస్లిం రాజులు 750 సంవత్సరాలు పరిపాలన చేశారు. బహమనీ సుల్తాన్స్, కులీ కుతుబ్‌షాహీస్, ఆజాంజాహీ నవాబ్స్. సహజంగానే మన దగ్గర ముస్లిం జనాభా ఎక్కువ ఉంది. జనాభా ఉన్నప్పుడు వారికి అవసరాలు ఉంటాయి. కాబట్టి, ముస్లింలకు రిజర్వేషన్ కావాలని కోరుతున్నాము. అన్ని వర్గాలలో పేదవారు ఉన్నట్లుగానే ముస్లింలలో పేదవారున్నారు.

ఆరోజు ఉద్యమంలో మనందరం కలిసి ప్రకటించాం. ఎందుకు ప్రకటించాం, What was the provocation? ఇక్కడ ముస్లిం ప్రజలున్నారు, వారిలో పావర్టీ ఉంది. కాబట్టి అవసరముందని భావించి మనం ప్రకటించాం. దీనికి కూడా ఒక పైరవీ చేసే ఆస్కారం, ఉద్యమం చేసే ఆస్కారం మంచిది కాదు. ఇది మంచికి దారి తీయదు, రాబోయే రోజుల్లో దేశం యొక్క సమగ్రతకు దెబ్బ కొడుతుంది. కాంగ్రెస్ పార్టీ కూడా కేంద్ర పార్టీ కాబట్టి, గొంతు కలపాలి, డిమాండ్ చేయాలి. ఇక్కడ దళితుల వర్గీకరణ ఉంది. దళితుల్లో మాదిగవర్గానికి చెందినవారు మాకు అన్యాయం జరిగిందని ఒక బలమైన అభిప్రాయంతో ఉన్నారు. తప్పులేదు, పెట్టిన రిజర్వేషన్ రావాలని వారి వాటా వారు అడుగుతున్నారు. వారు మాకు ఎక్కువ ఇవ్వమని అడగడం లేదు. మేము ఎందరం ఉన్నామో అది పూర్తిగా

మాకు చెందాలే, మాకు చెందడం లేదని వారికి అభిప్రాయం ఉంది. అందులో తప్పేమి ఉంది. ఇట్లాంటివి చేసుకునే వెసులుబాటు విషయంలో కేంద్రాన్ని పాలించే పార్టీలు ఆలోచించాలి. ముఖ్యంగా జాతీయ పార్టీలు. దేశ సమగ్రతగా ఉండాలి. అపర్థాలకి, పెడార్థాలకి పోవద్దంటే రాష్ట్ర ప్రభుత్వాలకే స్వేచ్ఛ ఇవ్వాలి.

రాజ్యాంగంలో మార్పులు తేవాలి. ఉదాహరణకు మనం ఉన్నాం, మన దగ్గర మన రాష్ట్రంలో 90.75 శాతం బడుగు, బలహీన వర్గాలున్నారు. మరి తెలంగాణ నేపథ్యం ఇది. Telangana context లో కొన్ని ప్రత్యేకంగా చూడాల్సి వస్తుంది. ఇక్కడున్న ప్రజలు చక్కగా బ్రతకాలంటే, ఇక్కడున్న ప్రజలు సగౌరవంగా ఉండాలంటే రిజర్వేషన్స్ పెంచవలసి వస్తుంది.

4.20 సా. ఖచ్చితంగా బిసిలకు కూడా రిజర్వేషన్ పెంచవలసిన అవసరముంది. దేశ సమగ్రతను దృష్టిలో పెట్టుకొని దీనికి వెసులు బాటు కేంద్రప్రభుత్వమే కల్పించాలి. షబ్బీర్ అలీ గారూ, ఏదైనా ఫైట్ చేస్తేనే వస్తదండీ. మంచితనంతో రాదు. నాకు కొంచెం ఆత్మవిశ్వాసం పాలు ఎక్కువ. ప్రపంచంలో తెలంగాణ వస్తుందని ఎవరూ అనుకోలేదు. నేను ఒక్కడినే బలంగా నమ్మినా, వచ్చింది. అట్లాగే ఈ రిజర్వేషన్ కూడా. నేను భూమిని, ఆకాశాన్ని ఒకటి చేస్తా. అవసరమయితే ఇండియాలోని ముఖ్యమంత్రులందరినీ పిలిపించి ఢిల్లీలో కాన్ఫరెన్స్ పెడతాం. చేసే కొట్లాట న్యాయం కోసమైనప్పుడు

آپ نے جو کہا، بالکل صحیح کہا۔ ہم لوگ ٹاملناڈو ہی کی طرح جا رہے ہیں۔

తమిళనాడు ఒక యాక్టును తీసుకొచ్చి, ఇంప్లిమెంట్ చేసింది. రెండు సభలలో యునానిమస్‌గా యాక్టు పాస్ చేసుకొని, దానిని తీసుకొని పోయి పార్లమెంట్‌లో గడబిడ చేశారు. తమిళనాడులో ఏవిధంగానైతే 9వ షెడ్యూల్‌లో పెట్టారో, అదేవిధంగా మా రాష్ట్రాన్ని కూడా 9వ షెడ్యూల్లో పెట్టమని అడుగుతాం. తమిళనాడు విషయం సుప్రీంకోర్టులో ఉంది కదా!

ٹاملناڈو کے ساتھ جو ہوگا، ہمارے ساتھ بھی وہی ہوگا۔

అనే పద్ధతిలో మనం పోరాటం చేయాలి. అవసరమైతే తెలంగాణ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజలందరం కలిసి పోయి జంతర్‌మంతర్ దగ్గర ధర్నాలు చేసైనా సరే, సాధించుకొచ్చే పరిస్థితి రావాలి. ఫైట్ చేయాలి.

మన దగ్గర ముస్లిం జనాభా ఎక్కువుంది. వేరే రాష్ట్రాల్లో ఎక్కువగా ఉండదు. వారిని కాపాడే అక్కర ఉంది కాబట్టి, We will go to any extent to fight the issue. దానిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ ఉంది. సపోజ్, వేరే రాష్ట్రాలకు ఇది పనికి రాకపోవొచ్చు. మన రాష్ట్రానికి అవసరమున్నది, పర్మిషన్ ఇవ్వమనండి. ఏ రాష్ట్రానికి ఏమి అక్కర ఉన్నదో వాళ్లు చేసుకుంటారు. ప్రజలకు మనం మాట ఇచ్చినాం. పాపం వారు కోరుతున్నారు. ఇప్పుడు కూడా కేంద్రం 1954, 1958 మాదిరిగా చూస్తామంటే నడువదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు అయింది. సొసైటీ మారుతూ ఉంది. ప్రజల ఆలోచనలు మారుతూ ఉన్నాయి. దీనికి తగ్గట్లు కేంద్రం కూడా మారవలసిన అక్కర ఉన్నది. ఆ ఒత్తిడి తెచ్చే బాధ్యత అన్ని రాష్ట్రాలకు ఉంటుంది. కాబట్టి నేను ఏదో ఆషామాషీగా తమాషాకు చక్కిలిగింతలు చేయడానికి పెట్టలేదండి. We will pass the Resolution with 100% sincerity and seriousness. ఇదే అసెంబ్లీలో రెండింటికి కూడా చట్టం పాస్ చేద్దాం. ఎస్టీలకు చట్టం పాస్ చేసే అక్కర ఉందా!

آپ نے جیسا کہا، کیبنیٹ میں رکھ کر لے جائیں گے۔

ముస్లింలకు మాత్రం తప్పనిసరి చట్టం చేయాల్సిన అక్కర ఉన్నది. కాబట్టి ఖచ్చితంగా దానిని చట్టం చేసుకొని, ఇంప్లిమెంటేషన్ మొదలుపెట్టి మనం అక్కడకు పోదాం. అప్పుడు వాళ్లు పెడతరా, పెట్టరా. పెట్టక పోతే కేంద్రంతో ఫైట్ చేస్తాం, వెనుకకు పోం. దేశం మొత్తాన్ని ఒకటి చేద్దాం. భూమి, ఆకాశాన్ని ఒకటి చేద్దాం. వదిలి పెట్టే పరిస్థితి లేదు. కొంతమందికి కొన్ని అభిప్రాయాలు ఉండవచ్చు. మతపరమైన రిజర్వేషన్. That is the reason, I said, we are not going to give these reservations on religious basis. Socio-economic background మీద ఈ రిజర్వేషన్ ఇస్తాం కాబట్టి, చట్ట భద్రత ఉంటుంది. మన బిసి కమీషన్ రిపోర్ట్ ఆధారంగా చేస్తాం కాబట్టి చట్టం చేసుకుందాం. అందరం కలిసి, ఎంటైర్ స్టేట్ స్టేటే పోయి మనం ప్రధానమంత్రి గారిని కలుద్దాం. అడుగుదాం. పార్లమెంట్‌లో కూడా ఎంతవరకు సహకారం దొరుకుతుందో చూద్దాం. ఇతర ప్రాంతీయ పార్టీలతో మాట్లాడుదాం. బహుశా, కాంగ్రెస్ పార్టీ కూడా మనకు సపోర్ట్ చేస్తుందని నేను అనుకుంటున్నాను. ఇట్లా అందరం కలుపుకొని ఉద్యమ స్ఫూర్తితో దీనిని తెచ్చుకుందాం. ఆ దిశలోనే ఆలోచిస్తున్నాను కాబట్టి అనుమానం అవసరం లేదని చెప్పి, నేను మనవి చేస్తున్నాను.

మన రామ చంద్రరావుగారు ఒక మాట చెప్పారు. అడ్వకేట్లకు రూ.100 కోట్లు నిధులిచ్చాం. రామచంద్ర రావు గారూ, మీరు కూడా

ఫేమస్ అడ్వకేట్. You are intellectual community. దానిని ఎట్లా వాడుకోవాలో మీరే ఫానలైజ్ చేసుకోవాలి. లా మినిస్టర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. లా సెక్రటరీ గారితో కూడా నేను చెబుతాను. ఆ నిధి అలాగే పెట్టుకొని, దానిమీద వచ్చే వడ్డీని Advocates' Welfare Scheme కొరకు ఉపయోగించుకోండి. You are also a popular lawyer. వారు కూడా ఎట్లా వాడుకోవాలనే దాంట్లో సలహాలను ఇవ్వమనండి. నేను వాళ్లకి వారిని కలవమని చెబుతాను. ఏ పాలసీతో డబ్బు వాడడం మొదలు పెట్టాలో, వారినే దానిని చేయమనండి. మనం మంచి హృదయంతోనే ఇచ్చినాం, వాళ్లకు అవసరముందని. దానిని వాడే మార్గం వారే వెతకాలి. అడ్వకేట్లతో చర్చించమని చెబుతున్నాను. లా సెక్రటరీ గారికి, లా మినిస్టర్ గారికి కూడా ఆ విషయం నేను చెబుతాను.

ఇంతకుముందు దళితుల కోసం టియస్ ప్రైడ్ అని, మైనారిటీల కోసం టియస్ ప్రైమ్ అని పెట్టుకున్నాం. ఈ వర్గాల నుంచి కొంతమంది కాంట్రాక్టర్లను తయారు చేయడం గాని, ఇన్వెస్టర్స్‌గా తయారు చేయడం గాని జరగాలి. ఇప్పటి వరకు లేరు. మనకు ఇంతపెద్ద ముస్లిం జనాభా ఉంది. There is no single contractor

کوئی چھوٹے موٹے ہوں گے لیکن بڑے پیمانے پر نہیں ہیں۔ ہم چاہتے ہیں کہ ان سے بھی تیار کرنے کا معاملہ تھا۔ اس لیے ٹی ایس پرائم ایک بہت اہم پروگرام ہے۔ اس کو بالکل سنجیدگی سے لاگو کریں گے اور اس کے لیے جو investment چاہیے وہ حکومت خود دے گی۔ مشین چاہیے ان کو دلائے گی اور ان کو کام بھی الاٹ کر کے دلائے گی۔ ان کو انٹرپرینیور بنائیں گے۔ investor بنائیں گے تب ہی جا کر ترقی آ سکتی ہے۔ کچھ لوگوں سے شکایات ہوئی تو کچھ لوگوں کو راستہ ملا۔ اس لیے ٹی ایس پرائم کو ہم بڑی سنجیدگی سے implement کریں گے۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభకు రావడం వల్ల హౌస్ చాలా కళగా ఉంది. ఇదే విధంగా అప్పుడప్పుడు వస్తూ ఉండాలి. పోలవరం ప్రాజెక్టు వల్ల వంద గ్రామాలు మునిగే ప్రమాదం ఉందని ఎన్‌జిటిలో మన రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ పెట్టడం జరిగింది. ఎందుకంటే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా దూకుడుగా వెళ్లి పోతున్నాడు. స్పెషల్ కేసులను అడ్డం పెట్టుకొని చేశాడు. ఓకే. మీరు ఉద్యమ నాయకుడి నుండి సహనమున్న ముఖ్యమంత్రిగా అభివృద్ధి వైపు వెళుతున్నారు. తప్పనిసరిగా కలిసి వస్తాం. కానీ మన రైట్స్, మన వాటా కాపాడుకోవడంలో మేమందరం కలిసి వస్తామని చెబుతూ, భద్రాద్రిలో దేవుడి కళ్యాణానికి తమరు రాబోతున్నారు. కాబట్టి, ఆ నాలుగు గ్రామాలైన పురుషోత్తమ పట్నం, పిచుకుల్లపాడు, కన్నాయిగూడెం ఇవన్నీ అమెండ్‌మెంట్ ద్వారా కలుపుకునే అవకాశముంది. వాళ్లకు కూడా అభ్యంతరం లేదు. ఎందుకంటే గవర్నర్ గారి ప్రసంగానికి తమరు రిప్లై ఇచ్చిన నేపథ్యంలో తప్పనిసరిగా ఇప్పుడు చెప్పిన అనేక అంశాలతో, రాష్ట్ర అభివృద్ధిలో మేమందరం కలిసి వస్తాం. తమరు దయచేసి దాని మీద కూడా దృష్టి పెట్టండి. అందరిని కలుపుకొని పోతామని చెబుతున్నారు. కాబట్టి మాకు మిమ్మల్ని కలిసి, సమస్యలు వివరించే అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు, మేము ఎవరి యెడల అమర్యాదగా ప్రవర్తించలేదు. కానీ ఒక ఆరోపణ చేసినప్పుడు తప్పకుండా రిప్లై ఇవ్వవలసి వస్తుంది. అంతకు మించి వేరే ఏమీ లేదు. సుధాకర్ రెడ్డి గారు నన్ను చాలా సార్లు కలుస్తూ ఉంటారు. మా ఇంటికి కూడా వస్తూ ఉంటారు. నేను త్వరలో షబ్బీర్ అలీ గారిని, సుధాకర్ రెడ్డి గారిని ఇద్దరినీ ప్రగతి భవన్‌కి పిలిచి బ్రహ్మాండమైన భోజనం కూడా ఏర్పాటు చేయిస్తాను. వారు ఏమి చెప్పినా సరే దానిని స్వీకరిస్తాం. ఎటువంటి అభ్యంతరం లేదు. రెండవది – వారు చెప్పినట్లు, కొన్ని సందర్భాల్లో కొన్ని అపోహలు జరుగుతుంటాయి. నేను అమరావతికి వెళ్లినప్పుడు చంద్రబాబు నాయుడు గారికి చాలా స్పష్టంగా చెప్పాను. మీరు అవసరంలేని గ్రామాలను కూడా ఆర్డినెన్స్ ద్వారా తీసుకున్నారు. అది కరెక్ట్ కాదు. ఖచ్చితంగా కొన్ని గ్రామాలు మాకు తిరిగి ఇవ్వాలంటే వారు కూడా అంగీకరించారు. మరొక్కసారి జాయింట్‌గా ఇద్దరం కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిద్దామని అనుకున్నాం. ఆ మాట మీద వారు ఉంటారని నేను ఆశిస్తున్నాను. ఒక 6,7 గ్రామాలు మనకు రావలసిన అవసరమున్నది. అవి నీళ్లల్లో మునగవు. వారికి అవసరం లేదు. దానిని ఖచ్చితంగా వాపసు తీసుకుంటాం.

మూడవది – పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో కూడా రంగారెడ్డి జిల్లాలో ఇంకా పనులు ప్రారంభం కాలేదనే మాట వినిపిస్తోంది. వంద శాతం ఆ స్కీం పేరే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అధ్యక్షా. వికారాబాద్ జిల్లాకు వంద శాతం అక్కడి నుండి నీళ్లు వస్తాయి. పాలమూరు -రంగారెడ్డి పథకంలో అనంతసాగర్ అనే ఊరు వద్ద వికారాబాద్ కోసం డెడికేటెడ్‌గా కట్టిన ప్రాజెక్టు కూడా షార్ట్ పీరియడ్‌లో టెండర్లకు పిలుస్తున్నాము. కాబట్టి దానికి కూడా ఎలాంటి ఇబ్బంది లేదు. ఖచ్చితంగా కొత్త రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వాటితోపాటు చేవేళ్ల, వికారాబాద్, పరిగి, తాండూరు ప్రాంతాలకు కూడా పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వస్తాయి. I am placing

it on record. ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరంలేదని, నేను మనవి చేస్తున్నాను.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR:

MR. CHAIRMAN: There are no amendments to the motion on address by the Governor.

MR. CHIARMAN: The question is: That an address be presented to the Governor as follows;

"That the Members of Telangana Legislative Council assembled in this Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 10.03.2017" be adopted.

(PAUSE)

The Motion was carried and the House unanimously adopted the Motion.

MR. CHAIRMAN: Now the House is adjourned to meet again on 16th March, 2017 at 10.00 a.m.

(The House then adjourned at 4.31 p.m. to meet again on Thursday, the 16th March, 2017 at 10.00 a.m.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**